
# హిత బోధ

## (Sound Doctrine)

J.C. Choate



# హిత బోధ

## (Sound Doctrine)



## J.C. Choate

World Literature Publications
Satavani Church of Christ
P.O. Box - 80, KAKINADA - 533004.

# విషయ సూచిక


| సీ.నెం. | విషయం | పేజి నెం |
|---|---|---|
| 1. | దేవుని వాక్యము యొక్క శక్తి | 5 |
| 2. | సువార్తలో యున్న శక్తి | 8 |
| 3. | సువార్త ప్రకటించుటలో శక్తి యెక్కడున్నది? | 12 |
| 4. | బైబిలు పరిచయము | 14 |
| 5. | దేవుని ధర్మశాస్త్రము | 19 |
| 6. | దేవుని కృప | 26 |
| 7. | విశ్వాసము ద్వారా రక్షణ | 30 |
| 8. | క్షమాపణ | 34 |
| 9. | పాపముల క్షమాపణ | 39 |
| 10. | పక్షపాతి కాదు | 41 |
| 11. | నేడు మన కవుసరమైయున్న ప్రేమ | 43 |
| 12. | సత్యమును ప్రేమించుము | 46 |
| 13. | యేసుక్రీస్తు ఎవరు? | 50 |
| 14. | క్రైస్తవ్యము నీకేమి చేయగలదు? | 54 |
| 15. | క్రైస్తవ్యము విదేశీ మతమా? | 57 |
| 16. | నీవు క్రీస్తు సంఘ సభ్యుడవా? | 61 |
| 17. | ఒకడు క్రీస్తు సంఘము వెలుపల రక్షింపబడగలడా? | 64 |
| 18. | ఏ సంఘము సరియైనది? | 67 |
| 19. | క్రొత్త నిబంధన బాప్తిస్మము | 71 |
| 20. | గృహా సంఘము | 74 |

| | | |
|---|---|---|
| 21. | సంఘ చరిత్ర | 78 |
| 22. | క్రొత్తనిబంధన ఐక్యత | 84 |
| 23. | క్రైస్తవులు కాని కొందరు | 88 |
| 24. | ప్రభువు ప్రార్థన | 91 |
| 25. | ప్రార్థన ద్వారా రక్షింపబడగలమా? | 95 |
| 26. | అంగీకార యోగ్యమైన ఆరాధన | 99 |
| 27. | వారములో మొదటి దినము | 102 |
| 28. | నీ వినికిడి యెట్లున్నది? | 105 |
| 29. | నీవు దేవునితో వాదించలేవు | 107 |
| 30. | ఆధునిక పరిసయ్యులు సద్దూకయ్యులు | 110 |
| 31. | మతసంబంధముగా తాము చేసేది ఎందుకు చేస్తారు? | 115 |
| 32. | తప్పుల నొప్పుకొనుట | 118 |
| 33. | పరిణామ సిద్ధాంతము | 121 |
| 34. | అద్భుతములెక్కడ? | 123 |
| 35. | దయ్యములను వెళ్లగొట్టుట | 129 |
| 36. | గొప్ప తీర్పు దినము | 134 |
| 37. | బైబిలు నరకమును గూర్చి చెప్పుచున్నది | 137 |
| 38. | పరలోకమును గూర్చి దేవుడు చెప్పుచున్నారు | 141 |

# 1. దేవుని వాక్యము యొక్క శక్తి
## (The Power of the Word of God)

దేవుడు ప్రతి యుగములోను మాటలాడెను. (హెబ్రీ 1:1-2). ఆయన తన కుమారుని ద్వారా మాటలాడెను (యోహాను 1:1-2; మత్తయి 17:5). ఆయన వాక్యము పరిశుద్ధ గ్రంథమైన బైబిలు ద్వారా మనకు భద్రపరచబడి బయలు పరచబడెను (2 తిమోతి 3:16-17). ఆ వాక్యము శక్తిగలది (హెబ్రీ 4:12). మనము వానిని విశ్వసించి దానికి లోబడిన యెడల మన ఆత్మల రక్షణకు అది పని చేయును (రోమా 1:16-17).

ఆదిలో దేవుడు పలికిన మాటలు నీకు జ్ఞాపకమున్నాయా? "వెలుగు కలుగునుగాక అని ఆయన పలుకగానే వెలుగు కలిగెను" (ఆది.కా. 1:3). తదుపరి దేవుడు ఒక్కొక్కటి తన వాక్యము ద్వారా సృజించుట మనము చూడగలము. ఆయన వాక్యములో పరిపూర్ణ శక్తియున్నది.

**దేవుని తరపున మాటలాడుటకు యేసు ఈ లోకమునకు వచ్చెను.** అందువలననే ఆయన వాక్యమైన దేవుడని పిలువబడ్డారు (యోహాను 1:1). "అందుకు యేసు నేను చేయు బోధ నాది కాదు; నన్ను పంపినవానిదే; ఎవడైనను ఆయన చిత్తము చొప్పున చేయనిశ్చయించుకొనిన యెడల ఆ బోధ దేవుని వలన కలిగినదో, లేక నాయంతట నేనే బోధించుచున్నానో వాడు తెలుసుకొనును. తనంతట తానే బోధించువాడు స్వకీయ మహిమను వెదకును గాని తన్ను పంపినవాని మహిమను వెదకువాడు సత్యవంతుడు. ఆయన యందు ఏ దుర్నీతియు లేదు" అని చెప్పెను (యోహాను 7:16-18).

**అధికారము గలవానివలె యేసుక్రీస్తు బోధించెను** (మత్తయి 7:29). ఆయన విమర్శకులు ఆయనకు ప్రత్యుత్తర మీయలేక పోయిరి. యేసు "నేనే మార్గమును,

సత్యమును, జీవమును, నా ద్వారానే తప్ప యెవడును తండ్రియొద్దకు రాడు" అని చెప్పిన మాట ఎన్నటికిని సత్యమే (యోహాను 14:6). ఆయన మాట సెలవియ్యగానే గ్రుడ్డివారు చూపుపొందిరి, చెవిటివారు వినగలిగిరి, కుంటివారు నడచిరి, రోగులు స్వస్థత పొందిరి, చనిపోయినవారు సజీవులై తిరిగి లేచిరి. ఆయన పలుకగానే సముద్రము నిమ్మళమాయెను, దయ్యములు పారిపోయెను, నీళ్లు ద్రాక్షారసముగా మారెను, జనసమూహములకు అద్భుతముగా ఆహారము లభించెను. శక్తివంతమైన ఫలితమునిచ్చుటలో ప్రభువు మాటలు ఎన్నడు విఫలమవ్వలేదు.

యేసు ప్రభువు చెప్పిన మాటలు, చేసిన కార్యములు లిఖితపూర్వకముగా మనకియ్య బడినవి. ఆయనయందు విశ్వాసముంచి, ఆయన నామము ద్వారా మనము జీవము పొందునట్లు అవి వ్రాయబడినవి (యోహాను 20:30–31). ఆయన వాక్యమును చదువుట ద్వారాను, వినుట ద్వారాను, (మత్తయి 17:5; 2 తిమోతి 2:15) మనలో విశ్వాసము జనింపజేయబడును (రోమా 10:17). దానికి లోబడుట ద్వారా మనము రక్షించబడుదుము (మార్కు 16:15–16). పేతురు ఇట్లనుచున్నాడు – "మీరు క్షయ బీజమునుండి కాక శాశ్వతమగు జీవముగల దేవుని వాక్యమూలముగా అక్షయబీజము నుండి పుట్టింపబడినవారు గనుక నిష్కపటమైన సహోదర ప్రేమ కలుగునట్లు మీరు సత్యమునకు విధేయులవుట చేత మీ మనస్సులను పవిత్రపరచు కొనిన వారైయుండి యొకని నొకడు మిక్కటముగా ప్రేమించుడి" (1 పేతురు 1:22–23).

**దేవుని వాక్యము పరిపూర్ణమైనది. అది ఆత్మను రక్షించును** (కీర్తన 19:7). అది జీవముతో నిండుకొనినది. అది నీలో ప్రవేశించునప్పుడు విశ్వాసము జనింపజేయును. ఆ విశ్వాసము వృద్ధిచెంది క్రియను కలుగజేయును, ఒకని ఆత్మను పాపము నుండి రక్షించును. "నమ్ము ప్రతి వానిని రక్షించుటకు అది దేవుని శక్తియైయున్నదని" అపొ. పౌలు చెప్పాడు. (రోమా 1:16). దేవుని చిత్తమును జరిగించువాడే పరలోక ములో ప్రవేశించునని యేసు చెప్పారు (మత్తయి 7:21).

నీ జీవితములో శక్తిని కోరుకొనుచున్నావా? అయితే దేవుని వాక్యమును చదు వుము, పఠించుము, దానికి లోబడుము నీవెన్నడు ఎరుగనంత శక్తిని నీ జీవితంలో

పొందెదవు. అంటే ఏదో ఎరుగని అద్భుతశక్తిని ఆయన నీకనుగ్రహిస్తారని దాని యర్థము కాదు. గాని దేవుని మాటలు నీ జీవితంలో పనిచేసి నిన్ను రక్షించి, దీవించి, నిత్యత్వము కొరకు నిన్ను సిద్ధపరచునని యర్థము. "మనమందరము ముసుకులేని ముఖముతో ప్రభువు యొక్క మహిమకు అద్దము వలె ప్రతిఫలింపజేయుచు మహిమనుండి అధిక మహిమను పొందుచు ప్రభువగు ఆత్మచేత ఆ పోలికగానే మార్చబడుచున్నాము" అని పౌలు చెప్పాడు (2 కొరింథీ 3:18). మనము చూచే అద్దము దేవుని వాక్యము. వాక్యము ద్వారా దేవుడు తన్ను తాను బయలుపరచుకొనుట చూచుచుండగా మనము గ్రహించుకొని ఆయన సారూప్యములోనికి మారగలము.

"అయితే స్వాతంత్ర్యము నిచ్చు సంపూర్ణమైన నియమములో తేరిచూచి నిలకడగా ఉండు వాడెవడో వాడు విని మరచువాడు కాక, క్రియను చేయువాడైయుండి తన క్రియలో ధన్యుడగును" (యాకోబు 1:25). స్వాతంత్ర్యము నిచ్చు సంపూర్ణ నియమ మైన క్రొత్తనిబంధనను శ్రద్ధతో చదివిన యెడల నీకు శక్తి, సామర్థ్యము పెరుగును. నీకవసరమైన భౌతిక, ఆత్మీయ దీవెనలు అనుగ్రహింపబడును. అంత్యదినమందు ఆ వాక్యమే నీకు తీర్పు తీర్చును (యోహాను 12:48).

ఈ శక్తి కొరకు అనేకులు కాని ప్రదేశమునకు వెళ్లుట చాల విచారకరము. అది మానవునిలోను, మానవ కల్పిత బోధలలోను దొరుకదు. సరిగదా దేవుని వాక్యములోనే శక్తియున్నది. మన జీవితములలో దేవుడు తన వాక్యము ద్వారా పనిచేయును. విశ్వాసము, విధేయతల ద్వారా మనము ఆయన వాక్యమును మనలో పనిచేయ నియ్యాలి. అది రక్షించి నిత్యజీవ నిరీక్షణను మనకనుగ్రహించును. దీనికంటె శ్రేష్టమైన శక్తి ఇంకేమున్నది?

# ౨. సువార్తలోయున్న శక్తి

## (The Power of the Gospel)

అపొ. పౌలు రోమీయులకు ఇట్లు వ్రాసాడు: "సువార్తను గూర్చి నేను సిగ్గుపడు వాడను కాను. ఏలయనగా నమ్ము ప్రతివానికి మొదట యూదునికి, గ్రీసు దేశస్థునికి కూడ రక్షణ కలుగజేయుటకు అది దేవుని శక్తియైయున్నది. ఎందుకనిన నీతిమంతుడు విశ్వాసమూలముగా జీవించునని వ్రాయబడిన ప్రకారము విశ్వాసమూలముగా అంతకంతకు విశ్వాసము కలుగునట్లు దేవుని నీతి దానియందు బయలుపరచబడు చున్నది" (రోమా 1:16-17). ఈ రెండు వచనములలోను ఎంతో చెప్పబడియున్నది. వాటిని ఇప్పుడు పరిశీలింతము.

సువార్త అనగా యేమిటి? అదేమైనను దానిని గూర్చి నేను సిగ్గుపడువాడను కానని అపొ. పౌలు చెప్పుచున్నాడు. ఏలయనగా అది రక్షణననుగ్రహించే దేవుని శక్తియైయున్నది. అనగా రక్షించే శక్తి సువార్తలో యున్నది. అంతేకాదు దేవుని యొక్క నీతి ఆదినుండి అంతము వరకు దానిలో బయలు పరచబడియున్నది. గనుక సువార్త అనగా యేమిటో మనము తెలిసికొనగలిగిన యెడల, దేవుని శక్తి ఎందులో ఉంచబడి యున్నదో తెలిసికొనగలము.

1 కొరింథీ 15:1-4లో పౌలు ఇట్లు చెప్పాడు: "మరియు సహోదరులారా నేను మీకు ప్రకటించిన సువార్తను మీకు తెలియపరచుచున్నాను. మీరు దానిని అంగీకరించితిరి, దానిందే నిలిచి యున్నారు. మీ విశ్వాసము వ్యర్థమైతేనే గాని, నేను ఏ ఉపదేశరూపముగా సువార్త మీకు ప్రకటించితినో ఆ ఉపదేశమును మీరు గట్టిగా పట్టుకొనియున్న యెడల ఆ సువార్తవలనే మీరు రక్షణ పొందువారైయుందురు. నాకియ్యబడిన ఉపదేశమును మొదట మీకు అప్పగించితిని. అదేమనగా లేఖనముల

ప్రకారము క్రీస్తు మన పాపముల నిమిత్తము మృతిపొందెను, సమాధి చేయబడెను. లేఖనముల ప్రకారము మూడవ దినమున లేపబడెను". సువార్త అనగా యేసు క్రీస్తు యొక్క మరణము, సమాధి, పునరుత్థానముల వాస్తవములని పౌలు సూక్ష్మంగా చెప్పుచున్నాడు. అతడు దానిని పొందాడు, కొరింథీయులకు ప్రకటించాడు, వారు దానిని అంగీకరించారు, రక్షింపబడియున్నారు.

అయితే క్రీస్తు యొక్క మరణ, సమాధి, పునరుత్థానముల వలన ఒకడు ఎట్లు రక్షింపబడతాడు? ఇంకోమాటలో ఈ వాస్తములను మనము రక్షింపబడునట్లు మన జీవితాల్లో ఎట్లు అన్వయించుకోగలము? మొదటిగా మనము నమ్మునట్లు యివి వాస్తవములని తెలిసికోవాలి. రెండవదిగా రోమీయులు ఒక ఉపదేశ క్రమమునకు లోబడి రక్షింపబడ్డారని అదే పౌలు వారికి చెప్పాడు.

రోమీయులకు వ్రాసిన పత్రిక 6వ అధ్యాయములో వారు తమ పాపముల యెడల ఎట్లు మృతిచెందారో పౌలు తెలియజేసాడు. తరువాత వారు నీటిలో పాతి పెట్టబడి బాప్తిస్మములో నుండి తిరిగి లేచారు. నూతన జీవితమును పొందారు. అట్లే క్రీస్తు చనిపోయారు, పాతిపెట్టబడ్డారు, సమాధి నుండి తిరిగి లేపబడ్డారు. సువార్తకు లోబడుట ద్వారా వారు క్రీస్తు యొక్క మరణాన్ని, సమాధిని, పునరుత్థాన మును సారూప్యముగా బాప్తిస్మములో చిత్రీకరించారు. "మీరు పాపమునకు దాసులై యుంటిరి గాని యే ఉపదేశక్రమమునకు మీరు అప్పగింపబడితిరో దానికి హృదయ పూర్వకముగా లోబడినవారై పాపమునుండి విమోచింపబడి నీతికి దాసులైతిరి, అందుకు దేవునికి స్తోత్రము" (రోమా 6:17-18). ఒకానొకప్పుడు వారు పాపముకు దాసులైయుంటిరి గాని ఇప్పుడు నీతికి దాసులయ్యారు. వారు ఒక ఉపదేశమునకు హృదయ పూర్వకముగా లోబడ్డారు, విమోచింపబడ్డారు.

వారు విధేయతచూపిన ఉపదేశ క్రమము క్రీస్తు యొక్క మరణము, సమాధి, పునరుత్థానముల వాస్తవములు. వాటిని విశ్వసించి సారూప్యముగా వాటికి లోబడ్డారు. సువార్తకు లోబడుటలో వారు పాపముల విషయమై మృతిజెందారు, నీటిలో ముంచడము (బాప్తిస్మము) పొందారు, దానిలోనుండి తిరిగి లేచారు. క్రొత్త జీవితం

ప్రారంభించారు, ఇవ్విధముగా ప్రభువు యొక్క మరణ సమాధి పునరుత్థానములను సారూప్యముగా చిత్రీకరించారు.

"ప్రభువైన యేసు సువార్తకు లోబడని వారికి ప్రతిదండన" చేయుటకై ప్రభువు మరల రాబోవుచున్నారని పౌలు తెలియజేయుచున్నాడు (2 థెస్స. 1:7-9). "తీర్పు దేవుని ఇంటి యొద్ద ఆరంభమగు కాలము వచ్చియున్నది. అది మన యొద్దనే ఆరంభమైతే దేవుని సువార్తకు అవిధేయులైన వారి గతి యేమవును?" అని పేతురు పలుకుచున్నాడు (1 పేతురు 4:17). ఒకడు సువార్తకు ఎట్లు లోబడును? సింపుల్! సువార్తలో వాస్తవములెట్లున్నాయో అట్లే ఆజ్ఞలలో కూడా ఉన్నాయి. క్రీస్తు ఇట్లు ఆజ్ఞాపించారు: "మీరు సర్వలోకమునకు వెళ్లి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి; నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షించబడును, నమ్మని వానికి శిక్ష విధించబడును" (మార్కు 16:15-16).

పేతురును మిగతా అపోస్తలులును పెంతెకోస్తునాడు సువార్తను బోధించిరి. సువార్త వాస్తవములు ప్రకటింపబడిన తరువాత, విన్నవారి హృదయాల్లో విశ్వాసము జనింప జేయబడిన తరువాత వారు "సహోదరులారా మేమేమి చేతుము?" అని ప్రశ్నించారు. అందుకు పేతరు, 'మీరు మారుమనస్సు పొంది పాపక్షమాపణ నిమిత్తము మీలో ప్రతివాడును యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరమును పొందుదురు" అని వారికి చెప్పాడు (అపొ.కా. 2:37-38). దానికి ఫలితముగా మూడువేల మంది సువార్తకు లోబడి క్రీస్తు సంఘముతో చేర్చబడ్డారు (అపొ.కా. 2:41,47).

సువార్తను సువర్తమానము అని పౌలు నిర్వచించాడు (రోమా 10:15). సువార్త అనగా యేమిటో నీ వెరిగిన తరువాత, అది యేమిచేయునో తెలిసికొనిన తరువాత సువార్త అని ఎందుకు పిలువబడినదో మనం గ్రహించుకోగలము. అందువలననే సర్వసృష్టికి, సర్వజనాంగములకు అది ప్రకటింపబడాలని ప్రభువు ఆజ్ఞాపించారు (మార్కు 16:15-16; మత్తయి 28:18-20).

గనుక నమ్ము ప్రతి వానికి రక్షణనిచ్చుటకు సువార్త దేవుని శక్తియైయున్నది. నశించిన వారిని రక్షించుటకు దేవుడు సువార్త ద్వారా పనిచేయుచున్నారు. దానికి సమానమైనది వేరొకటి యేదీలేదు. సువార్త ద్వారా తప్ప మరి ఏవిధముగాను ఎవడును రక్షింపబడడు.

అయితే దీనిని మనం జ్ఞాపకముంచుకోవాలి. రక్షించే శక్తి సువార్తలోయున్నా ఒకని ఆత్మ రక్షించబడాలంటే అతడు సువార్తను విని విశ్వసించి దాని ఆజ్ఞలకు లోబడుట అవసరము. అప్పుడు మాత్రమే సువార్తలో యున్న శక్తి అతని ఆత్మను రక్షించును, నిత్య జీవ నిరీక్షణను అతడు కలిగియుండును.

అవును సువార్త దేవుని శక్తియే! దానికి మించిన శక్తి లోకములో యేదీలేదు!

## 3. సువార్త ప్రకటించుటలో శక్తి యెక్కడున్నది?

### (Where is the Power of Preaching?)

"మీరు వెళ్లి సువార్తను ప్రకటించుడి" యని క్రీస్తు చెప్పెను (మార్కు 16:15). "వాక్యమును ప్రకటింపుము" అని పౌలు చెప్పెను (2 తిమోతి 4:2). గనుక మనము ఆజ్ఞాపింపబడియున్నాము. దానికి లోబడవలసిన వారమైయున్నాము. అది మొదటి శతాబ్దములో ఎంత సత్యమో నేడును అంతే సత్యము.

ప్రభువు యొక్క వర్తమానము ప్రకటించుట ద్వారా ప్రజలకు ముఖ్యముగా చేర్చబడాలని ఆయన ఆజ్ఞాపించియున్నారు. మనమొక ఆలయములో బోధించినా, బహిరంగముగా బోధించినా, వ్యక్తిగతముగా బోధించినా సువార్త ప్రకటింపబడాలి. దేవుని వాక్యమును మానవునికి మానవుని నోటి ద్వారానే అందించబడాలి.

సువార్త ప్రకటన శక్తిని కోల్పోయినదని కొందరు తలంచుదురు. ఉదాహరణకు గతంలో సువార్త కూటములకు వేలాదిమంది హాజరయ్యేవారు. గాని ఇప్పుడు చాలా తక్కువ మంది హాజరగుచున్నారు. మరి యే సందర్భములోనైననూ సువార్త ప్రకటించు చుండగా వినేవారు క్రమేపి కృషించిపోవుచున్నారు. అంటే సువార్త ప్రకటన ఇక అక్కరలేదు అనే సమయము వచ్చుచున్నదా? క్రైస్తవ్యము సజీవముగా ఉండాలంటే అట్లుకానేకాదు.

సువార్తను వినడానికి ఒకప్పుడు ఆకర్షితులై వారు తగ్గిపోవుటకు చాల కారణా లున్నాయి. ఆరాధనకు కేటాయించిన సమయము లేకపోవుట, ఆత్మీయ విషయాల్లో ఆసక్తి కోల్పోవుట మరియు వర్తమానము కంటే వర్తమానికునిపై ఎక్కువ మోజును కలిగియుండుట మొదలగు కారణములను మనము చెప్పుకోవచ్చు.

సువార్త ప్రకటన వెనుక సువార్తికుడున్నాడు, తర్ఫీదుపొంది, తగురీతిగా శిక్షణ యిచ్చి, సిద్ధపరచిన బోధకునిగా తయారుచేయబడిన వాడతడు. అతడు మంచి దుస్తులను ధరిస్తాడు, ప్రజలను ఎట్లు పలకరించి పరిచయము చేసుకోవాలో నేర్చుకొన్నాడు. తన ప్రసంగములను ఎట్లు తయారు చేసుకోవాలో బోధింపబడిన వాడతడు. ప్రజలను ఎట్లు ఆకర్షించుకోవాలో నేర్చుకొన్నవాడతడు. అయినను నేటి బోధకుడు పెక్కుమంది ప్రజలను క్రీస్తు కొరకు ఆకర్షించలేకపోవుచున్నాడు.

సువార్తికుడు ప్రాముఖ్యమే. తన వర్తమానమును ప్రజలకు అందించే విధానమును అతడు బాగుగా ఎరిగియేయున్నాడు. అయినను అసలైన శక్తి సువర్తమానములో యున్నది. సువార్త ప్రకటనయను వెర్రితనము చేత మనుష్యులను రక్షించుట దేవుని దయాపూర్వక సంకల్పమాయెనని పౌలు చెప్పాడు (1 కొరింథీ 1:21), రక్షించే శక్తి సువార్తలో యున్నది, సువార్తికునిలో కాదు (రోమా 1:16). సత్యమే మనలను పాపము నుండి స్వతంత్రులునుగా చేయునని క్రీస్తు చెప్పారు (యోహాను 8:32). సత్యమునకు విధేయులగుట వలన మనము పవిత్రపరచబడితిమియని పేతురు చెప్పాడు (1 పేతురు 1:22)

ఇంపైన మాటలు, సొగసైన రీతిగా చెబితే సరిపోదు. బోధకుని అర్హతలను గూర్చి చెప్పే ప్రసంగాలు వ్యర్థము. వినేవారికి అవి విరక్తి కలిగించును. బోలెడన్ని కబుర్లు చెప్పి వాక్యమును చెప్పని బోధకులు తమ సమయాన్ని వ్యర్థపరచుచున్నారు. అట్లు గాక సూక్ష్మముగా దేవుని వాక్యమునే బోధిస్తే అది శక్తిమంతమవుతుంది. ఏలయనగా మానవుని ఆత్మకు దేవుని వాక్యమే సంతృప్తి కలిగించే ఆహారమైయున్నది.

మన వర్తమానాన్ని సమయానికి తగినట్టుగా గాక, వినువారికి అవసరమైన దేవుని వాక్యాన్ని అందించునట్లుండాలి. అంటే బైబిలు చదువకుండా నీకిష్టమైనట్లు చెప్పేయాలని కాదు. ప్రాముఖ్యత బోధకునిపై గాక అతడు బోధించే దేవుని వాక్యముపై యుంచాలి. మన ప్రసంగాలు లేఖనార్థమైనవిగా యుండాలి. ప్రజలను ఆనందింప జేయుటకు గాక వారి ఆత్మల ఆకలిని తీర్చు వాక్యాన్ని అందించాలి. దురద చెవులు గలవారికి నచ్చినట్లుగాక దేవుని వాక్యాన్ని ఉన్నది ఉన్నట్లుగా బోధించినప్పుడే ఆ వర్తమానములో శక్తియుండును!!

# 4. బైబిలు పరిచయము

## (Introducing the Bible)

బైబిలు అను పదము బిబ్లొస్ అను గ్రీకు పదమునుండి వచ్చినది. పుస్తకములు లేక గ్రంథములు అని దాని యర్థము. అది అనేక గ్రంథముల సంపుటి గనుక గ్రంథములకు గ్రంథము అని పిలువబడినది (ప్రకటన 20:12).

బైబిలు పాతనిబంధన, క్రొత్త నిబంధన యని రెండు ముఖ్య భాగములుగయున్నది. నిబంధన యనగా వీలునామా లేక చట్టము అని యర్థము. దేవుడు ఇశ్రాయేలీయులైన తన ప్రజలతో మోషే ద్వారా ఒక నిబంధన చేసెను. తదుపరి ఒక క్రొత్త నిబంధనను క్రీస్తు ద్వారా చేసెను (2 కొరింథీ 3; హెబ్రీ 8:13; 9:16-17; 10:9).

పాత నిబంధనలో 39 పుస్తకములు, క్రొత్త నిబంధనలో 27 పుస్తకములు కలవు. మొత్తం 66 పుస్తకములు బైబిలులో కలవు.

పాత నిబంధనలోని 39 పుస్తకములు 5 భాగములు చేయబడినవి. మొదటిది చట్టము. దీనిలో 5 పుస్తకములున్నవి. ఆదికాండము, నిర్గమకాండము, లేవీయ కాండము, సంఖ్యాకాండము, ద్వితీయోపదేశకాండము అనునవి అందున్నవి.

రెండవది - చరిత్ర. దీనిలో 12 పుస్తకములున్నవి. అవి యెహోషువ, న్యాయాధి పతులు, రూతు, 1 సమూయేలు, 2 సమూయేలు, 1 రాజులు, 2 రాజులు, 1 దిన వృత్తాంతములు, 2 దినవృత్తాంతములు, ఎజ్రా, నెహెమ్యా, ఎస్తేరు అనునవి.

మూడవది - పద్య కావ్యములు. అవి యోబు, కీర్తనలు, సామెతలు, ప్రసంగి, పరమగీతములు అను 5 పుస్తకములు.

నాల్గవది – పెద్ద ప్రవక్తలు. ఇందులో 5 పుస్తకములున్నవి. అవి యెషయా, యిర్మీయా, విలాపవాక్యములు, యెహెజ్కేలు, దానియేలు అనునవి.

ఐదవది – చిన్న ప్రవక్తలు. ఇందులో 12 పుస్తకములున్నవి. అవి హోషేయ, యోవేలు, ఆమోసు, ఓబద్యా, యోనా, మీకా, నహూము, హబక్కూకు, జెఫన్యా, హగ్గయి, జెకర్యా, మలాకీ అనునవి.

అట్లే క్రొత్త నిబంధన కూడా 5 భాగములు చేయబడినది. అందులో మొదటిది క్రీస్తు జీవిత చరిత్ర; ఇందులో నాలుగు పుస్తకములున్నవి. అవి మత్తయి, మార్కు, లూకా, యోహాను అను సువార్త పుస్తకములు. రెండవది చరిత్ర. దానిలో అపొస్తలుల కార్యములు అను ఒకే ఒక్క పుస్తకమున్నది. మూడవది పత్రికలు. దానిలో 12 పుస్తకములున్నవి. అవి రోమీయులకు, 1 కొరింథీయులకు, 2 కొరింథీయులకు, గలతీయులకు, ఎఫెసీయులకు, ఫిలిప్పీయులకు, కొలస్సయులకు, 1 థెస్సలోనీకయులకు, 2 థెస్సలోనీకయులకు, 1 తిమోతి, 2 తిమోతి, తీతు, ఫిలేమోనుకు, హెబ్రీయులకు, యాకోబు, 1 పేతురు, 2 పేతురు, 1 యోహాను, 2 యోహాను, 3 యోహాను, యూదా అను పత్రికలు. ఐదవదిగా ప్రవచనము అను ఒకే ఒక్క గ్రంథమందున్నది. అదియే ప్రకటన గ్రంథము.

## బైబిలు మూడు యుగములను గూర్చి చెప్పుచున్నది

**మొదటిది పితరుల యుగము లేదా మోషే యుగము :** యిది ఆదాము మొదలుకొని మోషే వరకు యున్న కాలము, 2500 సంవత్సరముల కాలము. ఈ సమయములో దేవుడు కుటుంబ యజమానులైన పితరులకు తన చిత్తమును తెలియజేయగా వారు దానిని తమ కుటుంబములకు తెలియజెప్పిరి.

**రెండవది మోషేయుగము లేక యూదుల యుగము :** యిది మోషేనుండి యేసుక్రీస్తు యొక్క మరణ సమయము వరకు యున్న 1500 సంవత్సరముల కాలము. ఈ యుగములో దేవుడు తన ధర్మశాస్త్రము ద్వారా ఆయన చిత్తాన్ని తెలియజేసారు. అయితే క్రీస్తు సిలువ మీద చనిపోగానే ఆ పాత ధర్మశాస్త్రము ఒక చట్టముగా యుండక ఎత్తివేయబడెను (కొలస్స 2:14; మత్తయి 5:17–19; లూకా 24:44).

**మూడవది క్రైస్తవ యుగము :** అది క్రీస్తు సిలువ మరణముతో ఆరంభమై ఆయన మరల తిరిగి వచ్చువరకు అమలులోయుండును. అది 2200 సంవత్సరములకు పైగా అమలులోనే యున్నది. ఈ యుగములో దేవుడు క్రీస్తు ద్వారా, క్రొత్త నిబంధన ద్వారా మానవునితో మాటలాడుచున్నారు. (మత్తయి 17:5; యోహాను 20:30-31; 2 తిమోతి 3:16-17).

పితరుల యుగము మినుకు మినుకు మను నక్షత్ర కాంతివలెను, మోషే యుగము చంద్రకాంతి వలెను, క్రీస్తు యుగము సూర్యకాంతి వలెను పోల్చబడినది.

బైబిలు గ్రంథమును 400 మంది లేఖకులు 1600 సంవత్సరముల కాలములో అనగా క్రీస్తు పూర్వము 1500 సంవత్సరముల నుండి క్రీస్తు శకము 100 సంవత్సరముల వరకు యున్న కాలములో లిఖించబడెను. అది ఆదిమ హెబ్రీ, అరామిక్, గ్రీకు భాషలలో వ్రాయబడెను. లేఖకులు పరిశుద్ధాత్మ ప్రేరణ వలన వ్రాసిరి (2 పేతురు 1:21; 2 తిమోతి 3:16-17; 1 కొరింథీ 2:13).

బైబిలు దేవుని వాక్యమైయున్నది (హెబ్రీ 1:1-2). మనము దానికి కలుపకూడదు. దాని నుండి తీసివేయకూడదు, దానికి బదులుగా ఇంకొకటి యుంచకూడదు (ద్వితీ. 4:2; సామెతలు 30:6; ప్రకటన 22:18-19; మత్తయి 24:35).

అంతిమంగా మానవులందరు లిఖితమైయున్న దేవుని వాక్యమూలముగా తీర్పు తీర్చబడుదురు (యోహాను 12:48).

సమస్తమును ఏలాగు కలిగెనో బైబిలు ఒకటి మాత్రమే మనకు తెలియజేయు చున్నది (ఆది.కా. 1, 2 అధ్యా.) ఆది మానవుని ఆరంభకథనమును గూర్చి కూడా చెప్పుచున్నది. వైజ్ఞానికంగా, చారిత్రాత్మకంగా అది యథార్థమని నిరూపించబడినది. పురుషుడు, స్త్రీ దేవుని స్వరూపమందు చేయబడినట్లు అది మనకు తెలియజేయు చున్నది. మానవునిలో యున్న ఆత్మ అంతములేనిది. అది దేవునికి (ఆది.కా. 1:26, 27; మత్తయి 10:28; ప్రసంగి 12:17).

మానవుడు ఎట్లు పాపములో పడి మరణమును సంక్రమించుకొన్నాడో అది మనకు తెలియజేయుచున్నది (ఆది.కా. 3వ అధ్యా.)

లేఖనములు మోషే యొక్క చరిత్రను, అతడు ఇశ్రాయేలీయులను ఐగుప్తు బానిసత్వము నుండి ఎట్లు విడిపించాడో బైబిలు చెప్పుచున్నది. మోషే ద్వారా దేవుడు ఇశ్రాయేలీయులకు ధర్మశాస్త్రము ఎట్లు ఇయ్యబడెనో బైబిలు మనకు తెలియజేయు చున్నది (నిర్గమ. 20వ అధ్యా.)

యేసుక్రీస్తు యొక్క జననమును గూర్చియు, కన్యయైన మరియ గర్భమున ఆయన ఉద్భవించుటను గూర్చియు బైబిలు తెలియజేయుచున్నది (మత్తయి 1 అధ్యా) అది యేసుక్రీస్తు జీవితమును గూర్చియు, ఆయన అపొస్తలులను గూర్చియు, సిలువపై ఆయన మరణమును గూర్చియు అది మనకు తెలియజేయుచున్నది. యేసు యొక్క మరణము, సమాధి, పునరుత్థానములను గూర్చి బైబిలు మనకు తెలియజేయుచున్నది. (1 కొరింథీ 15:1-4), ఆయన సజీవుడై తిరిగి లేచి తండ్రియైన దేవుని యొద్దకు ఆరోహణమాయెను (అపో.కా. 1:8).

క్రీస్తు సంఘ ఆరంభమును గూర్చి బైబిలు మనకు తెలియజేయుచున్నది. ఒకడు పాపమునుండి ఎట్లు విముక్తుడు కాగలడో బైబిలు మనకు తెలియజేయుచున్నది. మానవుడు క్రీస్తు సువార్తను వినవలెను (రోమా 10:17), యేసు ప్రభువునందు విశ్వాసముంచవలెను (రోమా 10:10), పాపముల విషయమై మారుమనస్సు పొంద వలెను (అపో.కా. 17:30), క్రీస్తు నందలి విశ్వాసమును ఒప్పుకొనవలెను (మత్తయి 10:32,33), పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందవలెను (మార్కు 16:16; అపో.కా. 2:38).

దేవుని మనము ఎట్లు ఆరాధించాలో బైబిలు వివరించుచున్నది. ఆరాధించుటకు ప్రతి ఆదివారమున కూడుకొనవలెను (అపో.కా. 20:7), ప్రార్థన చేయవలెను (అపో.కా. 2:42); దేవుని వాక్యమును పఠించవలెను (2 తిమోతి 2:15), పాటలు పాడవలెను (ఎఫెసీ 5:19), ప్రభురాత్రి భోజనములో పాలుపొందవలెను (మత్తయి 26:26-28) మరియు కానుకలియ్యవలెను (1 కొరింథీ 16:1-2). క్రైస్తవ జీవిత మును ఎట్లు జీవించాలో దేవుని వాక్యము మనకు వివరించుచున్నది. (2 పేతురు 1:5-11; ప్రకటన 2:10; 22:14).

చివరిగా భవిష్యత్తులో యేమి జరుగునో బైబిలు మనకు తెలియజేయుచున్నది. మనుష్యులొక్కసారే మృతి పొందవలెనని నియమింపబడెను. ఆ తరువాత తీర్పు జరుగును (హెబ్రీ 9:27). క్రీస్తు మరలా రాబోవుచున్నారు (యోహాను 14:1–3). ఆయన అందరికీ తీర్పు తీర్చును (2 కొరింథీ 5:10). నీతిమంతులు పరలోకమున కును, దుష్టులు, దుర్మార్గులు నిత్య నరకమునకును పంపబడుదురు (మత్తయి 25:46).

నీవు బైబిలును నమ్ముచున్నావా? దాని బోధలకు లోబడుదువా? దానికి లోబడు వారు మాత్రమే ఇప్పుడును, రాబోవు లోకమందును ఆశీర్వదించబడుదురు (ప్రకటన 14:13).

# 5. దేవుని ధర్మశాస్త్రము

## (The Law of God)

ఏలికయైనవాడు చేయు ప్రవర్తన నియమావళిని చట్టము లేక ధర్మశాస్త్రము అని నిర్వచింపవచ్చును. అది ఆచారము వలనగాని, పారంపర్యము వలన గాని ఏర్పరచబడిన నియమావళియగును, అంటే ఏలికలు ఆచరింపజేయు చట్టము అది. బైబిలు నందు చట్టము లేక శాసనమనగా మోషే ధర్మశాస్త్రము అని చెప్పుకొన వచ్చును (యోహాను 1:17). క్రొత్త నిబంధన అయితే స్వాతంత్ర్యమునిచ్చు సంపూర్ణ నియమము అని చెప్పబడినది (యాకోబు 1:25). ఏ నిబంధనను గూర్చి చెప్పుకొని నను చట్టము, శాసనము, ధర్మశాస్త్రము దేవుని నుండియే ఉద్భవించినది. అయితే ఆయా గ్రామములు, పట్టణములు, దేశముల చట్టములన్నియు సాధారణంగా దేవుని ధర్మశాస్త్రముపైనే ఆధారపడియున్నవి.

ఆదినుండియు మానవుని ప్రవర్తనను నడిపించుటకు, లేక నియంత్రించుటకు అతనికి శాసనమవుసరము. దేవుడు కొన్ని నియమావళులనిచ్చి వాటిని అతడు ఉల్లంఘించిన యెడల కలుగు ప్రతిఫలమును తెలియజేసియున్నాడు. కాలము గడుచు కొలది, జనాభా పెరిగే కొలదీ మానవునికి దేవుడిచ్చే శాసనములు అధికములాయెను. ఈ శాసనములు మానవుని మేలుకొరకే ఈయబడెను. అవి సాటి మానవునితో అతనికుండవలసిన సంత్సంబంధమును గూర్చియు, దేవునితో అతనికుండవలసిన ఆత్మీయ సంబంధమును గూర్చియు ఉన్నట్టివి.

### పితరులకియ్యబడిన శాసనము

పాత నిబంధనలో రెండు ముఖ్య శాసనములు మనకు కనబడును. మొదటిది పితరుల శాసనము లేక ధర్మశాస్త్రము. కుటుంబ యజమాని పితరుడనబడెను.

మొదట్లో దేవుడు తన చిత్తమును కుటుంబ యజమానికి తెలియజేసెను. వారు దేవుని చిత్తమును తమ కుటుంబ సభ్యులకు తెలియజేసిరి. ఆదాము, నోవహు, అబ్రాహాము, ఇస్సాకు, యాకోబు అను వారలు ప్రసిద్ధి చెందిన పితరులు. ఈ చట్టము ఆదాముతో ఆరంభమై 2500 సంవత్సరముల మట్టుకు, మోషే ద్వారా లిఖితపూర్వక చట్టమియ్యబడే వరకు అమలులో యుండెను. అందువలననే, "పూర్వకాలమందు నానా సమయములలోను, నానా విధములుగాను ప్రవక్తల ద్వారా మన పితరులతో మాటలాడిన దేవుడు ఈ దినముల అంతమందు కుమారుని ద్వారా మాటలాడెను" అని హెబ్రీ పత్రిక లేఖకుడు తెలియజేయుచున్నాడు (హెబ్రీ 1:1).

## మోషే ధర్మశాస్త్రము

పాత నిబంధనలో చెప్పబడిన రెండవ శాసనము మోషే ధర్మశాస్త్రము. నిర్గమ కాండము 20వ అధ్యాయములో దేవుడు మోషే ద్వారా ఇశ్రాయేలీయులకిచ్చిన ధర్మశాస్త్రము యిది. దీనిలో పదియాజ్ఞలు మాత్రమే గాక మానవుని నైతిక, సాంఘిక, ఆత్మీయ లబ్ధి నిమిత్తము ఇయ్యబడిన వందలాది ఆజ్ఞలున్నవి. అది లిఖించబడిన ధర్మశాస్త్రము. మొదటి పదియాజ్ఞలు దేవుని చేవ్రాతతో రాతి పలకల మీద వ్రాయబడినవి. మిగతా శాసనములు గ్రంథ రూపముగా వ్రాయబడినవి. మరి ముఖ్యముగా వారి హృదయముల మీద వ్రాయబడినవి. ఈ ధర్మశాస్త్రము ఇశ్రాయేలీయులకు మాత్రమే ఈయబడెను. వారు దేవునిచే ఏర్పాటు చేసికొనబడిన ప్రజలు. అది క్రియలతో కూడిన ధర్మశాస్త్రము. వాటిని చేయని వారు, ఉల్లంఘించిన వారు శిక్షార్హులు, అది మోషే ద్వారా ఈయబడి క్రీస్తు యొక్క మరణము వరకు, 1500 సంవత్సరముల మట్టుకు అమలులో యుండెను.

"ధర్మశాస్త్రము మోషే ద్వారా అనుగ్రహింపబడెను. కృపయు సత్యమును యేసుక్రీస్తు ద్వారా కలిగెను" అని యోహాను వ్రాసాడు. (యోహాను 1:17). "ధర్మశాస్త్రమునైనను, ప్రవక్తల వచనములనైనను కొట్టివేయవచ్చితినని తలంచవద్దు; నెరవేర్చుటకే గాని కొట్టివేయుటకు నేను రాలేదు" అని యేసు ప్రభువు చెప్పెను (మత్తయి 5:17).

"ఆకాశమును భూమియు గతించిపోయిననే గాని ధర్మశాస్త్రమంతయు నెరవేరువరకు దానినుండి యొక పొల్లయినను ఒక సున్న అయినను తప్పిపోదని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను" అని ఆయన చెప్పెను (మత్తయి 5:18). అది అంతయు నెరవేర్చబడెను. "అంతట ఆయన మోషే ధర్మశాస్త్రములోను, ప్రవక్తల గ్రంథములలోను, కీర్తనలలోను నన్ను గూర్చి వ్రాయబడినవన్నియు నెరవేరవలెనని నేను మీ యొద్ద ఉండియున్నప్పుడు మీతో చెప్పిన మాటలు నెరవేరెనని వారితో చెప్పెను" (లూకా 24:44). ఈ సందర్భములో 2 కొరింథీ 3:3; కొలస్సీ 2:14; గలతీ 5:4ను కూడా చదువండి.

## క్రీస్తు ధర్మశాస్త్రము

క్రొత్తనిబంధనలో మనము మరియొక నియమమును గూర్చి చదువుదుము. అది దేవుని గ్రంథమైన బైబిలులో మూడవది, ఆఖరుది యగు శాసనము. అది క్రీస్తు నియమము. అది దేవుడు క్రీస్తు ద్వారాను, పరిశుద్ధాత్మావేశము గల అపొస్తలులు, గ్రంథకర్తల ద్వారాను ఈయబడెను. అది లిఖితపూర్వకముగా ఈయబడిన నిబంధనయై యున్నది.

క్రీస్తు యొక్క మరణము తరువాత యిది అమలులోనికి వచ్చెను. ఆయన మరల వచ్చువరకు అమలులోయుండును. అది అన్నిచోట్ల యుండు ప్రజలందరికీ ఈయబడెను. "మీరు సర్వలోకమునకు వెళ్లి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి" యని క్రీస్తు ఆజ్ఞాపించెను (మార్కు 16:15). గతంలో దేవుడు నానావిధములుగా ప్రవక్తలద్వారా మాటలాడెనుగాని "ఈదినముల అంతమందు కుమారుని ద్వారా మనతో మాటలాడెను" అని హెబ్రీ పత్రిక లేఖకుడు తెలియజేసెను. (హెబ్రీ 1:2). యేసు క్రీస్తు కొండమీద రూపాంతరము పొందినప్పుడు దేవుడు "ఈయన నా ప్రియ కుమారుడు, ఈయన యందు నేనానందించుచున్నాను. ఈయన మాటలను వినుడి" యని పలికెను (మత్తయి 17:5). ధర్మశాస్త్రము మోషే ద్వారా కలిగెను గాని కృపయు, సత్యమును యేసుక్రీస్తు ద్వారా కలిగెను అని యోహాను తెలియజేసాడు. (యోహాను

1:17). యిది స్వాతంత్ర్యము నిచ్చు సంపూర్ణ నియమమని యాకోబు 1:25లో తెలియజేయబడినది. అంటే దీనిలో లోపము యేదీ లేదని అర్థము.

ఇంకొకమాటలో నేడు మనము పితరులకిచ్చిన ధర్మశాస్త్రము క్రిందలేము. అది మొదట్లో 2500 సంవత్సరముల కాలములో నివసించిన వారికీయబడెను. అది మనకు ఇప్పుడు వర్తించదు. అట్లే మనము మోషే ధర్మశాస్త్ర కాలములో కూడ లేము గనుక అదియును మనకు వర్తించదు. అది ఐగుప్తు బానిసత్వములోనుండి విడుదల చేయబడిన యూదులకు దేవుడు మోషే ద్వారా అనుగ్రహింపబడెను. అది అన్యజనులకు వర్తించదు. అది క్రీస్తు మరణించేవరకు 1500 సంవత్సరములు వర్తించెను. మనందరము అన్యజనాంగములలోనికి వస్తాము గనుక అది ఎన్నడు మనకు వర్తించలేదు. దానిని మనము పాటించాలని దేవుడు కోరుటలేదు.

గనుక ఇప్పుడున్నది అందరికీ వర్తించునది ఒకే ఒక్కటున్నది. అది క్రీస్తు యొక్క నియమము. క్రొత్త నిబంధన. అది క్రీస్తు మరణించగా అమలులోనికి వచ్చెను. ఆయన మరల వచ్చువరకు అమలులో యుండును. అది ఇప్పుడు మనకు ఉన్న ప్రతివారికి వర్తించును. ఆ క్రొత్త నిబంధన మననుండి యేమి కోరుచున్నదో తెలిసికొను నిమిత్తము దానిని చదివి, తెలిసికొని దాని ప్రకారము మనము జీవించాలి. ఈ నిబంధన నిజానికి ఆత్మీయమైనది, అయినను మన నైతిక, సాంఘిక జీవనమును నియంత్రించును, మెరుగుపరచును, దేవునితోను, సాటి మానవునితోను మనకున్న సంబంధమును క్రొత్త నిబంధన మెరుగుపరచును.

దేవుని శాసనములన్నియు అవి ఎవరికి ఏ కాలమందు ఈయబడెనో వారికి వర్తించెను. అవి మానవ జాతిని సంరక్షించుటకును, మేలు కలిగించుటకును, రక్షించుటకును ఈయబడెను. ఆయన నియమములను పాటించిన వారు దీవించ బడిరి. వాటిని ఉల్లంఘించిన వారు తీక్షణముగా శిక్షించబడిరి. దేవుని శాసనములను మానవుడు ఎన్నడు మార్చరాదు, అట్లు చేసిన వారు తిరస్కరించబడిరి. ఆయన ఆజ్ఞలను మనము తారుమారు చేయకూడదు. ప్రకటన 22:18-19 వచనములను

చదివి ఆయన ఆజ్ఞలకు కలుపుటగాని, వాటినుండి తీసివేయుటగాని జరుగకూడదని గ్రహించుము.

## సాంఘిక చట్టములు

మనము గమనించదగిన మరియొక రకమైన చట్టములున్నవి. ఒక దేశ ప్రభుత్వము తమ ప్రజలను పాలించుటకు తయారు చేసికొనిన మానవ చట్టములివి. అయినను వాటిలో చాలమట్టుకు దేవుని చట్టములనుండి తెచ్చుకొనినవే. ఉదాహరణకు మానవుడు దొంగిలరాదు, అబద్ధ సాక్ష్యము పలుకరాదు, వ్యభిచరించరాదు అనునవి. మానవుల చట్టములేమి చెప్పుచున్నవి? ఎందువలన? యివి మానవ మనుగడకు అతడు పాటించవలసి ప్రాథమిక సత్యములు. ఆయా దేశములలో వివిధ మతముల ప్రాధాన్యత వున్నా దేవుని నైతిక చట్టముల వలన అవి పాలింపబడుచున్నవి. దేవుడు మానవుని తన స్వరూపమందు చేసారు. అతని మనస్సాక్షిలో ఈ నైతిక సూత్రములు తరతరములకు పాతకుపోయియున్నవి. అందువలన దేవుడు ప్రపంచమంతటా యున్న ప్రజలను నైతిక సూత్రములను వారి మనస్సాక్షిపై యుంచి పాలించుచున్నారు.

ఒక దేశ చట్టములను మానవుడు ఎట్లు పాటించాలి? దేవుని యొక్క ఆత్మీయ చట్టములకెట్లు అతడు విధేయుడవునో అట్లే అతడు తన పౌర చట్టములను గౌరవించాలి, వాటికి లోబడాలి. ఈ యంశమును గూర్చి పౌలు ఇట్లు చెప్పుచున్నాడు. “ప్రతివాడును పై అధికారులకు లోబడియుండవలెను; ఏలయనగా దేవుని వలన కలిగినది తప్ప మరియే అధికారమును లేదు. ఉన్న అధికారములు దేవుని వలననే నియమింపబడి యున్నవి. కాబట్టి అధికారమును ఎదిరించువాడు దేవుని నియమమును ఎదిరించుచున్నాడు. ఎదిరించువారు తమ మీదికి తామే శిక్ష తెచ్చుకొందురు. ప్రభుత్వము చేయువారు చెడ్డ కార్యములకే గాని మంచి కార్యములకు భయంకరులు కారు. నీకు మేలు కలుగుటకు అధికారులు దేవుని పరిచారకులు. వారికి భయపడక ఉండగోరితివా మేలు చేయుము. అప్పుడు వారి చేత మెప్పుపొందుదువు. నీవు చెడ్డది చేసిన యెడల భయపడుము, వారు ఊరకయే ఖడ్గము ధరింపరు. కీడు

చేయువాని మీద ఆగ్రహము చూపుటకై వారు ప్రతికారము చేయు దేవుని పరిచారకులు. కాబట్టి ఆగ్రహ భయమును బట్టి కాక మనస్సాక్షిని బట్టియు లోబడియుండుట అవశ్యము. ఏలయనగా వారు దేవుని సేవకులైయుండి యెల్లప్పుడును ఈ సేవయందే పని కలిగియుందురు. అందుకే గదా మీరు పన్ను కూడ చెల్లించుచున్నారు? కాబట్టి యెవనికి పన్నో వానికి పన్నును, ఎవనికి సుంకమో వానికి సుంకమును చెల్లించుడి. యెవని యెడల భయముండవలెనో వాని యెడల భయమును, ఎవని యెడల సన్మానముండవలెనో వానికి సన్మానమును కలిగియుండి అందరికిని వారి వారి రుణములను తీర్చుడి" (రోమా 13:1-7).

పేతురు కూడ ఇట్లు చెప్పుచున్నాడు – "మనుష్యులు నియమించు ప్రతి కట్టడకును ప్రభువు నిమిత్తమై లోబడియుండుడి. రాజు అందరికిని అధిపతి అనియు, నాయకులు దుర్మార్గులకు ప్రతిదండన చేయుటకును సన్మార్గులకు ఒప్పుకలుగుటకును రాజు వలన పంపబడిన వారనియు వారికి లోబడియుండుడి. ఏలయనగా మీరిట్లు యుక్త ప్రవర్తన గలవారై అజ్ఞానముగా మాటలాడు మూర్ఖులనోరు మూయుట దేవుని చిత్తము. స్వతంత్రులైయుండియు దుష్టత్వమును కప్పిపెట్టుటకు మీ స్వాతంత్ర్యమును వినియోగింపక దేవునికి దాసులమని లోబడియుండుడి. అందరిని సన్మానించుడి, సహోదరులను ప్రేమించుడి. దేవునికి భయపడుడి. రాజును సన్మానించుడి" (1 పేతురు 2:13-17).

నీవు నివసిస్తున్న దేశ చట్టముల సంగతి యేమిటి? ఆ చట్టములకు క్రైస్తవుడు ఎట్లు స్పందించాలి? అతడు తన దేశ చట్టములను గౌరవించాలి. అతడు చట్టబద్ధుడైన పౌరుడుగా ఉండాలి. యితరులకు మాదిరిగా యుండాలి. తన పన్నులు చెల్లించాలి మరియు దేవుని చిత్తమునకు అనుగుణముగా యున్న శాసనములన్నిటికీ విధేయత చూపాలి. శాసనము అవుసరము. అది పాటించబడుట అత్యవుసరము. క్రైస్తవులు ఎప్పుడు సమస్యలను సృష్టించరాదు, జైలుకు వెళ్లరాదు. క్రైస్తవుడైనందుకు జైలుకు పంపబడితే తప్ప అతడు శిక్షార్హుడు కాకూడదు. అట్లయినప్పుడు ప్రభువు కొరకు ప్రాణములనయినా సమర్పించుటకు సిద్ధపడియుండాలి.

దేశ చట్టములు మన మేలుకొరకు, యితరుల మేలు కొరకు యున్నాయి. చట్టములే లేకపోతే యేమి జరుగును? మనందరం భయపడ్తాము, మన జీవితాలు ప్రమాదములో ఉంటాయి.

అన్నిటికంటే పైగా దేవుని దైవిక శాసనములు మన మేలు కొరకు ప్రపంచ మేలు కొరకు ఇయ్యబడ్డాయి. మనము మారుమనస్సు పొంది దుష్టత్వము నుండి వైదొలగాలి యని ప్రభువు కోరుచున్నాడు. ఆయనకు విధేయులై, క్రైస్తవులవలె పవిత్ర మును, నిష్కళంకమునైన జీవితమును జీవించాలి. ఈ దేశ పౌరులందరు దేవుని ఆజ్ఞలకు లోబడి రక్షింపబడియుండలేదు. తమ పాపముల నుండి విముక్తి పొందలేదు, అయితే ఆయన ఆజ్ఞలకు లోబడినవారందరు సత్ పౌరులే.

దేవుని శాసనముల యెడలను మానవుని శాసనముల యెడలను నీ అభిప్రాయ మేమిటి? నీవు వాటిని పాటించుచున్నావా? నీవు దేవుని రాజ్యములోను, నీ దేశము లోను మంచి పౌరుడవా? ఈ రెండూ కలిసే యుంటాయి.

# ౬. దేవుని కృప

## (The Grace of God)

దేవుని కృప వలన మనము రక్షింపబడినవారమని మత శాఖలవారు మనకు తరచు చెప్పుచుయుంటారు. క్రీస్తు సంఘస్థులు దేవుని కృపయందు నమ్మికయుంచరు అని వారి అభిప్రాయము. రక్షణ విషయంలో విధేయత ముఖ్యమని మనము బోధిం చుట వలన వారట్లు భావిస్తారు. అయితే క్రీస్తు సంఘస్థులు దేవుని కృపయందును, మానవుని విశ్వాస విధేయతలయందును నమ్మికయుంచుదురు.

కృపయనగా దయ, కరుణ, క్షమాపణ, ప్రేమ, దాక్షిణ్యము అను మొదలగు భావములు అందున్నవి. దేవుడు లోకమును ఎంతో ప్రేమించి, తన ఏకైక కుమారుని మనకొరకు బలియిచ్చారు (యోహాను 3:16-17). పాపియైన మానవుడు తన్ను తాను రక్షించుకోలేడు (రోమా 3:23). అందువలన ఇక్కడ కృప అవుసరమాయెను. దేవుడు రక్షణ ననుగ్రహించారు. ఆ రక్షణ నిచ్చుటలో ఆయన షరతులు విధించారు. మనవుడు రక్షింపబడగోరితే అతడు కొన్ని షరతులకు లోబడవలసియున్నది. దేవుడు ఎల్లప్పుడు ఇదేవిధముగా పనిచేసారు. అయితే మానవుని నుండి విధేయత కోరుట వలన, రక్షణ విషయములో కృపకు స్థానము లేదా? స్థానము తప్పకయున్నది. ఏలయనగా రక్షణ కొరకు మానవుడేమి చేసినా, దేవుని కృప లేనిదే రక్షింపబడనేరడు.

ఈ సత్యమును విపులీకరించు లేఖనమును ఇప్పుడు గమనించుదాము : “మీరు విశ్వాసము ద్వారా కృపచేతనే రక్షింపబడియున్నారు; ఇది మీ వలన కలిగినది కాదు దేవుని వరమే. అది క్రియల వలన కలిగినది కాదు గనుక ఎవడును అతిశయ పడ వీలులేదు”. (ఎఫెసీ 2:8-9). ఈ లేఖనమును చదివి చాలామంది రక్షించే దేవుని కృపనే గమనిస్తారు. అయితే ఇంకా కొంత ఆలోచించుదాము. ఒక ప్రక్కన రక్షణను

గ్రహించు దేవుని కృపను గూర్చి పౌలు చెప్పుచున్నాడు. అయితే అది విశ్వాస మూలముగా చేయబడిన క్రియల మూలముగా కూడా యని గ్రహింపరు. దేవుని కృప, కనికరము, దయ మన రక్షణకు అవుసరము. అనగా ఆయన కృప వలన మనకు రక్షణనుగ్రహించారు. అయితే మానవుడేమి చేయాలి? దేవుడు తన కృప ద్వారా మానవునికి రక్షణననుగ్రహించినందున మానవులందరు రక్షింపబడిపోదురని దీని భావము కాదు. మానవుడు దేవుని కృపను తిరస్కరింపవచ్చును లేదా అంగీక రింపవచ్చును. ఎట్లు? విశ్వాసము ద్వారా. అది మానవుని భాగము.

అయితే విశ్వాసములో ఏమేమి ఇమిడియున్నవి? విధేయత కావాలి. దేవుడు కావాలని కోరిన వాటిని చేయుటకు మానవునికి సరిపడినంత విశ్వాసమున్న యెడల, అతడు ఆయన కృప ద్వారా రక్షింపబడగలడు. మార్కు 16:16; అపో.కా. 2:38లను పాపియైన మానవుడు చూపవలసిన విధేయతను కోరు అట్టి వచనములను చదువుము. అననీయ సౌలుతో, “నీవు తడవు చేయుట ఎందుకు? లేచి ఆయ నామమును బట్టి ప్రార్థన చేసి, బాప్తిస్మము పొంది నీ పాపములను కడిగివేసికొనుము” అని చెప్పాడు (అపో.కా. 22:16)

రెండవదిగా మానవుడు క్రియల మూలముగా రక్షింపబడడు యని పౌలు చెప్పు చున్నాడు. అతడిక్కడ యేమి చెప్పుచున్నాడు? క్రైస్తవుడగుటకు మానవుడు విధేయత చూపవలసిన ఆజ్ఞలను గూర్చి చెప్పుచున్నాడా? అతడు చెప్పిన సందర్భమును గమనించితే అతడు మోషే ధర్మశాస్త్ర సంబంధమైన క్రియలను గూర్చి చెప్పుచున్నాడని గ్రహించగలవు. ధర్మశాస్త్ర ప్రకారము ప్రతి సంగతి క్రియలమీదనే ఆధారపడి యుండెను. “ధర్మశాస్త్రము మోషే ద్వారా అనుగ్రమింపబడెను; కృపయు సత్యమును యేసుక్రీస్తు ద్వారా కలిగెను” అని యోహాను వ్రాసాడు (యోహాను 1:17). మనము ధర్మశాస్త్ర సంబంధమైన క్రియల మూలముగా రక్షింపబడము గాని యేసుక్రీస్తు ద్వారా దేవుని కృపవలన రక్షింపబడుదుము. ఎప్పుడు? ఆయన రక్షణ షరతులకు లోబడినప్పుడు, ఎఫెసీ 2:10 చదివిన యెడల “మరియు వాటియందు మనము నడుచుకొనవలెనని దేవుడు ముందుగా సిద్ధపరచిన సత్‌క్రియలు చేయుటకై మనము

క్రీస్తు యేసునందు సృష్టింపబడినవారమై ఆయన చేసిన పనియైయున్నాము" అని చదువగలము.

అపొ.పౌలు ఇట్లు చెప్పుచున్నాడు – "మన రక్షకుడైన దేవుని యొక్క దయయు, మానవుల యెడల ఆయనకున్న ప్రేమయు ప్రత్యక్షమైనప్పుడు మనము నీతిననుసరించి చేసిన క్రియల మూలమున గాక తన కనికరము చొప్పుననే పునర్జన్మ సంబంధమైన స్నానము ద్వారాను, పరిశుద్ధాత్మ మనకు నూతన స్వభావము కలుగజేయుట ద్వారాను మనలను రక్షించెను. మనమాయన కృపవలన నీతిమంతులమని తీర్చబడి నిత్యజీవ మును గూర్చిన నిరీక్షణను బట్టి దానికి వారసులగుటకై ఆ పరిశుద్ధాత్మను మన రక్షకుడైన యేసుక్రీస్తు ద్వారా ఆయన మనమీద సమృద్ధిగా కుమ్మరించెను" (తీతు 3:4–7). మనము ఎఫెసీ 2:8–9లో ఏమి చూచితిమో దానినే ఈ లేఖనములు చెప్పుచున్నవి. అదేమంటే, దేవుడు తన కుమారుడైన యేసును అనుగ్రహించారు. మానవుడు రక్షింపబడు నిమిత్తము ఆయనను అనుగ్రహించారు. ఆయన ఆజ్ఞలకు లోబడుట ద్వారా ఆయన కృపవలన మనకు రక్షణనుగ్రహించారు. మనమాయన కృపవలన పునర్జన్మ సంబంధమైన బాప్తిస్మము ద్వారా రక్షింపబడితిమి. అపొ.కా. 2:38 మరియు 3:19 లను చదివితే, "మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున, బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరమును పొందుదురు". "ప్రభువు సముఖమునుండి విశ్రాంతి కాలములు వచ్చునట్లును మీ పాపములు తుడిచివేయబడు నిమిత్తమును మీరు మారుమనస్సు పొంది తిరుగుడి".

ఎవడైనా రక్షింపబడితే అతడు దేవుని కృపవలన రక్షింపబడును. అయితే ప్రభువు ఆజ్ఞలకు విధేయుడు కాకుండా మాత్రము కాదు. ఒకడు యేసుప్రభువునందు విశ్వాసముంచి, ఆయన చెప్పినట్లు చేయవలెను. అతడు తన పాపముల విషయమై మారుమనస్సు పొందవలెను, యేసేక్రీస్తని తన నోటితో ఒప్పుకొనవలెను మరియు రక్షింపబడునట్లు బాప్తిస్మము పొందవలెను (మార్కు 16:16). ప్రతి వ్యక్తి అట్లు చేయవలెనని యేసు చెప్పారు. ఆయన ఆజ్ఞలకు అట్లు మానవుడు లోబడినప్పుడు

ప్రభువు తన కృప చొప్పున వానిని రక్షించును. ఏ వ్యక్తియు తనకు తాను రక్షించుకో లేడు ప్రభువు యొక్క క్షమాపణ షరతులకు లోబడినప్పుడు అతనిని ఆయనే రక్షించును.

అయినను ఒకడు క్రీస్తు సువార్తకు లోబడిన తరువాత, మరణ పర్యంతము నమ్మకముగా జీవించినను అతడు రక్షింపబడితే అతడు దేవుని కృప వలననే రక్షింప బడును. తన రక్షణను సంపాదించుకొనుటకు మానవుడు ఎంత చేసినా సరిపోదు. తన పాప విమోచన క్రయధనమును మానవుడు ఈయలేదు. మానవుడు తాను చేయవలసినదంతా చేసినా, అతడు ఇంకా పాపియే గనుక అతడు రక్షింపబడుటకు దేవుని మీదనే ఆధారపడియున్నాడు!

# 7. విశ్వాసము ద్వారా రక్షణ

## (Salvation by Faith)

విశ్వాసము ద్వారా రక్షణ కలుగునని బైబిలు విశదముగా బోధించుచున్నది. విశ్వాసము వలన పాపియైనవాడు రక్షింపబడును, నీతిమంతుడని తీర్చబడును. "కాగా ధర్మశాస్త్ర సంబంధమైన క్రియలు లేకుండా విశ్వాసము వలననే మనుష్యులు నీతిమంతులుగా తీర్చబడుచున్నారని" అపొ. పౌలు చెప్పాడు (రోమా 3:28). అతడు ఇక్కడ మోషే ధర్మశాస్త్రమును గూర్చి చెప్పుచున్నాడు. "కాగా విశ్వాసము వలన మనము నీతిమంతులముగా తీర్చబడి మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా దేవునితో సమాధానము కలిగియుందము" (రోమా 5:1). గనుక విశ్వాసము ద్వారా రక్షణ కలుగునని మనము కాదనలేము.

విశ్వాసము ద్వారా రక్షణ కలుగునని మనము ఒప్పుకొనినను విశ్వాసము వలన మాత్రమే రక్షణ కలుగునని బోధించరాదు. మనము చదివిన లేఖనములలో 'మాత్రమే' యను పదమును మతశాఖల వారు కల్పించారు. ఎట్లనగా విశ్వాసము ఒక్కటే రక్షించదు. యాకోబు ఇట్లు చెప్పుచున్నాడు : "మనుష్యుడు విశ్వాసమూలమున మాత్రము కాక క్రియల మూలముననూ నీతిమంతుడని యెంచబడును" (యాకోబు 2:24).

ఒకడు విశ్వాసమూలమున మాత్రమే రక్షింపబడని యెడల, విశ్వాసము ద్వారా రక్షణయనుటలో లేఖనములు ఏమి బోధించుచున్నవి? నిజానికి విశ్వాసము అను దానిలో కేవలము మానసిక అంగీకారము మాత్రమేగాక, యేసుక్రీస్తు దేవుని కుమారుడని నమ్ముటమాత్రమే గాక ఇంకా కొంత అందులో ఇమిడియున్నది. విశ్వాసములో దేవుని ఆజ్ఞ చొప్పున నడుచుకొనుట, ప్రభువు చిత్తమును జరిగించుట, ఆయన ఆజ్ఞలను గైకొనుట, ఆయన ఆజ్ఞలకు లోబడుట అన్నీ అందులోయున్నాయి. అందులో

నుండి దేవుని కృపను తొలగించలేము. మనము విశ్వాసము ద్వారా ఆయనకు విధేయత చూపునప్పుడు ఆయన కృప వలన మనకు రక్షణ ప్రసాదించును. రక్షింపబడుటకు ప్రభువు కోరినవన్నీ మనము చేసిన తరువాత కూడా మన రక్షణ విశ్వాసమూలముగా దేవుని కృప వలననే సాధ్యమగును.

అదేలాగు జరుగునో ఒకసారి ఆలోచింతము : “దేవుడు లోకమునెంతో ప్రేమించెను, కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నిత్యజీవము పొందునట్లు ఆయననుగ్రహించెను” అని యున్న యోహాను 3:16ను ఉదాహరణకు చూడుము. ఆయనయందు విశ్వాసముంచు ప్రతివాడును అని వాక్యము చెప్పుచున్నది గదా అని కొందరడుగుదురు. అవును నిజమే గాని విశ్వాసము ఒక్కటి మాత్రమేయని అక్కడ చెప్పబడలేదు. నీవు యేసు ప్రభువునందు విశ్వాసముంచుచున్నావా? అవునని నీవు జవాబీయవచ్చును. అట్లయితే ఆయన చెప్పినట్లు చేయునంతగా ఆయనయందు విశ్వాసముంచుచున్నావా? అట్లయినప్పుడు ఆయనకు లోబడుము. ఆయన ఆజ్ఞలకు లోబడునంతగా ఆయన యందు నీవు విశ్వాసముంచని యెడల, నీవు నిజముగా ఆయనయందు విశ్వాసముంచ లేదు.

“కుమారునియందు విశ్వాసముంచువాడే నిత్యజీవము కలవాడు; కుమారునికి విధేయుడు కానివాడు జీవము చూడడుగాని దేవుని ఉగ్రత వాని మీద నిలిచియుండును” అని యోహాను 3:36 చెప్పుచున్నది. మొదటిగా ‘విశ్వాసము మాత్రము ఉంచినవాడే’ యని అక్కడ చెప్పబడలేదు. తదుపరి కుమారునికి విధేయుడు కాని వానికి యేమి సంభవించునో గమనించుము. ఇంకొకమాటలో కుమారునియందు విశ్వాసముంచి, విధేయుడైనవాడు జీవములో ప్రవేశించును.

రోమీయులకు వ్రాయుచు పౌలు “యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని దేవుడు మృతులలోనుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించిన యెడల నీవు రక్షింపబడుదువు” అని రోమా 10:9లో చెప్పాడు. ఇక్కడ విశ్వాసము, ఒప్పుకోలు రెండును రక్షణకుఅవసరమని చెప్పుచున్నాడు. అపొ.కా. 8:36–39లో యున్న ఒక ఉదాహరణను గమనించుము. అక్కడ ఫిలిప్పు ఇతియోపీయా దేశస్థుడైన ఆర్థిక మంత్రికి సువార్త చెప్పుచున్నాడు. “వారు త్రోవలో వెళ్లుచుండగా నీళ్లున్న యొక

చోటికి వచ్చినప్పుడు నపుంసకుడు – ఇదిగో నీళ్లు, నాకు బాప్తిస్మమిచ్చుటకు ఆటంక మేమని అడిగి రథము నిలుపుమని ఆజ్ఞాపించెను. ఫిలిప్పు నీ పూర్ణ హృదయముతో విశ్వసించిన యెడల పొందవచ్చునని చెప్పెను. అతడు యేసుక్రీస్తు దేవుని కుమారుడని విశ్వసించుచున్నానని యుత్తరమిచ్చెను. ఫిలిప్పు నపుంసకుడు ఇద్దరును నీళ్లలోనికి దిగిరి. అంతట ఫిలిప్పు అతనికి బాప్తిస్మమిచ్చెను". ఇథియోపీయా ఆర్థిక మంత్రి యేమి చేసాడు? అతడు యేసుక్రీస్తునందు పూర్ణ హృదయముతో విశ్వసించి, ఆయనను ఒప్పుకొన్నాడు. అతని విశ్వాసాన్ని చూపుచు దానికి విధేయుడయ్యాడు. గనుక అతడు రక్షింపబడ్డాడు.

రక్షణ పొందుటకు నేనేమి చేయవలెను? అని ఫిలిప్పయి చెరసాల అధిపతి అడుగగా పౌలు సీలాలు "ప్రభువైన యేసునందు విశ్వాసముంచుము; అప్పుడు నీవును నీయింటి వారును రక్షణ పొందుదురని" చెప్పారు (అపొ.కా. 16:31). అనేకులు అక్కడితోనే ఆగిపోవుదురు. అది పొరబాటు. ఈ చెరసాల అధిపతి యెవరు? ఒక అవిశ్వాసి. అతడును అతని యింటివారును విశ్వాసులగునట్లు పౌలు, సీలలు వారికి వాక్యమును బోధించిరి. వారు విశ్వసించిన తరువాత అతడు వారి గాయములు కడిగెను, మారుమనస్సు కనుబరచెను. తరువాత రాత్రి ఆ క్షణమందే బాప్తిస్మము పొందెను, అతడు అతని వారందరును బాప్తిస్మము పొందిరి (అపొ.కా. 16:31–34).

ప్రత్యేకమైన ఆజ్ఞలను గూర్చిన లేఖనములన్నియు జ్ఞాపకముంచుకొనుము. ఉదా: "నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును, నమ్మనివానికి శిక్ష విధింప బడునని" యేసుక్రీస్తు చెప్పారు (మార్కు 16:16) "మీరు మారుమనస్సు పొంది మీలో ప్రతివాడును పాపక్షమాపణ నిమిత్తము యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి. అప్పుడు మీరు పరిశుద్ధాత్మయను వరమును పొందుదురు" అని పేతురు చెప్పాడు. (అపొ.కా. 2:38). మీరు విశ్వాసముంచినంత మాత్రముననే రక్షింపబడు దురని ఒకచోట ప్రభువు చెప్పి, మరొక చోట కొన్ని ప్రత్యేక ఆజ్ఞలకు లోబడవలెనని ఆయన చెప్పుదురా? కానేకాదు. ఒకడు నిజముగా ప్రభువునందు విశ్వాసము గలవాడైతే, మిగతా ఆజ్ఞలకు అతడు లోబడును.

చివరిగా, నీకున్న విశ్వాసము యెట్టిది? నేను చెప్పు మాటల ప్రకారము మీరు చేయక, ప్రభువా ప్రభువా అని నన్ను పిలుచుట యెందుకు? అని అడిగిన ప్రభువు మాటలను జ్ఞాపకముంచుకొనుము (లూకా 6:46). విశ్వాసము ఒక్కటే చాలుననే సిద్ధాంతమును నీవు ఇంకా పట్టుకొనియున్న యెడల ఆ ప్రశ్నను ప్రభువు నిన్నే అడుగుచున్నారు. లేఖనములోని వచనములను వేరు చేయవద్దు. రక్షణ విషయమై ఆయన చెప్పినవన్నీ చేస్తే నీకు మేలు. ప్రభువునందు విశ్వాసముంచుము, ఆయన చెప్పినట్లు చేస్తే నీవు రక్షింపబడుదువు!

# 8. క్షమాపణ
## (Forgiveness)

క్షమాపణ అనునది చాల గొప్ప పదము. మనకు దానికంటే అవసరమైనది ఏమీ లేదు. క్షమాపణ లేకుండా మనం ఎట్లు జీవించగలము? పాపము నుండి మనకు క్షమాపణ అవుసరము. దేవుని ఆజ్ఞను అతిక్రమించుట వలన మనకు పాపము కలుగును (1 యోహాను 3:4). పాపము మోసకరమైనది గనుక అనేకులు దానినిగూర్చి యెరిగిన వారు కాదు (హెబ్రీ 3:13). ఒక వ్యక్తికి తెలియకుండానే అది అతని జీవితములో ప్రవేశించును. క్రమక్రమముగా అది అతని జీవితంలో ప్రవేశించి అక్రమ క్రియలను చేయుటకు ప్రోత్సహించును. పాపము క్రమముగా పెరుగును. ఒక అబద్ధము మరియొక అబద్దానికి నడుపును. పాపము ఒకనిలో క్రమముగా పెరిగి చివరకు అతని నాశనము చేయును. ఇందులో "ఏ భేదమును లేదు; అందరును పాపము చేసి దేవుడనుగ్రహించు మహిమను పొందలేకపోవుచున్నారు" (రోమా 3:23). చివరకు పాపము వలన వచ్చు జీతము మరణము (రోమా 6:23).

పాపమును జయించే మార్గము ఒకే ఒక్కటి యున్నది. ఆ మార్గము యేసుక్రీస్తే. (యోహాను 14:6). పాపమును పరిహరించుటకు ఆయన దేవునిచే పంపబడ్డారు (యోహాను 3:16). అందువలననే క్రీస్తు లోకములోనున్న పాపులందరి కొరకు మరణించారు (రోమా 5:8). గనుక పాపక్షమాపణ షరతులను విధించే అధికారము యేసుక్రీస్తుకు మాత్రమే కలదు. మానవుడు పాపి. తన్ను తాను రక్షించుకొనలేడు, షరతులను విధించే హక్కులేనివాడు. గనుక క్షమాపణ షరతులకు లోబడి, రక్షణ పొందుటకతనికి కలిగిన అవకాశము కొరకు అతడు ప్రభువుకు కృతజ్ఞత చెల్లించాలి.

## క్షమాపణ షరతులు

పాపము నుండి విమోచన పొందే షరతులు లేఖనములలో వివరించబడినవి. లోబడవలసిన ఆజ్ఞలు వివరించబడినవి. లోబడి రక్షింపబడినవారి ఉదాహరణలు లేఖనములలో మనకీయబడినవి. ఆయాజ్ఞలు గమనించుము:

క్రీస్తును గూర్చి విని, విశ్వసించుము (మత్తయి 17:5)

నీ పాపముల విషయమై మారుమనస్సు పొందుము (లూకా 13:3)

నీ విశ్వాసమును నోటితో ఒప్పుకొనుము (మత్తయి 10:32)

పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందుము (మార్కు 16:16)

ఉదాహరణల కొరకు అపొస్తలుల కార్యముల గ్రంథము చదువుము. దానిలో 2,8,9,16 అధ్యాయములను చదువుము. క్రీస్తే రక్షకుడు గాని ఏ మానవుడు, యాజకుడు, బోధకుడు కాదు. నీ పాపములకు క్షమాపణ కావాలంటే యేసు ఏమి చేయమని నిన్నడిగారో వాటిని చేయవలెను. లేనియెడల నీవు నశించెదవు (మత్తయి 7:21-23; 12:48).

### క్షమాపణలోయున్న అందము మూడు విధములుగాయున్నది

1. మనము ప్రభువు మాటలకు లోబడినప్పుడు మన పాపములు క్షమించబడ్డాయి. మన పాపములను ఆయన దూరముగా విసరివేసినట్లు తలంచుదుము. లేవీకాండములో ప్రధాన యాజకుడైన అహరోనును, రెండు మేకలను గూర్చియు చదువుము. ఒక మేకను అతడు ఇశ్రాయేలీయుల పాప పరిహారముకై బలియిస్తాడు. రెండవదానిని దూరమున అడవికి పోయి అక్కడ విడిచిపెడతాడు. దానిని 'అజాజేలు' విడిచిపెట్టే మేక అందురు. సూచన ప్రాయముగా ఇశ్రాయేలీయుల పాపములన్నిటిని దానిపై మోపి, అరణ్యములో విడిచిపెట్టుట జరుగును (లేవీ 16:5-10). మనము ప్రభువు యొక్క ఆజ్ఞలకు లోబడుట ద్వారా మన పాపములు క్షమించబడ్డాయి. అవి దూరముగా పంపివేయబడ్డాయి. నీ పాపములు క్షమించబడ గోరుచున్నావా?

2. యేసుక్రీస్తు మన పాపముల భారమును తీసివేసారు గనుక మన పాపములు క్షమించబడ్డాయి. “మనము పాపముల విషయమై చనిపోయి, నీతి విషయమై జీవించు నట్లు ఆయన తానే తన శరీరమందు మన పాపములను మ్రానుమీద మోసికొనెను. ఆయన పొందిన గాయములచేత మీరు స్వస్థతనొందిరి” యని పేతురు వ్రాసాడు (1 పేతురు 2:24). మనం ఏదైనా మోయలేని బరువును మోయవలసి వస్తే ఎవరైనా వచ్చి ఆ బరువును మనపైనుండి దించితానే దానిని మోస్తే ఎంత ఆశ్చర్యము! ఎంత ఆనందము! మనము మోసే పాపభారము చాలా భరింపరానిది, దాని వలన బాధ, దుఃఖము కలుగును. ఈ భారమును యేసుప్రభువు వారి మీద నుండి తొలగించ గలరని కొందరికి తెలియదు. అందుకే మీరు నా యొద్దకు రండి. మీ భారములు తేలిక చేయబడునని ఆయన ఆహ్వానించుచున్నారు (మత్తయి 11:28-30).

3. పాపక్షమాపణ ద్వారా మన పాపఋణములు తీర్చివేయబడ్డాయి. “మా రుణస్తులను మేము క్షమించియున్న ప్రకారము మా రుణములను క్షమించుమని” మనము దేవునికి ప్రార్థించాలని ఆయన నేర్పించారు (మత్తయి 6:12). తరువాత మత్తయి 18:27-32లో అనేక రుణములను కలిగియున్న సేవకుని కథనమున్నది. అతడు తన యజమాని యొక్క దయకొరకు ప్రార్థిస్తాడు. అతని యజమాని అతని రుణమును క్షమిస్తాడు. అయితే ఈ దాసునికి స్వల్ప మాత్రము సొమ్ము అచ్చియున్న వాని యొద్దకు పోయి అతడు వానిని బలవంతము చేస్తాడు. అతడు ఆ రుణమును తీర్చలేనప్పుడు వానిని చెరసాలలో వేయిస్తాడు. అయితే అతని యజమాని ఈ సంగతి వినినప్పుడు అతని పిలిపించి అతడట్లు ఎందుకు చేసాడో ప్రశ్నిస్తాడు. వానిని చెరసాలలో వేయిస్తాడు. అతని దుష్టప్రవర్తనను బట్టి శిక్ష విధిస్తాడు. మన పాపరుణములన్నిటిని యేసుక్రీస్తు కొట్టివేసారు. మనలను రుణభారమునుండి విడుదల చేసారు. అది ఆశ్చర్యము కాదా? అట్లే మన పొరుగు వారి యెడల మనము దయగలిగి యుండాలి.

4. దేవుని యొక్క కృప వలననే గాని మానవుని గొప్పతనము వలన మనకు క్షమాపణ కలుగలేదు. అంటే మనకు మనం రక్షించుకొనే శక్తి లేదని దీని యర్థము.

రక్షణ సంపాదించుకొనడానికి మనము ఏవిధమైన పుణ్యకార్యములు చేయలేము. దేవుడు కోరినవన్నీ మనము చేసినను, దేవుని కృప లేనిదే రక్షింపబడలేము. "మీరు విశ్వాసము ద్వారా కృపచేతనే రక్షింపబడియున్నారు; ఇది మీ వలన కలిగినది కాదు, దేవుని వరమే" (ఎఫెసీ 2:8-9). "మరియు నీతిమంతుడే రక్షింపబడుట దుర్లభమైతే భక్తిహీనుడును పాపియు ఎక్కడ నిలుతురు?" అని పేతురు ప్రశ్నించాడు (1 పేతురు 4:18). దేవుని ఎరుగనివారికిని సువార్తకు లోబడనివారికిని ప్రతిదండన చేయుటకు ప్రభువు మరల వచ్చుచున్నారు (1 థెస్స. 7:9). దేవుని యొక్క కృప కొరకు దయకొరకు ఆయనకు స్తోత్రములు. రక్షింపబడుటకు అర్హత లేకపోయినను, రక్షింపబడుటకు మనమెంత చేసినా అది పనికిరానిదవుట చేతను ఆయన తన కృప వలన మనలకు రక్షించుచున్నారు. ఆయన కృపవలననే రక్షింపబడి నిత్యజీవ నిరీక్షణను కలిగి యున్నాము.

5. చివరిగా క్షమాపణ కలిగియున్నామనగా మనము పాపములనుండి శుద్ధి చేయబడ్డాము, కడుగబడ్డాము. నూతన సృష్టిగా చేయబడ్డాము. ప్రభువునకు విధేయత చూపుటలో పాపముల విషయమై మృతినొందితిమి, బాప్తిస్మపు నీటి సమాధిలో పాతిపెట్టబడితిమి, నూతన జీవితము జీవించునట్లు దానినుండి తిరిగి లేచితిమి (రోమా 6:3-6). సౌలు లేచి బాప్తిస్మము పొంది తన పాపములు కడిగివేసుకొనుమని చెప్పబడ్డాడు (అపొ.కా. 22:16). మనము క్రొత్తగా జన్మించాలని, నూతన సృష్టి కావాలని క్రీస్తు చెప్పారు (యోహాను 3:3-5), అట్లు మన పాపములు క్షమించ బడినప్పుడు, పాతవి గతిస్తాయి. ఇదిగో సమస్తమును నూతనమవుతాయి (2 కొరింథీ 5:17). క్షమాపణ పొంది మన జీవితాలను క్రొత్తగా ప్రారంభించుకొనుట చాలా ఆశ్చర్యము కాదా?

నీ పాపముల క్షమాపణను పొందియున్నావా? మేము చాలా మంచివారం, మాకు ఏమీ అక్కరలేదు, యేమీ చేయనక్కరలేదని కొందరు భావిస్తారు. మరికొంత మంది తాము చేసిన పాపములను దేవుడు కూడా క్షమించడని తలస్తారు. ఈ రెండు తలంపులు తప్పే. నీ పాపములు క్షమించబడాలని కోరుచున్న యెడల దానిని

నీవు పొందవచ్చును. ఎట్లు? యేసు ప్రభువునందు విశ్వాసముంచి, నీ పాపముల విషయమై మారుమనస్సు పొంది, యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందితే చాలు. నీవు క్షమించబడుదువు. సరిగదా నీవు క్రీస్తు సంఘముతో చేర్చబడతావు. ఆయనకు లోబడి చూడు. ఆయన అనుగ్రహించు క్షమాపణను అనుభవించు, ఆయన నీకు నూతన జీవితం ప్రసాదిస్తారు!!

# 9. పాపముల క్షమాపణ

## (Forgiveness of Sins)

మానవుడు పాపి (రోమా 3:23). అతడు దేవునిని, నిరీక్షణను లేనివాడు. అట్టి స్థితిలోనే అతడు మరణిస్తే అతడు నిత్య నాశనమవుతాడు. యిది భయంకరం, గాని నిజం. మానవుడు పాపి గనుక తన పాపములను గూర్చి జ్ఞప్తి కలిగియున్నాడు. వాటి యొక్క పరిహారమార్గాన్ని అతడు వెదుకుచున్నాడు, క్షమాపణ కొరకు వెదకుచుయున్నాడు. ఈ సమస్య సార్వజనికము. అయినను ప్రజలు దానిని రకరకాలుగా పరిష్కరింప ప్రయత్నించుదురు. కొందరు జంతు బలులనర్పింతురు, మరి కొందరు తమ్మును తామే శిక్షించుకొందురు. ఇంకా కొందరు పుణ్యక్యాములు చేసి పునీతులమవుదుమనుకొందురు. కొందరు పర్వతాలకు పోయి అక్కడ తపస్సు చేసి దాన్ని సాధించెదమనుకొందురు.

క్రీస్తునందు విశ్వాసముంచు కొందరు విశ్వాసము ఒక్కటే చాలుననుకొందురు, లేదా ప్రార్థన జీవితం ద్వారా విముక్తి పొందుదుమనుకొందురు. మరికొందరు మానవ కల్పిత సిద్ధాంతములను పాటింతురు. గాని ఇట్టి వివిధ నమ్మకములు, సిద్ధాంతములు, ఆచారాలు, సత్యసుదూరము గనుక పాపవిముక్తినొసకనేరవు.

మనలో ఎవరును నశింపవలెనని ఆయన యిచ్ఛయింపక, అందరు రక్షింపబడవలెనని కోరుచు ఆయన తన ఏకైక కుమారుని మనకొరకు అర్పించారు (యోహాను 3:16-17; రోమా 5:8). యేసుక్రీస్తు కూడ తన్ను తాను మనకొరకు మరణించుటకు అర్పించుకొన్నారు. గనుక రక్షణ షరతులను విధించే అధికారము ఆయనకే యున్నది. రక్షింపబడుటకు ఆయన మనకు విధించిన షరతులేమిటి? అవేవనగా :

1. యేసుక్రీస్తు దేవుని కుమారుడని విశ్వసింపవలెను. “కాగా మీ పాపములలోనే యుండి మీరు చనిపోవుదురని మీతో చెప్పితిని. నేను ఆయననని మీరు విశ్వసింపని

యెడల మీరు మీ పాపములలోనే యుండి చనిపోవుదురని” యేసు చెప్పెను (యోహాను 8:24).

2. పాపముల విషయమై మారుమనస్సు పొందవలెను. “మీరు మారుమనస్సు పొందని యెడల మీరందరును అలాగే నశింతురు” (లూకా 13:3)

3. యేసు దేవుని కుమారుడని ఒప్పుకొనవలెను. “మనుష్యుల యెదుట నన్ను ఒప్పుకొనువాడెవడో పరలోకమందున్న నా తండ్రి యెదుట నేనును వానిని ఒప్పుకొందును. మనుష్యుల యెదుట ఎవడు నన్ను ఎరుగననునో వానిని పరలోక మందున్న నా తండ్రి యెదుట నేనును వానిని ఎరుగనందును” (మత్తయి 10:32,33).

4. చివరిగా అతడు బాప్తిస్మమను ఆజ్ఞకు లోబడవలెను. “నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును, నమ్మని వానికి శిక్ష విధించబడును” (మార్కు 16:16). పేతురు “మీరు మారుమనస్సు పొంది మీలో ప్రతివాడును పాపక్షమాపణ నిమిత్తము యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు పరిశుద్ధాత్మ యను వరమును మీరు పొందుదురు” అని చెప్పెను (అపొ.కా. 2:38).

మనమీ ఆజ్ఞలకు లోబడినప్పుడు రక్షణ మనది అవునని ప్రభువు తన వాక్యములో తెలియజేసారు. ఆ యాజ్ఞలకు లోబడే వరకు రక్షణ పొందలేము. అట్లు ఆయన బోధకు లోబడుట ద్వారా మన పాపములకు క్షమాపణ లభించును. ప్రభువు మనలను రక్షించును. గనుక మన గతపాపముల నుండి క్షమించబడినవారమవుదుము.

పాపము నాశనము చేయును. అది బాధించును, శ్రమపెట్టును, అంతిమంగా నశింపజేయును. అయితే మన పాపములు క్షమించబడి, తుడిచివేయబడి, ఎత్తివేయ బడుట ఆశ్చర్యము కాదా? మనకొక రక్షకుడున్నాడు. ఆయన పేరు యేసుక్రీస్తు. మనమాయన వేపు చూచిన యెడల ఆయన నీ యొక్కయు నా యొక్కయు రక్షకుడు!

నీ పాపములు క్షమించబడెనా? లేని యెడల నీవు నశించుదువు. సరిగదా నిత్యము నాశనమునకు పాలగుదువు. నీవు యేసువైపు తిరుగుము. ఆయనే నిన్ను రక్షించును. ప్రేమతో కూడిన విధేయతతో నీవాయన యొద్దకు మరలిన యెడల ఆయన నిన్ను రక్షించి తన బిడ్డగా చేసికొనును. అప్పుడు పాపముల నుండి విమోచన కలిగి, ఆత్మలో శాంతి కలిగి, నిత్య గృహమునకు ఆయనను వెంబడించుము!

## 10. పక్షపాతి కాడు

### (No Respector of Persons)

అనేక సమస్యలతో సతమతమవుచున్న లోకములో మనము నివసించుచున్నాము. మానవుడు సాటి మానవునితో సఖ్యముగా జీవించలేక పోవుచున్నందున ఈ సమస్య లలో అనేకము సంభవించుచున్నవి. పౌరసత్వము, జాతి, వర్ణము, మతము, భాష మొదలగు వాటివలన మానవ జాతి విభజింపబడియున్నది. ఈ అడ్డంకులను తొలగిం చుట మాని అతడు వాటినే పైకెత్తుచున్నాడు. అందువలన అపనమ్మకము, ద్వేషము, పోటీ తత్వము ప్రబలుచున్నవి.

విచారం యేమంటే మానవుడు అట్లు విభజింపబడ పనిలేదు. "యావద్భూమి మీద కాపురముండుటకు ఆయన యొకని నుండి ప్రతిజాతి మనుష్యులను దేవుడు సృష్టించెనని" అపో. పౌలు చెప్పాడు (అపో.కా. 17:26). నీకు, నాకు, లోకానికి దీని యర్థమేమిటి? అంటే మిగతా వారికంటే మనం ఏ మంత శ్రేష్టులముకాదు, మనకంటే ఎవరు శ్రేష్టులుకారని దీని భావము. ఏ జాతివారైనా, దేశస్థులైనా, భౌతికంగా మానవులందరు ఒక్కటే. గనుక మనందరము సమానులమే, వర్ణమువలన, భాష, సాంఘిక స్థాయి, మొదలగు వెయ్యి అట్టి సంగతుల వలన ఏ మానవుడు మిగిలిన వారికంటే ఘనుడు కాదు.

"దేవుడు పక్షపాతి కాడని నిజముగా గ్రహించియున్నాను. ప్రతి జనములోను ఆయనకు భయపడి నీతిగా నడుచుకొను వానిని ఆయన అంగీకరించును" అని అపొస్తలుడైన పేతురు ప్రకటించాడు. (అపో.కా. 10:34-35). పరిశుద్ధాత్మావేశము వలన పేతురు ఈ మాటలు పలికాడు. మానవుని యెడల దేవునికున్న భావమును యిది తెలియజేయుచున్నది. నిజానికి ఈ అంశాన్ని ధ్యానించిన యెడల మానవులను విడదీసిన వాడు దేవుడు కాదు గాని మానవుడే ఆ పని చేసాడు. అంతేకాదు భేదము లను కలహములను రేపువాడు మానవుడే.

"దేవుడు లోకమునెంతో ప్రేమించెను. ఆయన తన అద్వితీయ కుమారుని అనుగ్రహించెను" అని బైబిలు చెప్పుచున్నది (యోహాను 3:16). సువార్త శక్తిని గూర్చి దాని యెడల తన బాధ్యతను గూర్చి అపో. పౌలు ఇట్లు చెప్పాడు. "గ్రీసు దేశస్థులకును, గ్రీసు దేశస్థులు కానివారికిని, జ్ఞానులకును మూఢులకును నేను ఋణస్తుడను. కాగా నావలనైనంత మట్టుకు రోమాలోని మీకును సువార్త ప్రకటించుటకు సిద్ధముగా యున్నాను. సువార్తను గూర్చి నేను సిగ్గుపడువాడను కాను. ఏలయనగా నమ్ము ప్రతివానికి, మొదట యూదునికి గ్రీసు దేశస్థునికి కూడ రక్షణ కలుగజేయుటకు అది దేవుని శక్తియైయున్నది. ఎందుకనిన నీతిమంతుడు విశ్వాస మూలముగా జీవించునని వ్రాయబడిన ప్రకారము విశ్వాసమూలముగా అంతకంతకు విశ్వాసము కలుగునట్లు దేవుని నీతి దానియందు బయలుపరచబడి యున్నది" (రోమా 1:14-17). తదుపరి సువార్తకు లోబడిన వారిని గూర్చి చెబుతూ, "యేసు క్రీస్తునందు మీరందరు విశ్వాసము వలన దేవుని కుమారులైయున్నారు. క్రీస్తు యేసులోనికి బాప్తిస్మము పొందిన మీరందరు క్రీస్తును ధరించుకొనియున్నారు. ఇందులో యూదుడని గ్రీసు దేశస్థుడని లేదు, పురుషుడని, స్త్రీ అని లేదు. యేసుక్రీస్తునందు మీరందరు ఏకముగా ఉన్నారు" అని పౌలు చెప్పాడు (గలతీ 3:26-28). గనుక క్రైస్తవులు వర్ణభేదమును పాటించరు. వారియొక్క జాతీయత వలన ఎవరినీ వారు వేరు చేయరు. వారు ఒకరిపై నొకరు హెచ్చించుకొనరు సరిగదా వారు ఒకనినొకరును, మరియు అందరినీ ప్రేమింతురు. వారందరు క్రీస్తులో ఏకమై యున్నారు. అందరి క్షేమము నిమిత్తము వారు కలిసి పనిచేయుదురు.

పవిత్రమైన క్రొత్త నిబంధన క్రైస్తవ్యము వర్ణభేదమును తిరస్కరించును, జాతి భేదమును తిరస్కరించును. అది మానవుని యొక్క ఆత్మ గౌరవమును పునరుద్ధరించును. మానవులందరు ఒకదాని కొరకు పనిచేయుటకు, జీవించుటకు, చనిపోవుటకు సహాయము చేయును. మానవ జాతిని అది హెచ్చించును మరియు ఏ దేశమునైన అది మంచికొరకు మార్చును.

ఈ సంగతిని నీకు నీవే పరిశోధించగోర్తాను. దేవుడు పక్షపాతికాడని గుర్తుంచుకొనుము. గనుక మానవులెందుకు పక్షపాతులవ్వాలి? ఒకరితో ఒకరు జీవించడానికి, ఒకరినొకరు గౌరవించుకోడానికి, కలసి ఆరాధించడానికి నేర్చుకొందము. అది మనం సాధించినప్పుడు లోకము మంచి కొరకు మారిందని చెప్పుకొనవచ్చును.

# 11. నేడు మనకవుసరమైయున్న ప్రేమ

## (The Love that we need today)

ఈ రోజులలో ప్రేమను గూర్చి మనం ఎక్కువ వినుచున్నాము. మన సహోదరులను ప్రేమించాలని మనకు చెప్పబడియున్నది. ఒకరినొకరు ద్వేషించుటకంటే ఒకరినొకరు ప్రేమించుట మంచిది. యిది శ్రేష్ఠము! అయితే ప్రేమను గూర్చి బోధించువారు, తమను వ్యతిరేకించువారితో కొట్లాటకు దిగుతారు. ప్రేమను గూర్చి ఎంత చెప్పుకొనుచున్నా, నిజానికి అది అంత తక్కువ ప్రదర్శించబడుచున్నది.

ప్రేమను గూర్చి బోధించేవారిలో చాలామంది శారీరక ప్రేమను గూర్చియే ఆలోచిస్తారు. శారీరక సంబంధమైన కోరికలతో వారి మనస్సులు నిండియుంటాయి. గనుక నేటి ప్రపంచ సమస్యలకు ఇవ్విధమైన ప్రేమ జవాబుగా యుండునని భావిస్తారు. అయితే అది సత్యము కాదు. శారీరక ప్రేమ సమస్యలను సృష్టిస్తుంది. అది పరిష్కరించదు. అపొస్తలుడైన యోహాను ఇట్లు చెప్పాడు: “ఈ లోకమునైనను లోకములో ఉన్నవాటి నైనను ప్రేమింపకుడి. ఎవడైనను లోకమును ప్రేమించిన యెడల తండ్రి ప్రేమ వానిలో ఉండదు. లోకములో ఉన్నదంతయు అనగా శరీరాశయు, నేత్రాశయు, జీవపుడంబమును తండ్రి వలన పుట్టినవి కావు. అవి లోక సంబంధమైనవే. లోకమును దాని ఆశయు గతించిపోవుచున్నవి గాని, దేవుని చిత్తమును జరిగించువాడు నిరంతరము నిలుచును” (1 యోహాను 2:15-17).

**ప్రేమ యొక్క దేవుని నిర్వచనము :**

ప్రేమ అనగా యేమిటి? అది ఆప్యాయత, ఆకర్షణ, స్నేహం, ఇంకొక వ్యక్తిని గూర్చిన చింతన. సరియైన వాతావరణములో అది భౌతికము కావచ్చును అయితే

ప్రస్తుతము సహోదర ప్రేమను గూర్చి ఆలోచింతము. ఉండొరుల యెడల మనం ఇట్టి ప్రేమను కలిగియుండాలి. మన క్రియలన్నిటికి, సంబంధాలన్నిటికి ప్రేమ ఆధారమై యుండాలి. ప్రేమ యొక్క శ్రేష్ఠమైన నిర్వచనము కొరకు 1 కొరింథీ 13వ అధ్యాయము చదువుము. ప్రేమ యేమిటో, యేమిచేయునో, ఏమేమి చేయదో అక్కడ పౌలు తెలియజేసాడు.

"ప్రేమ దీర్ఘకాలము సహించును, దయచూపించును, ప్రేమ మత్సరపడదు, ప్రేమ డంబముగా ప్రవర్తింపదు. అది ఉప్పొంగదు. అమర్యాదగా నడువదు, స్వప్రయో జనమును విచారించుకొనదు, త్వరగా కోపపడదు, అపకారమును మనస్సులో ఉంచుకొనదు. దుర్నీతి విషయమై సంతోషపడక సత్యమునందు సంతోషించును. అన్నిటిని తాళుకొనును, అన్నిటిని నమ్మును, అన్నిటిని నిరీక్షించును, అన్నిటిని ఓర్చును, ప్రేమ శాశ్వతకాలముండును, ప్రవచనములైనను నిరర్ధకములగును, భాషలైనను నిలిచిపోవును, జ్ఞానమైనను నిరర్ధకమగును" (1 కొరింథీ 13:4-8).

ఎక్కువ మొత్తములో ఈ లోకానికి ఇటువంటి ప్రేమ అవుసరము. ఆ ప్రేమ పవిత్రమైనది, యదార్ధమైనది, నిష్కల్మషమైనది. అది స్త్రీ పురుషుల సంబంధముతో ఆగిపోకూడదు లేక తన స్వంత కుటుంబముతో పరిమితి చేయకూడదు. గాని అది బంధువులను, ప్రియులను, పొరుగువారిని స్వదేశమును, ఈలోకమును, ప్రేమించు నట్టిదై యుండవలెను. మన శత్రువులను సయితము మనము ప్రేమించాలని యేసు చెప్పాడు. "నేను మీతో చెప్పునదేమనగా మీరు పరలోకమందున్న మీ తండ్రికి కుమారులగునట్లు మీ శత్రువులను ప్రేమించుడి, మిమ్మును హింసించు వారి కొరకు ప్రార్థించుడి" (మత్తయి 5:44)

ప్రేమను బట్టి సత్యము విషయములో మనము రాజీపడకూడదు లేదా మన చుట్టుయున్న వారి విషయంలో కళ్లు మూసుకొనకూడదు. అయితే మనము ఓరిమి కలిగి యుండునట్లు ప్రేమ మనకు సహాయముచేయును. గ్రహించుకొనుటకు, క్షమించుటకు ప్రేమ సహాయము చేయును. మన సహోదరుని యొద్దకు వెళ్లుటకు అవి మనలను ప్రోత్సహించును. అతడు మన యొద్దకు రాకముందే ప్రేమ అతనివైపు

నడిపించును. ఈ లోకానికి అవుసరమైన ప్రేమ ఇదియే. ఈ లోకాన్ని మంచికి నడిపించునట్టి ప్రేమ అది. ప్రేమ శక్తికి సూచనగాని బలహీనతకు కాదు.

ఇక్కడ మనం ఆలోచించుచున్న ప్రేమ దేవునిలోను, యేసుక్రీస్తులోను స్థాపితమై యున్నది. యేసుక్రీస్తు ఆయన కుమారుడు. తత్ఫలితముగా మనమాయనయందు విశ్వాసముంచి ఆయనకు విధేయత కలిగియుందుము. మనమాయన యెడల కలిగి యున్న ప్రేమ మన పొరుగువారిని, నిజానికి ఈ లోకమంతటినీ ప్రేమించుటకు సహాయపడును (మత్తయి 22:36-39). మనమాయనను ప్రేమించుచున్నందున యితరులను, ఒండొరులను ప్రేమింతుము!

# 12. సత్యమును ప్రేమించుము

## (Love the Truth)

కొందరికి సత్యమును సునాయాసముగా బోధింపవచ్చును. దేవుని చిత్తమును గ్రహించుకొనుటలో వారికేమియు కష్టముండదు. దానిని బోధించగానే వారంగీకరింతురు. సాకులు చెప్పరు, వాదించరు, దానిని తప్పించుటకు ప్రయత్నించరు. అది విశదముగా యున్నది, సూక్ష్మముగాయున్నది, అందరు చూడగలరు. అందువలన వారు దానికి లోబడుటకు సిద్ధముగా యుందురు. అయితే అంత సులువుగా వారు ఎందుకు స్పందిస్తారు? వారు యధార్థవంతులుకారా? వారికి వేరే ఆశలు లేవా? అట్లు కాదు గాని వారు సత్యమును ప్రేమించేవారు. గనుక వారు భిన్నమైనవారు.

సత్యమును వెదకుచున్న వారిని కలసికొనుట ఎంత సంతోషమో? దానిని విశదీకరించగానే వారు దానినంగీకరింతురు. అయితే అందరికీ అట్టి కోరిక ఎందుకుండదు? అందరు సత్యమును ఎందుకు ప్రేమించరు? ఆర్థిక శాస్త్రములోగాని, విజ్ఞాపన శాస్త్రములోగాని, ఆత్మీయ విషయాల్లో గానీ పనికి వచ్చేది పనిచేసేది సత్యమే. మనస్ఫూర్తిగా అసత్యాన్ని నమ్మినా అది ఎవనికీ సహాయపడదు. గాని జ్ఞానియైనవాడు సత్యమునే వెదకును. బైబిలులో మనకు సత్యమున్నది. అది దేవుని వాక్యము. అభిమానముతోను, ప్రేమతోను దానినవలంభించువారు సత్యమును కనుగొందురు. సత్యమును ప్రేమించే మిగతా వారిలో వారు ఏకమవుదురు ఏలయనగా సత్యము గజిబిజి చేయదు, పెడద్రోవ పట్టించదు, విభజించదు, దానినంగీకరించు వారిని వివిధ మార్గాలలో పయనించనీయదు. సరిగదా అది అందరినీ ఏకము చేయును, ఏకభావముతో అందరు పనిచేయునట్లు చేయును.

అయితే అందరు సత్యమును ప్రేమించరు. అది విచారము. ఆత్మీయ విషయాల్లో యిది సత్యము. అందువలననే అనేకులు మానవ కల్పిత సంఘాలకు, బోధలకు

మరలిపోవుదురు. వారు రకరకాల బోధలు బోధింతురు. ఆచారాలు ఆచరింతురు, అసత్యమును బోధింతురు. వారు ఆలోచించితే ఇట్టి బోధలు సంఘాలు సత్యము కాదని గ్రహింతురు. అయితే అందులోనే నడుచుకొందుమని, అక్కడే సంతోషముగా యున్నామని వారు తలంతురు.

ఈ రకమైన ప్రజలు కూర్చొని బైబిలు క్లాసులో నేర్చుకొనరు, అందుకు ఇష్టపడరు సరిగదా దేవుని వాక్యానికి నేరుగా విరుద్ధముగా యున్న సంగతులను వారు బోధిస్తారు, వాటిని అంగీకరిస్తారు. వారు తమభావాలపై ఆధారపడుదురు, అన్ని సంఘాలు మంచివేయని వాదిస్తారు. తమ్మును తాము సమర్థించుకొంటారు. వారి మనస్సులు సత్యానికి మూసివేయబడ్డాయి. అట్టి వారిని సత్యములోనికి మళ్లించుట చాల కష్టము. అయితే సమస్య యేమిటి? వారు సత్యమును ప్రేమించరు. వారు తప్పిపోయారు. అసత్య మార్గములో నడుచుకొనుటకు వారు నిశ్చయించుకొనినంతకాలము వారు తమ కడవరి అంతమునుండి తప్పించుటకు మనం చేయగలిగినది యేమీలేదు.

థెస్సలోనీకయులకు వ్రాయుచు పౌలు ఇట్లు చెప్పాడు : "సహోదరులారా, ప్రభువు దినమప్పుడే వచ్చియున్నట్లుగా ఆత్మ వలననైనను, మాయొద్దనుండి వచ్చినదని చెప్పిన పత్రికలవలనైనను ఎవడైన చెప్పిన యెడల మీరు త్వరపడి చంచల మనస్కులు కాకుండ వలెననియు మన ప్రభువైన యేసుక్రీస్తు రాకడను బట్టియు మనము ఆయన యొద్ద కూడుకొనుటను బట్టియు మిమ్మును వేడుకొనుచున్నాను. మొదట భ్రష్టత్వము సంభవించి నాశనపాత్రుడగు పాపపురుషుడు బయలుపడితేనే గాని ఆ దినము రాదు. ఏది దేవుడనబడునో, ఏది పూజింపబడునో దానినంతటిని ఎదిరించుచు దానికంతటికి పైగా వాడు తన్ను తానే హెచ్చించుకొనును. తాను దేవుడనని తన్ను కనుపరచుకొనుచు దేవుని ఆలయములో కూర్చుండును గనుక ఏవిధముగానైనను ఎవడును మిమ్మును మోసపరచనీయకుడి. నేనింకను మీ యొద్ద నున్నప్పుడు ఈ సంగతులను మీతో చెప్పినది మీకు జ్ఞాపకము లేదా? కాగా వాడు తన సొంత కాలమందు బయలుపరచబడవలెనని వానిని అడ్డగించునది ఏదో అది మీరెరుగు దురు. ధర్మ విరోధ సంబంధమైన మర్మము ఇప్పటికే క్రియ చేయుచున్నది గాని యిదివరకు అడ్డగించుచున్నవాడు మధ్యనుండి తీసివేయబడువరకే అడ్డగించును.

అప్పుడా ధర్మవిరోధి బయలుపరచ బడును. ప్రభువైన యేసుక్రీస్తు తన నోటి ఊపిరి చేత వానిని సంహరించి తన ఆగమన ప్రకాశము చేత నాశనము చేయును. నశించు చున్నవారు తాము రక్షింపబడుటకై సత్య విషయమైన ప్రేమను అవలంభింపక పోయిరి. గనుక వాని రాక అబద్ధ విషయమైన సమస్త బలముతోను నానా విధములైన సూచక క్రియలతోను మహత్కార్యములతోను దుర్నీతిని పుట్టించు సమస్త మోసముతోను నశించుచున్న వారిలో సాతాను కనుబరచు బలమును అనుసరించియుండును. అందుచేత సత్యమును నమ్మక దుర్నీతియందు అభిలాష గలవారందరును శిక్షా విధి పొందుటకై అబద్ధమును నమ్మునట్లు మోసము చేయుశక్తిని దేవుడు వారికి పంపుచున్నాడు" (2 థెస్స. 2:1-12).

పౌలు చెప్పినది నీవు విన్నావా? సత్యమును ప్రేమించని వారనేకులు అసత్యము లోనికి పోవుదురని అతడు తెలిపాడు. సత్యమును గూర్చి వారికి ప్రేమలేకపోయి నందున వారు మోసపోవుదురని అతడు చెప్పాడు. అంతేకాకుండా మోసపుచ్చు ఆత్మను ఆయన వారికి పంపును. అందువలన వారు నమ్మక మోసగించబడుదురు.

దీనిని దేవుడెందుకు చేయాలి? ఏలయనగా వారు సత్యమును ప్రేమించువారు కాదు. వారికి సత్యము అక్కర్లేదు. వారు సూచకక్రియలలోను, మహత్కార్యములలోను ఆసక్తిగలవారు. అట్టివి చేయించువాడు సాతానుడే. అయినను వారు వాటినే కోరు కొందురు. వారికి దురద చెవులున్నవి. అందువలన తరచు విభిన్న క్రొత్త సంగతులను వారు వినగోరుదురు.

మరల పౌలు ఇట్లు చెప్పుచున్నాడు : "ఎందుకనగా జనులు హితబోధను సహింపక దురద చెవులు గలవారై తమ స్వకీయ దురాశలకు అనుకూలమైన బోధకులను తమ కొరకు పోగుచేసికొని సత్యమునకు చెవి ఇయ్యక కల్పనా కథల వైపు తిరుగు కాలము వచ్చును" (2 తిమోతి 4:3-4).

తన కాలమందున్న ప్రజలను గూర్చి క్రీస్తు ఇట్లు చెప్పారు : "ఈ ప్రజలు కన్నులారా చూచి, చెవులారా విని హృదయముతో గ్రహించి మనస్సు త్రిప్పుకొని నా వలన స్వస్థత పొందకుండునట్లు వారి హృదయము క్రొవ్వినది, వారి చెవులు వినుటకు మందములైనవి, వారు తమ కన్నులు మూసికొనియున్నారు గనుక మీరు

వినుట మట్టుకు విందురు గాని గ్రహింపనే గ్రహింపరు, చూచుట మట్టుకు చూతురుగాని ఎంతమాత్రము తెలిసికొనరు" (మత్తయి 13:14-15). యేసు కాలము నాటి ప్రజలను గూర్చి యోహాను సువార్తలో ఇట్లు చెప్పబడినది. "అయినను అధికారులలో కూడ అనేకులు ఆయనయందు విశ్వాసముంచిరి గాని సమాజములో నుండి వెలివేయ బడుదుమేమోయని పరిసయ్యులకు భయపడి వారు ఒప్పుకొనలేదు. వారు దేవుని మెప్పుకంటే మనుష్యుల మెప్పును ఎక్కువగా అపేక్షించిరి" (యోహాను 12:42-43).

పైనుదహరించిన వారు మొదటి శతాబ్దపు ప్రజలు. అయితేనేడు మనకున్నదేమిటి? ఇంచుమించు అదేరకమైన ప్రజలు. దురదచెవులు గలవారు మనమధ్య యున్నారు. ఏదో క్రొత్త సంగతి కొరకు, క్రొత్త బోధ కొరకు ఎదురు చూస్తూయుంటారు. ఎందు వలన? వారు సత్యమునందు ఆసక్తి గలవారు కానందు వలన. వారు సత్యమును ప్రేమింపరు.

దేవుని వాక్యముతో చెలగాటమాడుట ప్రమాదకరము. మానవ కల్పిత బోధలను అనుసరించుట ప్రమాదకరము. మనము సత్యమును తెలిసికొనులాగున దేవుడు తన వాక్యము నిచ్చారు. దానిని విశ్వసించి విధేయత చూపిన యెడల మనము రక్షించబడుదుము. దేవుని వాక్యానికి వేరుగా ఇంకొకటి యేదీలేదు. దాని స్థానంలో దేనిని మనం ఉంచరాదు. వేరొక సువార్తను మనం అంగీకరించితే శాపగ్రస్థులమవు దుము.

దేవునిని ఆయన చిత్తాన్ని మనం ప్రేమించిన యెడల రక్షణను గూర్చిన అనుమాన ములన్నీ మటుమాయమగును. దేవుని ప్రేమించుచున్న యెడల మనం ఆయన వాక్యానికి లోబడుదుము, రక్షింపబడుదుము. అందరు ఆ పని చేస్తే అందరు ఏకమై యుందురు. నిజానికి ముఖ్యప్రశ్న యేమంటే మనము సత్యమును ప్రేమించు చున్నామా? మన క్రియలను దేవుని వాక్యముతో పోల్చి చూచుకొన్న యెడల ఆ ప్రశ్నకు జవాబు సుళువుగా దొరుకును.

# 13. యేసు క్రీస్తు ఎవరు?

## (Who is Jesus Christ?)

యేసుక్రీస్తు నామమును వినని వారు ఈ లోకములో చాల తక్కువ మంది యుంటారు. ఆయనను గూర్చి విన్నా వారిలో చాలమంది ఆయన ఎవరో నిజముగా ఎరుగకయున్నారు. కోట్లకొలది ప్రజలు ఆయనయందు విశ్వాసముంచియున్నారు. ఇంకా అనేకులు విశ్వాసులు కారు. గనుక ఈ యేసుక్రీస్తు ఎవరు?

**ఆదియందు యేసుక్రీస్తు దేవునితోయుండెను :** ఆయన దేవుని మహిమ యొక్క తేజస్సును ఆయన తత్వము యొక్క మూర్తిమంతమునైయున్నాడని హెబ్రీ 1:3 చెప్పుచున్నది. యోహాను 1:1లో ఆయన వాక్యమైయున్నాడని చెప్పబడినది. ఆది యందు ఆ వాక్యము దేవునితోయుండెను, ఆ వాక్యము దేవుడైయుండెను. అనగా దైవత్వములోని ముగ్గురు మూర్తులలో ఆయన ఒకడైయున్నాడు. తండ్రియైన దేవుడు, పరిశుద్ధాత్మ దేవునితో కుమారుడైన క్రీస్తు దేవుడు, సమానుడు. దేవుడు నిత్యుడని, ఆది అంతము లేనివాడని బైబిలు చెప్పుచున్నది. వాక్యమైన దేవుడు శరీరధారియై ఈ లోకములో ఉద్భవించెను. ఆయనే యేసుక్రీస్తు (యెషయా 7:14). ఆయన నిన్న నేడు నిరంతరము ఒకే రీతిగాయుండును అని హెబ్రీ 13:8లో చెప్పబడియున్నది. ఆయన సర్వసృష్టికి ఆది సంభూతుడైయున్నాడు (ప్రకటన 3:14) ఆయన ఆదియు అంతమునైయున్నాడు (ప్రకటన 22:13).

**సమస్తమును సృజించిన వాడు యేసుక్రీస్తే :** “ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను” అని ఆది.కా. 1:1 చెప్పుచున్నది. హెబ్రీ భాషలో దేవుడు (ఎలోహిమ్) అను ఈ పదము బహువచనమైయుండెను. దానిలో తండ్రి, కుమారుడు, పరిశు ద్ధాత్మయు ఇమిడియున్నారు, ఏకమైయున్నారు. ఆదికాండము 1:26లో “దేవుడు మన స్వరూపమందు మన పోలికె చొప్పున నరులను చేయుదము” అని పలికెను.

అపొ. పౌలు కొలస్స 1:15-17లో యేసును గూర్చి చెబుతు "ఆయన అదృశ్య దేవుని స్వరూపియై సర్వసృష్టికి ఆదిసంభూతుడైయున్నాడు. ఏలయనగా ఆకాశ మందున్న వియు భూమియందున్నవియు, దృశ్యమైనవిగాని అదృశ్యమైనవిగాని... సర్వమును ఆయన యందు సృజింపబడెను, ఆయన అన్నిటికంటే ముందుగా ఉన్న వాడు, ఆయనే సమస్తమునకు ఆధారభూతుడు" అని చెప్పాడు.

**యేసుక్రీస్తు పురుషుని ఎరుగని కన్యకు జన్మించెను :** ఆయన కన్యయైన మరియకు జన్మించెను. కన్యక గర్భమున ఉద్భవించుట ప్రపంచ చరిత్రలో ఎక్కడా జరుగలేదు. ఆయన అట్లు జన్మిస్తారని కొన్ని వందల సంవత్సరముల ముందే యెషయా ప్రవచించాడు. "కాబట్టి ప్రభువు తానే యొక సూచన మీకు చూపును. ఆలకించుడి కన్యక గర్భవతియై కుమారుని కని అతనికి ఇమ్మానుయేలు అను పేరు పెట్టును" (యెషయా 7:14). మత్తయి 1:20-21లో ఇట్లు చెప్పబడినది : "ఆమె యొక కుమారుని కనును, తన ప్రజలను వారి పాపములనుండి ఆయనే రక్షించును గనుక ఆయనకు యేసు అను పేరు పెట్టుదువనెను. ఇదిగో కన్యక గర్భవతియై కుమారుని కనును. ఆయనకు ఇమ్మానుయేలను పేరు పెట్టుదురు అని ప్రభువు తన ప్రవక్తద్వారా పలికిన మాట నెరవేరునట్లు ఇదంతయు జరిగెను. ఇమ్మానుయేలను పేరునకు భాషాంతరమున దేవుడు మనకు తోడనియర్థము" (మత్తయి 1:21-23). యేసు క్రీస్తు అద్భుతరీతిగా జన్మించెనని ఆయన మానవాతీతుడని గ్రహించుకోగలము.

**యేసుక్రీస్తు దేవుని కుమారుడైయుండెను :** తనలోని దైవత్వ లక్షణములనుండి రిక్తునిగా చేసికొని తాను తండ్రియైన దేవునికి తన్నుతాను సమర్పించుకొనెను. మానవునిగా ఈ లోకములో జన్మించెను. మనకొక సహోదరుడాయెను (ఫిలిప్పీ 2:3-8). మానవు లను పాపమునుండి రక్షించుటకు ఆయన ఈలోకమునకరుదెంచెను. "దేవుడు లోకము నెంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను గ్రహించెను. లోకము తన కుమారుని ద్వారా రక్షణ పొందుటకే గాని లోకమునకు తీర్పు తీర్చుటకు దేవుడాయనను లోకములోనికి పంపలేదు" (యోహాను 3:16-17). ఏలయనగా నశించిన దానిని వెదకి రక్షించుటకు మనుష్యకుమారుడు వచ్చెను (లూకా 19:10).

**దేవుని కుమారుడనని నిరూపించుటకు యేసుక్రీస్తు అద్భుతములు చేసెను :** "మరియు అనేకములైన యితర సూచక క్రియలను యేసు తన శిష్యుల యెదుట చేసెను. అవి యీ గ్రంథమందు వ్రాయబడియుండలేదుగాని యేసు దేవుని కుమారుడైన క్రీస్తు అని మీరు నమ్మునట్లును నమ్మి ఆయన నామమందు జీవము పొందునట్లును యివి వ్రాయబడెను" అని యోహాను తన సువార్తలో వ్రాసెను (యోహాను 20:30-31).

**ఆయనయందు విశ్వాసముంచు వారందరు రక్షింపబడునట్లు యేసు సిలువపై మరణించెను :** అపో.పౌలు ఇట్లు వ్రాసాడు "మరియు సహోదరులారా, నేను మీకు ప్రకటించిన సువార్తను మీకు తెలియజేయుచున్నాను. మీరు దానిని అంగీకరించితిరి, దానియందే నిలిచియున్నారు. మీ విశ్వాసము వ్యర్థమైతేనే గాని, నేను ఏ ఉపదేశ రూపముగా సువార్త మీకు ప్రకటించితినో ఆ ఉపదేశమును మీరు గట్టిగా పట్టుకొని యున్న యెడల ఆ సువార్తవలననే మీరు రక్షణ పొందువారైయున్నారు. నాకియ్యబడిన ఉపదేశమును మొదట మీకు అప్పగించితిని. అదేమనగా లేఖనముల ప్రకారము క్రీస్తు మన పాపముల నిమిత్తము మృతిబొందెను, సమాధి చేయబడెను. లేఖనముల ప్రకారము మూడవ దినమున లేపబడెను" (1 కొరింథీ 15:1-4).

**ఆయనకు విధేయులై తన సంఘమందున్న వారిని రక్షించుటకు యేసుక్రీస్తు వాగ్దానము చేసెను :** నా సంఘమును నేను కట్టుదును అని ఆయన చెప్పెను (మత్తయి 16:18). ఆయన వాక్యమునకు విధేయులైన వారందరినీ రక్షించి వారిని తన శరీరమైన సంఘముతో చేర్చుచుండెను. అదే క్రీస్తు యొక్క సంఘము. ఆయన శరీరము, ఆయన వధువు, ఆయన నామమును ధరించును (రోమా 16:16; ఎఫెసీ 5:23-25; అపొ.కా. 2:47; ఎఫెసీ 3:15; అపొ.కా. 2:42). ఒకానొక దినమందు ఆయన తన వారి కొరకు తిరిగి వచ్చును.

**దైవత్వములో రెండవ వ్యక్తి యేసుక్రీస్తు :** దైవత్వములోని తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్మ సర్వ సమానులు (మత్తయి 28:19-20). దేవుడొక్కడే, ప్రభువు ఒక్కడే, ఆత్మయు ఒక్కడే (ఎఫెసీ 4:1-6). ఇహపరముల యందు క్రీస్తుకు సర్వాధికారమున్నది (మత్తయి 28:18). ఆయన ఇప్పుడు దేవుని కుడిపార్శ్వమున ఆసీనుడై రాజులకు

రాజుగాను, ప్రభువులకు ప్రభువుగాను పరిశీలించుచున్నారు (1 తిమోతి 6:15). తన ప్రజలైన సంఘమును పరలోకమునకు కొనిపోవుటకు వారాయనతో నిత్యము నివసించుటకు ఒకానొక దినమున ఆయన మరల రాబోవుచున్నారు. "క్రీస్తు కూడ సంఘమును ప్రేమించి అది కళంకమైనను ముడతయైనను అట్టి మరి ఏదైనను లేక పరిశుద్ధ మైనదిగాను, నిర్దోషమైనదిగాను మహిమ గల సంఘముగాను ఆయన తన యెదుట దానిని నిలువబెట్టుకొనవలెనని వాక్యముతో ఉదక స్నానము చేత దానిని పవిత్ర పరచి పరిశుద్ధపరచుటకై దానికొరకు తన్ను తాను అప్పగించుకొనెను" (ఎఫెసీ 5:25-27).

యేసు ఇట్లు వాగ్దానము చేసారు "మీ హృదయములను కలవరపడనియ్యకుడి, దేవుని యందు విశ్వాసముంచుచున్నారు, నాయందును విశ్వాసముంచుడి. నా తండ్రి యింట అనేక నివాసములు కలవు, లేని యెడల మీతో చెప్పుదును. మీకు స్థలము సిద్ధపరచ వెళ్లుచున్నాను. నేను వెళ్లి మీకు స్థలము సిద్ధపరచిన యెడల నేనుండు స్థలములో మీరును ఉండులాగున మరల వచ్చి నా యొద్ద ఉండుటకు మిమ్మును తీసికొనిపోవుదును" (యోహాను 14:1-3).

**నీవు యేసునందు విశ్వాసముంచుచున్నావా? :** "నేను ఆయనననని మీరు విశ్వసింపని యెడల, మీరు మీ పాపములలోనే మరణింతురని" యేసు చెప్పారు (యోహాను 8:24). మనమాయనయందు విశ్వాసముంచితే ఆయనకు విధేయులము కావాలి (మార్కు 16:16). మరియు మరణపర్యంతము నమ్మకముగా యుండాలి (ప్రకటన 2:10). "నన్ను నిరాకరించి నామాటలను అంగీకరింపని వానికి తీర్పు తీర్చువాడొకడు కలడు; నేను చెప్పిన మాటయే అంత్య దినమందు వానికి తీర్పు తీర్చును" అని యేసు హెచ్చరించారు (యోహాను 12:48).

# 14. క్రైస్తవ్యము నీకేమి చేయగలదు?

## (What Christianity can do for You?)

ప్రపంచములో క్రైస్తవ్యము చేసినంత మేలును మరొకటి ఏమియును చేయలేదు. దాని నంగీకరించువారు కూడ దానివలన మార్చబడిరి. మానవుడు ఎంత చెడ్డవాడై నను దాని ప్రభావము వలన అతడు అంత మంచివాడాయెను. క్రైస్తవ్యము రాని యెడల ఈ లోక సంగతి ఎట్లుండునో ఒక్కసారి ఆలోచించుము. అప్పుడు మనము నిజానికి జీవించుచున్నట్లయిన జీవించుటకిది దౌర్భాగ్య స్థలమైయుండును.

మానవజాతికి అంతటికి క్రైస్తవ్యము ఎంతో చేసినను అది స్వాభావికముగా వ్యక్తిగతమైనది. మనము దానినుండి గొప్ప మేలులను పొందవలెనంటే మనము దానిని అంగీకరించుటకు మొదలిడవలసినదే, దానికి కర్తయైన యేసుక్రీస్తు యొక్క బోధలను బట్టి నడుచుచు విధేయత చూపించుట వలన మాత్రమే ఇది జరిగించ బడును. ఇట్లు చేయుట ద్వారా నీతి సూత్రములు మన జీవితమునందు ప్రవేశించును. వాటిని ఫలింపజేయుటకు మనమవకాశం ఇచ్చునంతమట్టుకు మనము దీవింపబడు దుము.

క్రైస్తవ్యము నంగీకరించిన తరువాత చెప్పరానన్ని దీవెనలు, మేళ్ళు కలుగునని కొందరు భావించెదరు. అట్టి వారు ధనవంతుల మగుదుమని వారికున్న సమస్త సమస్యలు ఏమియు చేయనవసరం లేకుండగనే పరిష్కారమవునని భావించెదరు. నిజానికి ఆత్మీయ సంగతులపై ఆసక్తి లేక యిహలోక సంబంధమైన లాభములు నపేక్షించు వారు ఇట్లు ఆలోచించెదరు. వారి కలలు నెరవేరక పోవుటచే త్వరలో నిరాశ చెంది వారు మరొక వైపు అతి సులభముగా మరలుదురు.

క్రైస్తవ్యము సూక్ష్మమైనది. ఎవరు దాని విలువను కనుగొనగలరో అట్టివారి కొరకుందునేక మేలులు కలవు. విశ్వాసము, విధేయత, సేవ, నమ్మకత్వము అను

వాటి రూపమందు గాని మూల్యము కలదు. ఎవరు దానిని హృదయపూర్వకముగా అంగీకరించిరో వారనేక రీతులుగ భౌతికముగను ఆధ్యాత్మికముగాను దీవించబడిరి. అట్టిదే నీకును సంభవింపగలదు.

1. గతి పాపముల నుండి రక్షణను క్రైస్తవ్యము నీకు తేగలదు. తనకు విధేయులైన వారందరికి క్రీస్తు నిత్య రక్షణకు కారకుడాయెను (హెబ్రీ 5:9). “నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును. నమ్మనొల్లని వానికి శిక్ష విధించబడునని” ఆయన చెప్పెను. (మార్కు 16:16). మనుష్యుడు పాపి గనుక క్షమాపణ నొందుట అవసరము. మనుష్యుని అతి ప్రాముఖ్యమైన ఆత్మను కడిగి ఆయన పరిశుద్ధ పరచగలడు (లూకా 19:10; మత్తయి 26:26).

2. దేవుని వాగ్దానములనేకముల యొద్దకు క్రైస్తవ్యము నిన్ను చేర్చగలదు. పరిశుద్ధాత్మ అను వరము (అపో.కా. 2:38). ప్రభుని సన్నిధి (మత్తయి 28:20) ప్రార్థన చేయు తరుణము (యోహాను 9:31), నిత్య జీవిత నిరీక్షణయను వాగ్దానములన్నియు క్రైస్తవుని కీయబడినవి.

3. క్రైస్తవ్యము ఆర్థికముగాను, ఆత్మీయముగాను మేలుచేయును “కాబట్టి మీరు ఆయన రాజ్యమును, నీతిని మొదట వెదకుడి. అప్పుడవన్నియు మీకనుగ్రహింపబడును” అని క్రీస్తు బోధించెను. (మత్తయి 6:33). మనము మొదట దేవుని రాజ్యమును లేదా సంఘమును ఉంచితేనే అవన్నియు మనకు అనుగ్రహింపబడునని గ్రహించుము. క్రైస్తవులు అనేకమారులు వారు యింకా ఎక్కువగా ఎందుకు దీవించబడుట లేదో యని తలంచుచుందురు. అయితే వారు ప్రభువు కొరకు ఎంత తక్కువ చేయుచున్నారో గమనించాలి. మత్తయి 5వ అధ్యాయమును చదవండి.

4. మనము మేలు చేయుటకు క్రైస్తవ్యమవకాశములు నిచ్చును. “ఒకని భారముల నొకడు భరించి ఈలాగున క్రీస్తు నియమమును పూర్తిగా నెరవేర్చుడి” (గలతీ 6:1). కాబట్టి మనకు సమయము దొరికిన కొలది అందరి యెడలను, విశేషముగా విశ్వాస గృహమునకు చేరిన వారి యెడలను మేలు చేయుదము” (గలతీ 6:10).

5. ఎంత ఎక్కువగా మనము యిస్తే అంత ఎక్కువగా మనము పొందుదుమని క్రైస్తవ్యము బోధించుచున్నది. పౌలు కొరింధులోనున్న సహోదరులనిట్లు హెచ్చరించెను. "కొంచెముగా విత్తువాడు కొంచెముగా పంటకోయును. సమృద్ధిగా విత్తువాడు సమృద్ధిగా పంటకోయును" (2 కొరింథీ 9:6). "మనుష్యుడు ఏమి విత్తునో ఆ పంటనే కోయును" (గలతీ 6:7) ఏమియు యియ్యనందున అనేకులు ఏమియు పొందరు సరిగదా ఎందుకు పొందుట లేదాయని వారు తలంచెదరు.

6. పుచ్చుకొనుటకంటె యిచ్చుట మేలని క్రైస్తవ్యము బోధించుచున్నది. యేసే దానిని చెప్పెను (అపో.కా. 20:35). "తన ప్రాణమును దక్కించుకొనగోరువాడు దానిని పోగొట్టుకొనును గాని నా నిమిత్తము తన ప్రాణమును పోగొట్టుకొనువాడు దానిని దక్కించుకొనును" అని ఆయన చెప్పెను (మత్తయి 10:39).

7. ఇహమునుండి పరమునకు పోవు జీవమార్గమును క్రైస్తవ్యము చూపించు చున్నది. "మనుష్యులు మీకేమి చేయవలెనని మీరు కోరుదురో అలాగున మీరును వారికి చేయుడి" యని యేసు బోధించుచున్నారు (లూకా 6:31). మనుష్యుడు తన శత్రువులను ప్రేమింపవలెననియు, (మత్తయి 5:44), తనవలె తన పొరుగువారిని ప్రేమింప వలెననియు (మత్తయి 22:39), ఆయన చెప్పుచున్నారు. క్రైస్తవుడు ఈ లోకమును ప్రేమింపక (1 యోహాను 2:15), తనను తాను పవిత్రునిగా నుంచు కొనుచు (మత్తయి 5:8), దేవునికి సజీవయాగముగా అర్పించుకొనవలెను (రోమా 12:1). చివరకు దొరకు ఫలితమేమనగా శాంతి, సంతోషము, నిత్యజీవ నిరీక్షణ గల మంచి జీవితము (కొలస్సీ 1:5). ఇంతకంటె ఎక్కువ ఏమి కావలెను? గనుక క్రైస్తవ్యము చాలా లాభదాయకమైనది గాని ఒకడు దానిలో ఏమి వెచ్చించునో దానినే తిరిగి పొందును. నీవు దానికొరకై ఏమియును వెచ్చించుట లేనియెడల దాని నుండి ఏమియును దొరుకునని నీవు కనిపెట్టవద్దు. గాని నిన్ను దేవునికి సమర్పించుకొని దాని సూత్రములను నీ జీవితములో పనిచేయుట కవకాశమిచ్చిన యెడల నీవూహించు దానికంటె ఎక్కువగా ఆశీర్వదించబడుదువు.

# 15. క్రైస్తవ్యము విదేశీ మతమా?

## (Is Christianity a Foreign Religion?)

క్రైస్తవ్యము విదేశీ మతమని కొందరు చెబుతుయుంటారు. అది పాశ్చాత్యుల మతమని వారనుకొంటారు. అది తెల్లదొరల మతమని వారంటారు. ఇట్టి మాటలు పలికే వారు క్రైస్తవ వ్యతిరేకులు. క్రైస్తవ్యము యొక్క ఆరంభమును గూర్చి ప్రజలకు తెలియదనుకొంటారు. అది ఎవరి కొరకు ఉద్దేశించబడినదో ప్రజలకు తెలియదని వారనుకొంటారు ఈ రకమైన దుష్ప్రచారము చేసి క్రైస్తవ్యమును గూర్చి ప్రజలలో ద్వేషభావములు సృజించాలని వారి యొక్క ఉద్దేశ్యము.

ఈ సంగతులను గూర్చి సత్యము నెరిగిన వారు యేసుక్రీస్తు యెరూషలేముకు సమీపముగాయున్న బెత్లెహేములో జన్మించారని ఎరుగుదురు (మత్తయి 1,2 అధ్యా). అది మధ్య ఆసియాలోయున్నది. పాశ్చాత్యదేశము కాదు. యేసుక్రీస్తు యొక్క బోధలు, ఆయన మరణము, సమాధి, పునరుత్థానము, పరలోకమునకారోహణము ఇవన్నీ మొదట్లో యెరూషలేములో మూడు వేల మంది బాప్తిస్మము పొంది క్రైస్తవులగుటకు దోహదపడినది. వారందరు క్రీస్తు సంఘముతో చేర్చబడిరి. మొట్టమొదటి క్రీస్తు సంఘము ఆసియాలోనే ప్రారంభమాయెను. అక్కడనుండి క్రైస్తవులైన వారు క్రీస్తు యొక్క సువార్తను ప్రపంచమంతటా చాటించిరి. గత రెండు వేల సంవత్సరములలోను క్రైస్తవ్యము ఈ లోకంలో అన్ని ప్రాంతాలకు వ్యాపించినది. క్రీస్తు యొక్క సుద్బోధల వలన, క్రైస్తవుల యొక్క సత్ప్రవర్తన వలన క్రైస్తవ్యము ఈనాడు ప్రతి దేశములోను యున్నది. అది పాశ్చాత్యుల మతము కాదు, అది అందరిదీ.

క్రైస్తవ్యము ఎప్పుడు ఒకే ప్రాంతమునకు గాని, ఒకే జాతివారికి గాని చెందినది కాదు. అది అందరికీ చెందినట్టిది. అందరికీ కావలసినట్టిది. అది పాశ్చాత్య దేశము లలో ఒకానొకప్పుడు ప్రబలముగా యున్నదంటే, అక్కడి వారు కూడ సువార్త విన్నారు,

విశ్వసించారు, దానికి లోబడి క్రైస్తవులయ్యారు. అయితే ఇప్పుడు పాశ్చాత్య దేశాల్లో యున్న క్రైస్తవ్యము నిజ క్రైస్తవ్యము కాదు. అది క్రొత్త నిబంధన క్రైస్తవ్యమునకు భిన్నమైనది. వారు క్రీస్తు బోధకంటే మానవ కల్పిత బోధలకు ప్రాధాన్యమిచ్చుచున్నారు. అందువలన వారు వివిధ శాఖలుగా విడిపోయారు. వారి బోధలు, ఆచారాలు ఒక దానికొకటి పొసగవు, స్వవిరుద్ధమైనవి. ఇది దేవునికిష్టపూర్వకమైనది కానే కాదు (రోమా 16:17-18). అందరు ఆయన చిత్తాన్ని అంగీకరించాలని, అందరు క్రైస్తవులుగా మాత్రమే యుండాలని ఆయన కోరికయైయున్నది (1 పేతురు 4:16). ఇప్పుడు పలుచోట్ల ఆయన చిత్తాన్ని మాత్రమే చేయువారనేకులున్నారు. క్రైస్తవ్యము ఆసియాలో గాని, ఆఫ్రికాలోగాని, సముద్ర ద్వీపములలోగాని, ప్రపంచములో అనేక చోట్లగాని యుంటే, ఆయా ప్రాంతాలలో క్రీస్తునందు విశ్వాసముంచే ప్రజలున్నారు. వారాయన వాక్యమునకు లోబడి ఆయనను వెంబడింప నిశ్చయించుకొన్నారు. క్రైస్తవ్యము మధ్య ఆసియాలో ప్రారంభమైనందు వలన, అక్కడి వారు క్రైస్తవ్యాన్ని ఎప్పుడో ఒకప్పుడు పాశ్చాత్యులకు బోధించారన్నమాట. అయితే కాలము గడచుకొలది మధ్య ఆసియాలో యున్న క్రైస్తవులు అసత్యములోనికి తొలగిపోగా, పాశ్చాత్య దేశములలోయున్న క్రైస్తవులు మరల వారికి బోధింపవలసి వచ్చెను. సత్యమును కనుగొన్నవారు సత్యమునుండి తొలగిపోయిన వారికి, సత్యమునెరుగని వారికి బోధింపసాగారు. అది అట్లు జరుగుచునే యుండును, జరుగుచుయుండాలి.

లోకములో అన్ని చోట్ల యున్న వారందరు క్రైస్తవులయ్యే తరుణమును ప్రభువు అందరికీ కలుగజేసారు. “మీరు సర్వలోకమునకు వెళ్లి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి; నమ్మి బాప్తిస్మము పొందిన వాడు రక్షింపబడును, నమ్మనివానికి శిక్ష విధింపబడునని” చెప్పి ఆయన అపోస్తలులకాజ్ఞాపించారు (మార్కు 16:15-16) “మరియు మీరు వెళ్లి సమస్త జనులను శిష్యులనుగా చేయుడి; తండ్రియొక్కయు, కుమారుని యొక్కయు, పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు నేను ఏయే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో యుగసమాప్తి వరకు సదాకాలము మీతో కూడ ఉన్నానని ఆయన చెప్పారు” (మత్తయి 28:18-20). కాలము నిలుచునంత మట్టుకు క్రైస్తవ్యము అందరిదీ.

అది అన్ని ప్రజలదీ. యేసుక్రీస్తును గూర్చిన సత్యము నెరిగినవారందరు ఈ సువార్త వాక్యమును మిగతా వారితో పంచుకొందురు.

క్రొత్తనిబంధన లిఖిత పూర్వకముగా మనకీయబడియున్నది. దానిని యేసుక్రీస్తు సంఘము యొక్క విత్తనమని చెప్పారు (లూకా 8:11). ఆ విత్తనము నోటిద్వారా గాని, పుస్తకములు కరపత్రములు ద్వారా గాని ప్రజల మనస్సులలో విత్తబడినప్పుడు, దానిని అంగీకరించి, దానికి లోబడినవారు క్రైస్తవులవుతారు. బైబిలు గ్రంథము ఎక్కడవుండినను దానిని చదివినవారు, దాని బోధలకు లోబడినవారు క్రైస్తవులవుతారు. అట్టి వారిని ఎవరు బలవంతపెట్టనవసరం లేదు. బలవంతంగా ప్రజలపై రుద్దిన ఏ మతమైనను అది నిష్ప్రయోజనము. అయితే సత్యమును తెలిసికొని ఎవడైనా క్రైస్తవుడు కావాలనుకొంటే అతనిని ఎవరు నిషేధించరాదు. అదే నిజమైన మతస్వాతంత్ర్యము.

పవిత్ర క్రైస్తవ్యమునకు భూసంబంధ శిరస్సు ఎవడు లేడు. దానికి భూమిపై ముఖ్య కేంద్ర స్థానము లేదు. సరిగదా క్రీస్తే దాని శిరస్సు (కొలస్సీ 1:18; ఎఫెసీ 1:22-23). ఆయన పరమందున్నారు. “దేవుడు లోకమునెంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టినవానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయననుగ్రహించెను” (యోహాను 3:16). “దేవుడు పక్షపాతి కాడని నిజముగా గ్రహించియున్నాను. ప్రతి జనములోను ఆయనకు భయపడి నీతిగా నడుచుకొను వానిని ఆయన అంగీకరించును” (అపొ.కా. 10:34-35). “కొందరు ఆలస్యమని యెంచుకొనునట్లు ప్రభువు తన వాగ్దానమును గూర్చి ఆలస్యము చేయువాడు కాదుగాని యెవడును నశింపవలెనని యిచ్ఛయింపక అందరు మారుమనస్సు పొందవలెనని కోరుచు మీయెడల దీర్ఘశాంతము గలవాడై యున్నాడు” (2 పేతురు 3:9). “ఆయ మనుష్యులందరు రక్షణ పొంది సత్యమును గూర్చిన అనుభవజ్ఞానము గలవారై యుండవలెనని యిచ్ఛయించుచున్నాడు” (1తిమోతి 2:4). క్రైస్తవ్యము సార్వజనికమైనది. అది అందరి వ్యక్తిగత సమస్యలను తీర్చునట్టిది.

క్రైస్తవ్యమును గూర్చి భయపడవద్దు. అది పాశ్చాత్యుల మతమని అపోహపడవద్దు. భారతదేశమునకు క్రైస్తవ్యమును తెల్లదొరలు తీసికొనిరాలేదు. యేసుక్రీస్తు శిష్యుడైన

అపొస్తలుడగు తోమా ద్వారా రెండువేల సంవత్సరములకు పూర్వమే ఇక్కడకు తీసికొని రాబడింది. అది మొదట కేరళలోను, తదుపరి తమిళనాడులోను, బెంగాల్‌లోను త్వరితంగా పండితులమధ్య వ్యాపించింది. నిజానికి నేటికిని భారతదేశములో అగ్ర వర్ణములలో క్రీస్తును నమ్ముకొన్న వారు కోట్లాదిమంది యున్నారు. వారికి సత్యము తెలుసు.

క్రైస్తవ్యము ఎవరికీ, ఏ దేశానికీ హాని చేయదు. రాజకీయాలలోగాని, భూభాగ ములోగాని, దానికి ఆసక్తి లేదు. అది శాంతియుత మార్గము. ఎన్నడు ఎవరినీ బలవంతము చేయదు. శత్రువులను సయితము ప్రేమించే మతమది. దానిని పరిశో ధించి తెలిసికొనుము. క్రొత్త నిబంధనను చదువుము. విశాల దృక్పథముతో చదివిన యెడల నీవు కూడ క్రైస్తవుడవగుదువు!

# 16. నీవు క్రీస్తు సంఘ సభ్యుడవా?

## (Are you a Member of the Church of Christ?)

నీవు క్రీస్తు సంఘ సభ్యుడవు కానట్లయితే దానిని గూర్చి నీతో మాట్లాడగోర్తాను. నీవు దాని సభ్యుడవు ఎందుకు కాదోయని నేనాలోచించుటలేదు. నీవు వేరే యేదైనా సంఘ సభ్యుడవా? అయితే ఆ సంఘము ఎవరిది? నిజానికి అది క్రీస్తు సంఘముతో సరితూగదు.

నీవున్న సంఘమును క్రీస్తు స్థాపించారా? అయితే ఎప్పుడు? ఎక్కడ? అది క్రీస్తుపై నిర్మించబడినదా? ఆయన దాని కొరకు చనిపోయారా? ఆయన దానికి శిరస్సుయి యున్నారా? అది ఆయన నామమునును ధరించుచున్నదా? దానిని గూర్చి బైబిలు నందు చదువగలవా?

నిన్ను సిగ్గుపరచడానికిగాని, బలవంతము చేయడానికిగాని నేను నిన్ను ప్రశ్నించుట లేదు సరిగదా ఈ విషయములను గూర్చి నీవు తీవ్రముగా ఆలోచించగోర్తాను. నీవున్న సంఘము క్రీస్తు నామమును ధరించకుండగను, ఆయనచే నిర్మింపబడ కుండగను ఉన్నట్లయితే అది క్రీస్తుకు చెందిన సంఘముకాదు. అది బైబిలు నందు కనబడే సంఘము కాదు.

అయితే అన్ని సంఘములు ఒక్కటేయని నీకు చెప్పబడినదేమో. లేదా సంఘము ప్రాముఖ్యము కాదు ఏ సంఘానికి చెందినా పరవాలేదని చెప్పబడిందేమో. అయితే ప్రయోజనము లేని దాని కొరకు ప్రభువు తన ప్రాణము నర్పించలేదు! మానవుడు తన సంఘములో లేకుండా వేరే ఎక్కడైనా రక్షింపబడగలిగితే ఆయన తన పరిశుద్ధ రక్తమును చిందించియుండరు గదా!

ఒకే ఒక్క సంఘమున్నదని అది క్రీస్తు యొక్క శరీరమని బైబిలు బోధించుచున్నది (ఎఫెసీ 4:4; కొలస్సీ 1:18). ప్రభువు ఆజ్ఞలకు విధేయులైన వారు రక్షింపబడుదురు (మార్కు 16:16). వారు ప్రభువు సంఘముతో చేర్చబడుదురు (అపో.కా. 2:47). అందువలననే ఆయన సంఘమునకు రక్షకుడని చెప్పబడినది (ఎఫెసీ 5:23). అది ఆయనకు చెందినది గనుక క్రీస్తు సంఘమని కూడ చెప్పబడినది (అపో.కా. 20:28; రోమా 16:16).

నీవు నీ బైబిలును తెరచి ఈ సంగతులను పరిశోధింపగోర్తాను. అప్పుడు నీవు సంఘమును గూర్చిన సత్యమును బైబిలునందు తెలిసికొనగలవు, దానిలో సభ్యుడవు కాగోరుదువు. నీవేమి చేసినను మానవ కల్పిత డినామినేషన్‌కు, విభజనకును ప్రోత్సాహింపకుము. బైబిలులో కనబడు అసలైన సిసలైన ఆదిమ సంఘమునకే కట్టుబడి యుండుము. అప్పుడు మాత్రమే నీవు క్రీస్తు సంఘ సభ్యుడవగుదువు.

నీవింకా క్రీస్తు సంఘ సభ్యుడవు కానియెడల, డినామినేషన్లతో నీవు చిక్కుబడికాక మునుపు క్రీస్తు సంఘమును నీకు పరిచయము చేయగోర్తాను. క్రీస్తు సంఘమును గూర్చి నీకు అపోహలు యేమీ లేకపోతే నీ హృదయము తెరచియుంచితే క్రీస్తు సంఘమును నీవు సులభముగా గ్రహించుకొనగలవు. నీవు యితర సంఘములను గూర్చి విన్నది మరచిపోవాలి. నీ బైబిలును తెరచి ఈయంశముపై బైబిలు యేమి చెప్పుచున్నదో నీకు నీవే స్టడీ చేయాలి. నీవు కోరుకొంటే ఈ పని నీకు నీవే చేయగలవు. దేవుడు నీకు మంచి మనస్సునిచ్చారు. నీవు స్టడీ చేసి గ్రహించుకొన శక్తిని ఆయన యిచ్చారు. ఆయన తన వాక్యమును కూడా నీకిచ్చారు. అందరికీ అది యేమి చెప్పుచున్నదో నీకును అదే చెప్పును.

నీవు లేఖనములను చదువుచుండగా అవి ఒకే ఒక్క సంఘమును గూర్చి బోధించునట్లు గ్రహించుకొనగలవు. సంఘమును గూర్చి నీవు పరిశోధించే కొలదీ అది క్రీస్తు యొక్క సంఘమని తెలిసికొనగలవు. దానిలో సభ్యుడవగుటకు యేమిచేయాలో నీవు తెలిసికొనగలవు. ఆయన సంఘములో సభ్యుడవు కాకుండా దేవునికి నీవు విధేయుడవు కాజాలవు. ఏలయనగా ఆయనే నిన్ను రక్షించును తన సంఘముతో చేర్చుకొనును, అది ఆయన శరీరము. నీవా సంఘ సభ్యుడవు కాని యెడల నీవు రక్షింపబడినవాడవు

కావు. నీవు రక్షింపబడినవాడవైతే ఆయనే నిన్ను తన సంఘముతో చేర్చుకొనును. దయచేసి ఈ సంగతులను నీవే పరిశోధించి తెలిసికొనుమని నిన్ను కోరుచున్నాను. నీవు నష్టపోయేది యేమీ లేదు సరికదా నీవే లాభపడుదువు.

నీవు క్రీస్తు సంఘ సభ్యుడవైన యెడల నేను క్రైస్తవుడను మాత్రమే యనుటలో యున్న సంతోషం నీవు బాగుగా ఎరుగుదువు. నీవు క్రీస్తు యొక్క ఒకే ఒక్క శరీరమైన సంఘములో సభ్యుడవు. నీవొక డినామినేషన్‌లో లేవని ఎరుగుదువు. మానవ కల్పిత నామమును నీవు ధరించుకొనవు. మానవ కల్పిత ఆజ్ఞలకు పద్ధతులకు నీవు బద్ధుడవుకావు. నీవు సత్యమును కలిగియుందువు. రక్షణను, నిరీక్షణను, కలిగి యుందువు. దీనికంటే తక్కువయున్న దానిని ఎవరైనా ఎందుకు ఎంచుకొంటారు?

నీవు క్రీస్తు సంఘ సభ్యుడవైన యెడల నమ్మకముగా యున్నావా? లేని యెడల క్రీస్తు సంఘ సభ్యుడు కాని వానికి నీకు తేడా యేమీ వుండదు. నీవు సత్యమును తెలిసికొని దానికి లోబడి మరల అసత్యములోనికి పోతే నీ దుస్థితి ఘోరమైనది. గనుక సత్యములోనే నిలకడగా అంతము వరకు నిలిచియుండుము. నిత్య జీవ కిరీటమును పొందుదువు.

## 17. ఒకడు క్రీస్తు సంఘము వెలుపల రక్షింపబడగలడా?

**(Can one be saved outside the Church?)**

క్రీస్తు సంఘములో లేకుండా ఒకడు రక్షింపబడగలిగితే రాజ్యమును గూర్చి పాత నిబంధనలో అన్ని ప్రవచనములేల యున్నాయి? ఆ రాజ్యమే క్రీస్తు సంఘమని క్రొత్త నిబంధన చెప్పుచున్నది. "ఆ రాజుల కాలములో పరలోకమందున్న దేవుడు ఒక రాజ్యమును స్థాపించును. దానికెన్నటికిని నాశనము కలుగదు. ఆ రాజ్యము దాని పొందినవారికే గాక మరెవరికిని చెందదు. అది ముందు చెప్పిన రాజ్యము లన్నిటిని పగులగొట్టి నిర్మూలము చేయును గాని అది యుగయుగములు నిలుచును" అని దానియేలు ప్రవచించాడు (దానియేలు 2:44).

తదుపరి బాప్తిస్మమిచ్చు యోహాను వచ్చి "పరలోక రాజ్యము సమీపించియున్నది, మారుమనస్సు పొందుడని యూదయ అరణ్యములో ప్రకటించుచుండెను" (మత్తయి 3:1). "యోహాను చెరపట్టబడిన తరువాత యేసు – కాలము సంపూర్ణమైయున్నది, దేవుని రాజ్యము సమీపించియున్నది. మారుమనస్సు పొంది సువార్తను నమ్ముడని ప్రకటించుచుండెను" (మార్కు 1:14–15).

పేతురు "నీవు సజీవుడగు దేవుని కుమారుడవైన క్రీస్తువు" అని ఒప్పుకొనిన తరువాత యేసు అతనితో "సీమోను బర్‌యోనా నీవు ధన్యుడవు. పరలోకమందున్న నా తండ్రి ఈ సంగతి నీకు బయలుపరచెనే గాని నరులు నీకు బయలుపరచలేదు. మరియు నీవు పేతురువు; ఈ బండ మీద నా సంఘమును కట్టుదును. పాతాళలోక ద్వారములు దాని యెదుట నిలువనేరవని నీతో చెప్పుచున్నాను. పరలోక రాజ్యపు తాళపుచెవులు నీకిచ్చెదను. నీవు భూలోకమందు దేని బంధించుదువో అది పరలోక మందును బంధింపబడును. భూలోకమందు దేని విప్పుదువో అది పరలోక మందును విప్పబడునని చెప్పెను" (మత్తయి 16:16–19).

సంఘములో సభ్యుడు కాకుండ రక్షింపబడిన యెడల సంఘము కొరకు క్రీస్తు ఎందుకు చనిపోయారు? ఎందుకు దానిని ప్రేమించుచున్నారు? మరల దాని యొద్దకు వత్తునని ఎందుకు చెప్పారు? (మత్తయి 16:18). క్రీస్తు సంఘమును ప్రేమించినట్లుగా “పురుషులారా మీరును మీ భార్యలను ప్రేమించుడి” యని ఎందుకు చెప్పబడినది? (ఎఫెసీ 5:23). “దేవుడు తన స్వరక్తమిచ్చి సంపాదించిన తన సంఘమును కాయుటకు పరిశుద్ధాత్మ మిమ్మును దేనియందు అధ్యక్షులనుగా ఉంచెనో ఆ యావత్తు మందను గూర్చియు మీ మట్టుకు మిమ్మును గూర్చియు జాగ్రత్తగా ఉండుడి”. (అపొ.కా. 20:28). క్రీస్తు సంఘమును ప్రేమించి అది కళంకమైనను, ముడతయైనను అట్టిది మరి ఏదైనను లేక పరిశుద్ధమైనదిగాను నిర్దోషమైదిగాను మహిమగలది గాను ఆయన తన యెదుట దానిని నిలువబెట్టుకొనవలెనని” దాని కొరకు తన్ను తాను అప్పగించుకొనెను” (ఎఫెసీ 5:27). “నేను వెళ్లి మీకు స్థలము సిద్ధపరచిన యెడల నేనుండు స్థలములో మీరును ఉండులాగున మరల వచ్చి నా యొద్ద నుండుటకు మిమ్మును తీసికొని పోవుదును” (యోహాను 14:3).

క్రీస్తు సంఘమునకు రక్షకుడు. రక్షింపబడినవారిని ఆయన ఆ సంఘముతో చేర్చును. క్రీస్తు సంఘమునకు శిరస్సయియున్నారు. ఆయనే దాని రక్షకుడు (ఎఫెసీ 5:23). శరీరమైన ఆయన సంఘమునకు క్రీస్తు శిరస్సు (కొలస్స 1:18) మరియు రక్షింపబడిన ప్రతివారిని ప్రభువు తన సంఘముతో చేర్చుచుండెను (అపొ.కా. 2:47).

సంఘములో లేకుండా రక్షింపబడవచ్చు అనుకొంటే సంఘమును గూర్చి బైబిలు ఎందుకు అంతగా చెప్పుచున్నది? దిగువ లేఖనములను చదివి ధ్యానించుము. మత్తయి 16:16–18; అపొ.కా. 2:47; 5:11; 8:1–3; 11:22,26; 12:1–5; 13:1; 14:23–27; 15:3,4,22; 18:22; 20:17–18; రోమా 16:1–5; రోమా 16:16; హెబ్రీ 12:23; ప్రకటన 2:1–18; 3:1,7,14ను చదవండి. అనేక లేఖనములు సంఘము రాజ్యమనియు, శరీరమనియు, క్రీస్తు వధువనియు, దేవుని కుటుంబ మనియు చెప్పుచున్నవి. అందువలన సంఘములో లేకుండా ఒకడు రక్షింపబడలేదు.

క్రీస్తు సంఘము ప్రాముఖ్యము కానియెడల సభ్యులు ఆయన నామమును ధరించాలని ఆయన ఎందుకు చెబుతారు? “ఈ హేతువుచేత పరలోకమందును

భూమి మీదను ఉన్న ప్రతి కుటుంబము ఏ తండ్రిని బట్టి కుటుంబమని పిలువబడు చున్నదో ఆ తండ్రి యెదుట నేను మోకాళ్లూని" ప్రార్థించుచున్నానని పౌలు చెప్పు చున్నాడు (ఎఫెసీ 3:13,14). పేతురు ఇట్లు ప్రసంగించాడు "మీరందరు ఇశ్రాయేలు ప్రజలందరు తెలిసికొన వలసినదేమనగా, మీరు సిలువ వేసినట్టియు, మృతులలో నుండి దేవుడు లేపినట్టియు నజరేయుడైన యేసుక్రీస్తు నామముననే వీడు స్వస్థతనొంది మీ యెదుట నిలుచున్నాడు. ఇల్లు కట్టువారైన మీరు తృణీకరించిన రాయి ఆయనే; ఆ రాయి మూలకు తలరాయి ఆయెను" (అపొ.కా. 4:10-12). "మీకు పెట్టబడిన శ్రేష్ఠమైన నామమును దూషించువారు వీరే కదా?" (యాకోబు 2:7). "క్రీస్తు సంఘములన్నియు మీకు వందనములు చెప్పుచున్నవి" (రోమా 16:16).

సంఘము ప్రాముఖ్యము కాకపోతే మనము ఆయన శరీరమైన సంఘములోనికి బాప్తిస్మము పొందుటయేల? "మనమందరము ఒక్క శరీరములోనికి ఒక్క ఆత్మయందే బాప్తిస్మము పొందియుంటిమి" (1 కొరింథీ 12:13).

సంఘము ప్రాముఖ్యము కాని యెడల దేవుడు క్రీస్తును సంఘముపై శిరస్సుగా ఏలయుంచారు? "మరియు సమస్తమును ఆయన పాదముల క్రింద ఉంచి సమస్తము పైని ఆయనకు సంఘమునకు శిరస్సుగా నియమించెను. ఆ సంఘము ఆయన శరీరము; సమస్తమును పూర్తిగా నింపుచున్న వాని సంపూర్ణతయైయున్నది" (ఎఫెసీ 1:22,23).

సంఘము ఆయన శరీరముగాను, క్రీస్తు దాని శిరస్సుగాను ఎందుకు పోల్చబడి నట్లు? దేనికైనా దాని శిరస్సు ప్రాముఖ్యము కాదని మనలో ఎవరు చెప్పజాలరు. అదే రీతిగా శిరస్సు యొక్క శరీరము కూడ ప్రాముఖ్యము కాదని ఎవరు చెప్పజాలరు. దేవుడు ఇవ్విధమైన ఉదాహరణను మనకు చిత్రీకరించినప్పుడు ఆయన వర్తమాన మును అపార్థము చేసికొనజాలమని ఆయన ఎరుగును క్రీస్తు శరీరమైన సంఘము ఈ లోకమంతటిలో నున్న వాటికంటే ప్రాముఖ్యమైనది.

# 18. ఏ సంఘము సరియైనది?

## (Which Church is Right?)

ఈ లోకములో అనేక సంఘాలున్నాయి. అయితే వీటన్నిటిలో దేవుని గుర్తింపు పొందినది ఒకే ఒక్క సంఘమున్నది. "సంఘమునకు ఆయనే శిరస్సు" (కొలస్స 1:18). "శరీరమొక్కటే, ఆత్మయు ఒక్కడే. ఆ ప్రకారమే మీ పిలుపు విషయమై ఒక్కటే నిరీక్షణ యందుండుటకు పిలువబడితిరి. ప్రభువు ఒక్కడే, విశ్వాసమొక్కటే, బాప్తిస్మ మొక్కటే, అందరికి తండ్రియైన దేవుడు ఒక్కడే. ఆయన అందరికి పైగా ఉన్నవాడై అందరిలోను వ్యాపించియున్నాడు" (ఎఫెసీ 4:4-6). గనుక సరియైన సంఘము ఒకే ఒక్కటి యున్నది. అయితే అది యేది?

1. అది క్రీస్తు నిర్మించినది. "మరియు నీవు పేతురువు. ఈ బండమీద నా సంఘమును కట్టుదును. పాతాళలోక ద్వారములు దాని యెదుట నిలువనేరవని" యేసు పేతురుతో చెప్పెను (మత్తయి 16:18).

2. అది యెరూషలేములో ప్రారంభమాయెను. "యెరూషలేము మొదలుకొని సమస్త జనములలో ఆయన పేరట మారుమనస్సు పాపక్షమాపణయు ప్రకటింప బడునని వ్రాయబడియున్నది" (లూకా 24:47).

3. అది క్రీ॥శ॥ 33వ సంవత్సరములో ఆరంభమాయెను (అపొ.కా. 2 అధ్యా)

4. అది క్రీస్తు నామమును ధరియించును. "అటువలె మీరు క్రీస్తు యొక్క శరీరమై యుండి వేరు వేరుగా అవయవములైయున్నారు" (1 కొరింథీ 12:27). "మరియు సమస్తమును ఆయన పాదముల క్రింద ఉంచి సమస్తముపైని ఆయనను సంఘమునకు శిరస్సుగా నియమించెను. ఆ సంఘము ఆయన

శరీరము, సమస్తమును పూర్తిగా నింపుచున్నవాని సంపూర్ణతయైయున్నది" (ఎఫెసీ 1:22-23).

5. దానిపై క్రీస్తు శిరస్సుగా ఉండి పాలించుచున్నారు: "సంఘము అను శరీరము నకు ఆయనే శిరస్సు. ఆయనకు అన్నిటిలో ప్రాముఖ్యము కలుగు నిమిత్తము ఆయన ఆదియైయుండి మృతులలో నుండి లేచుటలో ఆది సంభూతుడాయెను" (కొలస్స1:18).

6. దానిని క్రీస్తు తన స్వరక్తమిచ్చి కొన్నారు. "దేవుడు తన స్వరక్తమిచ్చి సంపాదించిన తన సంఘమును కాయుటకు పరిశుద్ధాత్మ మిమ్మును దేనియందు అధ్యక్షులనుగా ఉంచెనో ఆ యావత్తు మందను గూర్చియు, మీ మట్టుకు మిమ్మును గూర్చియు జాగ్రత్తగా ఉండుడి" (అపొ.కా. 20:28)

7. క్రీస్తు దానికొరకు చనిపోయెను. "పురుషులారా మీరును మీ భార్యలను ప్రేమించుడి; క్రీస్తు కూడ సంఘమును ప్రేమించి... వాక్యముతో ఉదకస్నానము చేత దానిని పవిత్రపరచి పరిశుద్ధపరచుటకై తన్ను తాను అప్పగించుకొనెను" (ఎఫెసీ 5:25).

8. క్రీస్తే దానికి రక్షకుడైయున్నారు. "క్రీస్తు సంఘమునకు శిరస్సైయున్నలాగున పురుషుడు భార్యకు శిరస్సయి యున్నాడు" (ఎఫెసీ 5:23).

9. అది క్రీస్తుచే నిర్మించబడినది. "మరియు నీవు పేతురువు; ఈ బండమీద నా సంఘమును కట్టుదును, పాతాళలోక ద్వారములు దాని యెదుట నిలువేరవని" యేసుక్రీస్తు పేతురుతో చెప్పెను (మత్తయి 16:18). "వేయబడినది తప్ప మరియొక పునాది ఎవడును వేయనేరడు. ఈ పునాది యేసుక్రీస్తే" (1 కొరింథీ 3:11).

10. దాని సభ్యులు క్రైస్తవులు అని పిలువబడుదురు. "మొట్టమొదట అంతియొకయలో శిష్యులు క్రైస్తవులనబడిరి" (అపొ.కా. 11:26). "మరి ఎవనివలనను రక్షణ

కలుగదు; ఈ నామముననే మనము రక్షణ పొందవలెను గాని ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము" (అపొ.కా. 4:12).

11. అది క్రీస్తు యొక్క ఆత్మీయ శరీరమని పిలువబడెను. "మరియు సమస్తమును ఆయన పాదముల క్రింద ఉంచి, సమస్తముపైనను ఆయనను సంఘమునకు శిరస్సుగా నియమించెను. ఆ సంఘము ఆయన శరీరము, సమస్తమును పూర్తిగా నింపుచున్నవాని సంపూర్ణతయైయున్నది" (ఎఫెసీ 1:22-23).

12. ఆయన శరీరమైన సంఘము: "శరీరమొక్కటే, ఆత్మయు ఒక్కడే, ఆ ప్రకారమే మీ పిలుపు విషయమై ఒక్కటే నిరీక్షణ యందుండుటకు పిలువబడితిరి" (ఎఫెసీ 4:4).

13. రక్షింపబడిన వారు దానితో చేర్చబడుదురు. అదియే క్రీస్తు సంఘము. క్రైస్తవులైన వారు "ఆనందముతోను, నిష్కపటమైన హృదయముతోను ఆహారము పుచ్చు కొను చుండిరి. మరియు ప్రభువు రక్షణ పొందుచున్న వారిని అనుదినము వారితో (అనగా సంఘముతో) చేర్చుచుండెను" (అపొ.కా. 2:47).

14. దానికొరకే క్రీస్తు మరల వచ్చుచున్నారు : "క్రీస్తు కూడ సంఘమును ప్రేమించి అది కళంకమైనను, ముడతయైనను అట్టిది మరి యేదైనను లేక, పరిశుద్ధ మైనదిగాను, నిర్దోషమైనదిగాను, మహిమగల సంఘముగాను ఆయన తన యెదుట దానిని నిలువబెట్టుకొనవలెనని, వాక్యముతో ఉదకస్నానము చేత దాని పవిత్రపరచి పరిశుద్ధపరచుటకై దాని కొరకు తన్ను తాను అప్పగించు కొనెను" (ఎఫెసీ 5:27).

క్రొత్త నిబంధనలో మనము చదువుచున్న సంఘము ఒక ప్రత్యేకమైన ప్రజలు, వారు క్రీస్తు నామమును ధరింతురు. క్రొత్తనిబంధన మాదిరి ననుసరించి ఆరాధన చేతురు. మొదటి శతాబ్దములో చెప్పబడిన క్రైస్తవులవలె జీవిస్తూ, బోధిస్తూ,

పనిచేయుచు, ఆదిమ సంఘమువలె యుందురు. మతశాఖలకు చెందినవారు కారు, సరిగదా మతశాఖల గొడుగు క్రింద చేరరు. మతశాఖల వారు వివిధ నామములను ధరింతురు, వివిధములుగా ఆరాధింతురు. ఒండొరుల బోధకు భిన్నమైనవి బోధింతురు, ఆచరింతురు, పలు విధ రక్షణ సంకల్పములను బోధింతురు. అన్ని సంఘములు ఒక్కటేయని చెప్పే సాతాను బోధవలన మోసపడవద్దు. రక్షింపబడాలంటే నీవు సంఘ సభ్యుడవు కానవుసరం లేదనే వారి బోధకు మోసపోవద్దు. క్రీస్తు సంఘము సంకుచితమైనదని చెప్పేవారి మాటలు నమ్మవద్దు. రక్షింపబడాలంటే మనం క్రీస్తు సంఘములో యుండాలి, దీనిని ఆయన తన వాక్యములో మనకు విశదీకరించారు.

# 19. క్రొత్త నిబంధన బాప్తిస్మము

## (New Testment Baptism)

బాప్తిస్మము బైబిలు అంశమైయున్నది, బైబిలు లేని యెడల బాప్తిస్మమను క్రియను గూర్చి మనకు ఏమియు తెలియకయుందుము. గనుక దేవుడే దానికి కర్తయని భావించవలెను. దానిని తన వాక్యము ద్వారా ఆయన మనకు బయలుపరచ నుద్దేశించెను అందువలన దాని సత్యమును గ్రహించుటకు మనము ప్రోత్సహించబడవలెను.

1. ఒక్కటే బాప్తిస్మము ఉన్నది. ఎఫెసీ 4:5లో పౌలు యిట్లు చెప్పుచున్నాడు. "ప్రభువు ఒక్కడే, విశ్వాసమొక్కటే, బాప్తిస్మము ఒక్కటే". వేరే కొన్ని బాప్తిస్మములుండెను గాని, క్రీ॥శ॥ 61 లేక 65 సంవత్సరము నాటికి ఒక్కటే బాప్తిస్మము ఉండెనని ఆత్మావేశ లేఖికుడు వ్రాసెను. మానవుడు తరువాత కొన్నిటిని కలిపెను గాని యిట్టిది లేఖనములకు కేవలము వ్యతిరేకముగనున్నది.

2. బాప్తిస్మము యొక్క అర్థము – కొలస్స 2:12లో యీలాగున వ్రాయబడెను. "మీరు బాప్తిస్మమందు ఆయనతో కూడ పాతిపెట్టబడినవారై ఆయనను మృతులలో నుండి లేపిన దేవుని ప్రభావమందు విశ్వసించుట ద్వారా ఆయనతో కూడ లేచితిరి", మరల "క్రీస్తు యేసులోనికి బాప్తిస్మము పొందిన మనమందరము ఆయన మరణము లోనికి బాప్తిస్మము పొందితిమని మీరెరుగరా? కాబట్టి తండ్రి మహిమ వలన క్రీస్తు మృతులలో నుండి యేలాగు లేపబడెనో, అలాగే మనమును నూతన జీవము పొందినవారమై నడుచుకొనునట్లు మనము బాప్తిస్మము వలన మరణములో పాలు పొందుటకై ఆయనతో కూడ పాతిపెట్టబడితిమి (రోమా 6:3–4). గనుక బాప్తిస్మము ఒక సమాధి. ఇది చిలకరింపు కుమ్మరింపు అను వాటిని తక్షణమే తొలగించుచున్నది.

3. బాప్తిస్మము ఒక నీటి సమాధి. బాప్తిస్మమొక సమాధి మాత్రమే గాక అది నీటిలో సమాధియని అపో.కా. 8వ అధ్యాయము బోధించుచున్నది. ఐతియోపియా దేశస్థుడైన నపుంసకుడు మార్పు చెందినపుడు “వారు త్రోవలో వెళ్లుచుండగా నీళ్ళున్న యొక చోటికి వచ్చినపుడు నపుంసకుడు ఇదిగో నీళ్ళు, నాకు బాప్తిస్మమిచ్చుటకు ఆటంకమేమని అడిగి రథము నిలుపుమని ఆజ్ఞాపించెను. ఫిలిప్పు నపుంసకుడు యిద్దరును నీళ్ళలోనికి దిగిరి. అంతట ఫిలిప్పు అతనికి బాప్తిస్మమిచ్చెను. వారు నీళ్ళలో నుండి వెడలి వచ్చినపుడు ప్రభువు ఆత్మ ఫిలిప్పును కొనిపోయెను. నపుంసకుడు సంతోషించుచు తన త్రోవను వెళ్ళెను” (అపో.కా. 8:36-39).

4. బాప్తిస్మము పాపక్షమాపణ కొరకైయున్నది. “మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి. అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరమును పొందుదురు” (అపో.కా. 2:38; 22:16ను  కూడా చదువుము.

5. బాప్తిస్మము రక్షించును. “నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడుదును. నమ్మన వానికి శిక్ష విధింపబడును” అని క్రీస్తు చెప్పెను. (మార్కు 16:16). “దానికి సాదృశ్యమైన బాప్తిస్మము యిప్పుడు మిమ్మును రక్షించుచున్నది. అదేదనగా శరీర మాలిన్యము తీసివేయుట కాదుగాని యేసుక్రీస్తు పునరుత్థాన మూలముగా దేవుని విషయము నిర్మలమైన మనస్సాక్షి నిచ్చు ప్రత్యుత్తరమే” (1 పేతురు 3:21). బాప్తిస్మము ఎప్పుడు రక్షించును? ఆయన ఆజ్ఞాపించిన రీతిగా ఎవడు ప్రభువునందు విశ్వాస ముంచి, మారుమనస్సు పొంది, ఆయనను ఒప్పుకొని బాప్తిస్మము పొందునో అప్పుడు అది రక్షించును (అపో.కా. 10:48). అప్పుడే గాని అంతకు ముందు కాదు.

6. బాప్తిస్మము ఒకని క్రీస్తులోనికి తెచ్చును “యేసు క్రీస్తు నందు మీరందరు విశ్వాసము వలన దేవుని కుమారులైయున్నారు. క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిన మీరందరు క్రీస్తును ధరించుకొనియున్నారు” (గలతీ 3:26,27; రోమా 6:3,4ను కూడా చదువుము.

7. బాప్తిస్మము ఒకని సంఘములోనికి తెచ్చును. “ఏలయనగా యూదులమైనను, గ్రీసు దేశస్థులమైనను, దాసులమైనను, స్వతంత్రులమైనను, మనమందరము ఒక్క శరీరములోనికి ఒక్క ఆత్మయందే బాప్తిస్మము పొందితిమి. మనమందరము ఒక్క ఆత్మయందే బాప్తిస్మము పొందితిమి. మనమందరము ఒక్క ఆత్మను పానము చేసిన వారమైతిమి” (1 కొరింథీ 12:13). ఆ శరీరమే సంఘము (కొలస్స 1:18; ఎఫెసీ 1:22,23)

8. బాప్తిస్మము క్రొత్త జన్మను కలిగించును. “యేసు యిట్లనెను ఒకడు నీటి మూలముగాను, ఆత్మమూలముగాను జన్మించితేనే గాని దేవుని రాజ్యములో ప్రవేశింప లేడని నీతో చెప్పుచున్నాననెను” (యోహాను 3:5)

9. బాప్తిస్మములో యేసుక్రీస్తు యొక్క మరణ సమాధి, పునరుత్థానముల సాదృశ్యము కలదు. రోమా 6వ అధ్యాయము చదువుము.

పైన చెప్పబడిన వాక్యములను బట్టి రక్షింపబడుటకు బాప్తిస్మము చాలా ప్రాముఖ్య మని విపుల పరచబడినది. అట్టి వచనములనేకములు యింకను చెప్పుకొనవచ్చును. గాని నీవు దేవుని ఆజ్ఞానుసారముగ బాప్తిస్మము పొందితివా? లేని యెడల నీవు తప్పనిసరిగ పొందవలెను.

# ౨౦. గృహ సంఘము

## (A Home Church)

లేఖనములలో కనబడు క్రీస్తు సంఘము సువార్త వలన పిలువబడిన వారి సమూహమైయున్నది. వారు క్రీస్తుచే రక్షింపబడినవారు. ఎక్కడైనా క్రైస్తవులు కొందరు ఉంటే వారు క్రమము తప్పకుండా కూడుకొందురు. ప్రభువు పనిచేయుటకును, సువార్త వ్యాప్తి కొరకును, దేవుని ఆరాధించుటకును కూడుకొందురు. ఎక్కడైనా స్థానికముగా కూడుకొనుచున్న యెడల వారక్కడి స్థానిక సంఘమవుదురు.

క్రొత్త నిబంధన యంతటిలోను వారు ఒక భవనములో కూడుకొనుచున్నట్లు చెప్పబడలేదు. అది ఆసక్తిజనక వాస్తవము. పలు ప్రదేశములలో యున్న స్థానిక సంఘములను గూర్చి మనము చదువుదుము. అయితే అక్కడ కూడా కూడుకొనుచున్న సంఘములను గూర్చి వారు గృహములలోనో లేక ఆ పట్టణములోనో కూడుకొనుచున్న సంఘమని మనకు తెలియజేయబడినది.

ఉదాహరణకు పౌలు రోమాలో యున్న సహోదరులకిట్లు వ్రాసాడు. "క్రీస్తు యేసునందు నా జతపనివారైన ప్రిస్కిల్లకును అకులకును వందనములు చెప్పుడి. వారు నా ప్రాణము కొరకు తమ ప్రాణము నిచ్చుటకైనను తెగించిరి. మరియు వారి యింటనున్న సంఘమునకు వందనములు చెప్పుడి. నేను మాత్రము కాదు అన్య జనులలోని సంఘముల వారందరు వీరికి కృతజ్ఞులైయున్నారు. ఆసియాలో క్రీస్తుకు ప్రధమఫలమైన నా ప్రియుడగు ఎపైనెటుకు వందనములు" (రోమా 16:3-5).

కొరింథులోని వారికిట్లు చెప్పాడు – "అకుల ప్రిస్కిల్ల అను వారును, వారి యింట నున్న సంఘమును మీకు అనేక వందనములు చెప్పుచున్నారు" (1 కొరింథీ 16:19). ఫిలేమోనుకు వ్రాయుచు పౌలు ఇట్లు తెలియజేసాడు. – "క్రీస్తుయేసు ఖైదీయైన పౌలును, మా ప్రియుడును జతపనివాడునైన ఫిలేమోనుకు మన సహోదరి

యైన అర్ఖిప్పునకును నీయింటనున్న సంఘమునకును శుభమని చెప్పి వ్రాయునది. మన తండ్రియైన దేవుని నుండియు ప్రభువైన యేసుక్రీస్తు నుండియు కృపయు సమాధానమును మీకు కలుగునుగాక" (ఫిలేమోను 1:1-3).

పౌలును, మిగతా లేఖకులును ఒక స్థానిక సంఘమునకున్న ఆస్థిని గూర్చి ఎన్నడు ఎందుకు చెప్పలేదు? వారి భవనములను (ఆలయములను) గూర్చి ఎన్నడు ఎందుకు చెప్పలేదు? ఆ స్థానిక సంఘములకట్టివి యేమీ లేవని దీని యర్థమా? బహుశా నేడు మనవలె అట్టి స్థిరాస్థులు యేమీ లేవేమో! సంఘము అప్పటికింకా యౌవన దశలోనే యున్నది మరియు వారి సంఖ్య పరిమితముగానే ఉండి యుండెను. మరియు పేదవారు క్రైస్తవులయ్యారు. వారు విపరీతమైన శ్రమలనెదుర్కొనుచున్నారు. అందువలన వారు తమ స్వంత ఆలయములను నిర్మించుకొనుటకు వీలుపడలేదేమో! వారు సభ్యుల గృహములలో కూడుకొనుట ప్రారంభించారు.

సంఘము క్రమము తప్పకుండా కూడుకొనే వారని మనకు తెలియును (అపో.కా. 20:7, 1 కొరింథీ 16:2). మరియు సమాజముగా కూడుట మానకూడదని క్రైస్తవులు హెచ్చరిక పొందారు (హెబ్రీ 10:25). కొరింథీయులు సంఘముగా కూడుకొని వచ్చుటను పౌలు చెబుతాడు. క్రైస్తవులు కూడుకొనినప్పుడు సంఘము కూడుకొనెనన్న మాట. వారెక్కడ కూడుకొనేవారో మనకు తెలియదు. వారు భోజనము చేయుటకు ఇండ్లు కలిగియుండిరి గనుక ప్రభురాత్రి భోజనము కొరకు ఏదో ఒక చోట కూడుకొను చుండిరి. అట్లు చేయుచు ప్రభువు బోధకు లోబడుచుండిరి. వారు ప్రత్యేకముగా రొట్టె విరుచుటకు ఒకచోట తప్పక కూడుకొనుచుండిరి (1 కొరింథీ 11:17-22).

ఒక సందర్భములో పౌలు సబ్బాతు నాడు ఫిలిప్పయి పట్టణములో నది ఒడ్డున వున్న ప్రార్థన కొరకు కూడియున్న కొంతమందిని కనుగొంటాడు. ఆరాధించుచున్న లూదియ అను స్త్రీని అక్కడ అతడు కనుగొని ఆమెకు క్రీస్తును గూర్చి బోధించగా, ఆమెయు ఆమె యింటివారును బాప్తిస్మము పొందిరి. వారు ప్రభువుకు లోబడిరి. (అపో.కా. 16:12-15). తదుపరి పౌలు, సీలలు సువార్త చాటుచున్నందున ఆ పట్టణములో చెరసాలలో వేయబడిరి. అద్భుత రీతిగా వారు చెరనుండి విడిపింప

బడగా వారు ఆ చెరసాల అధిపతికి అతని యింటి వారికి సువార్త బోధించగా అతడు అతని యింటి వారు బాప్తిస్మము పొందిరి (అపో.కా. 16:16-34).

అపో.కా. 17లో పౌలు ఏథెన్సులోని అరెయొపగు స్థలములో బోధించెను. అపో.కా. 18లో అతడు వివిధ సమాజ మందిరములలో బోధించగా అనేక యూదులు క్రీస్తులోనికి మార్పుజెందిరి. వారు ఆరాధించుటకు సమాజమందిరములలో కూడు కొనుచుండిరి. యెరూషలేములో సంఘ పెద్దలతో పౌలు కలసికొన్నట్లు మనము చదువగలము. గాని వారెక్కడ కూడుకొనిరో ఆ స్థలమును గూర్చిన సమాచారము యేమీ లేదు. వారు బహుశ యాకోబు యింట కూడుకొనియుండవచ్చు (అపో.కా. 21:18). అక్కడ నుండి పౌలు రోమాకు వెళ్లుచు పొతియొలీకి వచ్చి అక్కడ సహోదరు లతో వారము దినములు గడిపాడు (అపో.కా. 28:13,14). అన్ని రోజులు అక్కడ గడిపాడంటే ఆరాధన దినము వరకు అక్కడ గడిపాడనుకొనవచ్చును. అయితే వారెక్కడ కూడుకొన్నారో మనకు తెలియదు. బహుశా ఒక సహోదరుని యింట కూడుకొని యుందురు. గనుక ప్రజలు ఎక్కడ కనబడినను వారికి సువార్త బోధింపబడినది మరియు సంఘము ఆయా సభ్యులయింట కూడుకొనేవారు.

అయితే ఒక వూరిలోయున్న స్థానిక సంఘము ఆలయ నిర్మాణము కొరకు స్థలమును కొనుట తప్పుకాదు. ఒక భవనమును నిర్మించుకొనుట తప్పుకానేకాదు. అయితే ఒక ఆలయము కలిగియుండుట అత్యవుసరము కాదు, కొన్నిచోట్ల అది లేకపోతేనే మేలనిపించును. నాడున్న సంఘమువలె నేడున్న సంఘమును కూడుకొనే స్థలము దగ్గరకు వచ్చేసరికి అనేక సంగతులు సాధ్యమగును. అది ఒక హాలులోనో, స్కూలు బిల్డింగులోనో, ఒక చెట్టు క్రిందనో లేదా ఎవరైనా యింటిలోనో కూడుకొన వచ్చును. ఎక్కడ కూడుకొనినను స్థానిక సభ్యులకది బహు అనుకూల ప్రదేశము కావలెను. ఈ మాటలు ఇప్పుడు వింతగానేయుండును గాని, అనేక దేశాల్లోను, పట్టణాల్లోను సంఘము బాల్యదశలోయున్నందున వారికి స్వంత ఆలయములు లేవు.

సంఘము ఒకరి యింట్లో కూడుకొనిచుయుంటే అనేక లాభములు కలవు. కొందరు పెద్ద ఆలయములలో కూడుకొనుటకు అలవాటుపడియుండ వచ్చును.

గృహములో కూడుకొంటే వ్యక్తిగత, సానుకూల వాతావరణం ఉంటుంది. హాజరైన పురుషులందరు ఆయా కార్యక్రమములలో పాలుపొందుటకు అవకాశం లభిస్తుంది. ఆయా కుటుంబ సభ్యులు తమ మిత్రులను ఇట్టి గృహ కూడికలకు ఆహ్వానించవచ్చును. ఆదివారమున వచ్చే చందా స్వల్పమే కావచ్చుగాని యింట కూడుకొనే సంఘాలకు పెద్ద ఖర్చులు ఉండకపోవచ్చును. అయితే కాలము గడుచు కొలది సంఘము అభివృద్ధి జెందుచుండగా వారొక ఆలయమును నిర్మించుకోవాలో వద్దో అను విషయంపై వారు ఒక నిర్ణయము నకు రావచ్చును. అయినను ఒక స్థానిక సంఘము ఆలయ మును కలిగి యుండుట ప్రాధాన్యము కాదు.

ఒక యింటిలో ఆరాధనకు కూడుకొనుట వలన సహోదరులు తాము నివాసము వుండే స్థలమునకు దగ్గరలోనే కూడుకొనవచ్చును. అందువలన రానుపోను ఖర్చులు తగ్గించుకొనవచ్చును. ఈ పని అభివృద్ధిజెందుచు వ్యాపించుచుండగా ఇంకా అనేక గృహ సంఘాలను స్థాపించవచ్చును. సభ్యులందరు క్రమము తప్పకుండా కూడుకొను టకు యిది వీలగును. సంఘమంతయు కలసి పనిచేయుటకు, మంచి ఫలితములు సాధించుటకు సన్నిహిత సహవాసము దోహదపడును.

స్థానిక సంఘము సభ్యులలో ఒకరి యింట కూడుకొనవలసివస్తే ఎవరి యింట? అనే ప్రశ్న రావచ్చును. అయితే యిది సభ్యుల మనోభావాలపై ఆధారపడియుండును. కూడుకొనేయిల్లు యొక్క విస్తీర్ణము, దాని అనుకూల ప్రదేశము వగయిరాలు పరిగణ లోనికి తీసికొనవలెను. అయితే సంఘము ఎవరి యింట కూడుకొనుచున్నదో ఆ యింటి వారిది అయిపోదు. ఒకవేళ ఆ యింటివారు కొంతకాలము ఎక్కడికైనా వెళ్లవలసివస్తే, అనుకూలమైన వేరొకరియింట కూడుకొనవచ్చును. సంఘము ఎవరి దైనా ఒక యిల్లు కాదు. సంఘము క్రీస్తుకే చెందును. ఆయనే సంఘము యొక్క శిరస్సును, రక్షకుడును.

దేవుని ప్రజలు ఒక యింట కూడుకొనుచున్నారంటే అది ఎంత ఘనత? సంఘములో యున్న అనేక దీవెనలతో పాటు ఇదియు కూడ మనం చెప్పుకోదగిన దీవెనయే!.

# 21. సంఘ చరిత్ర

## (History of the Church)

అపొస్తలుల కార్యములు 2వ అధ్యాయములో క్రీస్తు సంఘ స్థాపన కొరకు లేదా ఆయన రాజ్యారంభము కొరకు సమస్తము సంసిద్ధమైయున్నట్లు మనము చూడగలము. అపొస్తలులందరు యెరూషలేములోయుండిరి. పరిశుద్ధాత్మ వారిపై దిగెను. పెంతెకోస్తు నాచరించుటకు అనేక జనములలో నుండి వచ్చిన వారక్కడ యుండిరి. పేతురును, మిగిలిన అపొస్తలులును లేచి యోవేలు ప్రవక్త ద్వారా చెప్పబడిన సంగతి యిదే యని ప్రకటించిరి. క్రీస్తు చనిపోయెను గనుక అంత్యదినములారంభమాయెను; మారుమనస్సు, పాపక్షమాపణలు ప్రకటించబడెను. సువార్త ప్రకటింపబడగా ఇంచు మించు మూడువేల మంది విని బాప్తిస్మము పొందిరి. వారిని ప్రభువు తన సంఘముతో చేర్చెను. అప్పుడు సువార్త యెరూషలేము నుండి యూదయ సమరయ దేశముల యందంతటను, భూదిగంతముల వరకును, ఆకాశము క్రిందయున్న సర్వ జనాంగ ములు, సర్వసృష్టి వినునంత వరకును ప్రకటింపబడెను. (అపొ.కా. 1:8; మత్తయి 28:19-20; మార్కు 16:15,16; కొలస్స 1:23).

అపొస్తలుల కాలములో సంఘము బహుగా అభివృద్ధి చెందెను అది త్వరగా వ్యాప్తి చెందెను. పౌలు మార్పుచెందిన తరువాత, యూదులకు మాత్రమే గాక అన్యజనులకును సువార్త బోధించుచు అతడు మూడు ముఖ్య ప్రయాణములు చేసెను. అందువలన ఆసియాలోను, ఐరోపాలోను అనేకులు మార్పుచెందిరి. మరియు క్రీస్తు సంఘములనేకములు స్థాపించబడెను. అయితే గొప్ప హింస కలిగినందున ఇది తేలికగా జరుగలేదు. మొదట యెరూషలేమునందున్న సంఘమునకు గొప్ప హింస కలిగెను. గనుక శిష్యులు అనేక ప్రాంతములలోనికి చెదిరిపోయిరి. చెదిరిపోయిన

వారు సువార్త వాక్యమును ప్రకటించుచు సంచారము చేసిరి (అపొ.కా. 8:1-4). కాలము గడిచిన కొలది, రోమీయులు వారి ప్రతి సమస్యలకు క్రైస్తవులను నిందించిరి. సరిగదా రోమా పట్టణములోను, వారి సామ్రాజ్యమందంతటను యున్న క్రీడా స్థలము లలో క్రైస్తవులను ఘోరముగ హింసించుచు ఆనందించిరి. చివరకు పౌలు కూడా పట్టుబడి తీర్పు కొరకు రోమాకు కొనిపోబడెను. యోహాను తప్ప అపొస్తలులందరును క్రీస్తు నామము కొరకు హతసాక్షులైరియని చరిత్ర చెప్పుచున్నది. అంతేకాదు వందల కొలది వేల కొలది బహుశ లక్షల కొలది క్రైస్తవులు కూడ తమ ప్రాణములను కోల్పోయిరి.

హింసలు కలుగుచున్నను సంఘము అభివృద్ధి చెంది వ్యాపించెను. సంఘమునకు కలిగిన గొప్ప నష్టము హింసల వలన కలుగలేదు గాని, సంఘము లోపల నుండియే కలిగెను. విశ్వాస భ్రష్టత్వము జరుగునని అపొస్తలుడైన పౌలు ముందుగానే హెచ్చరించెను. అనగా క్రీస్తు సంఘ సభ్యులనేకులు అసత్యమార్గములోనికి తొలగిపోవు దినము వచ్చుచున్నదని అతడు హెచ్చరించెను. అతని మాటలనిప్పుడు గమనించుదము.

"సహోదరులారా, ప్రభువు దినమిప్పుడే వచ్చియున్నట్లుగా ఆత్మ వలననైనను మాట వలననైనను, మా యొద్ద నుండి వచ్చినదని చెప్పిన పత్రిక వలననైనను, ఎవడైనను చెప్పిన యెడల మీరు త్వరపడి చంచలమనస్కులు కాకుండ వలెననియు, బెదరకుండ వలెననియు, మన ప్రభువైన యేసుక్రీస్తు రాకడను బట్టియు వేడుకొను చున్నాము. మొదట భ్రష్టత్వము సంభవించి నాశన పాత్రుడగు పాప పురుషుడు బయలుపడితేనే గాని ఆ దినము రాదు. ఏది దేవుడనబడునో, ఏది పూజింపబడునో, దానినంతటిని ఎదిరించుచు, దానికంతటికి పైగా వాడు తన్ను తానే హెచ్చించు కొనుచు, తాను దేవుడనని తన్ను కనుపరచుకొనుచు, దేవుని ఆలయములో కూర్చుం డును గనుక ఏవిధముగానైనను ఎవడును మిమ్మును మోసపరచనియ్యకుడి. నేనింకను మీయొద్ద నున్నప్పుడు ఈ సంగతులను మీతో చెప్పినది మీకు జ్ఞాపకము లేదా? కాగా వాడు తన సొంతకాలమందు బయలుపరచ బడవలెనని వానిని అడ్డగించునది ఏదో అది మీరెరుగుదురు. ధర్మవిరోధ సంబంధమైన మర్మము ఇప్పటికే క్రియ

చేయుచున్నది. గాని యిదివరకు అడ్డగించుచున్నవాడు మధ్య నుండి తీసివేయబడు వరకే అడ్డగించును. అప్పుడా ధర్మవిరోధి బయలుపరచబడును. ప్రభువైన యేసు తన నోటి యూపిరి చేత వానిని సంహరించి తన ఆగమన ప్రకాశము చేత నాశనము చేయును. నశించుచున్నవారు తాము రక్షింపబడుటకై సత్యము విషయమైన ప్రేమను అవలంభింపక పోయిరి గనుక, వాని రాక అబద్ధ విషయమైన సమస్త బలముతోను దుర్నీతిని పుట్టించు సమస్త మోసముతోను, నశించుచున్న వారిలో సాతాను కనబరచు బలమును అనుసరించియుండును. ఇందుచేత సత్యమును నమ్మక దుర్నీతియందు అభిలాష గల వారందరును శిక్షావిధి పొందుటకై అబద్ధమును నమ్మునట్లు మోసము చేయు శక్తిని దేవుడు వారికి పంపుచున్నాడు" (2 థెస్స. 2:1-12).

ఆ దుర్నీతి అప్పటికే క్రియ చేయుట మొదలిడెనని పౌలు చెప్పునది గమనించుము. ఇంకా అతడిట్లనుచున్నాడు. "అయితే కడవరి దినములలో కొందరు అబద్ధికుల వేషధారణ వలన మోసపరచు ఆత్మలయందును, దయ్యముల బోధయందును లక్ష్య ముంచి విశ్వాస భ్రష్టులగుదురని ఆత్మ తేటగా చెప్పుచున్నాడు. ఆ అబద్ధికులు వాత వేయబడిన మనస్సాక్షిగలవారై వివాహము నిషేధించుచు సత్య విషయమైన అనుభవ జ్ఞానము గల విశ్వాసులు కృతజ్ఞతాస్తుతులు చెల్లించి పుచ్చుకొను నిమిత్తము దేవుడు సృజించిన ఆహార వస్తువులను కొన్నిటిని తినుట మానవలెనని చెప్పుదురు" (1తిమోతి 4:1-3).

ఎఫెసులో యున్న సంఘ పెద్దలతో మాట్లాడుచు, పౌలు ఇట్లనెను. "దేవుడు తన స్వరక్తమిచ్చి సంపాదించిన తన సంఘమును కాయుటకు పరిశుద్ధాత్మ మిమ్మును దేనియందు అధ్యక్షులుగా ఉంచెనో ఆ యావత్తు మందను గూర్చియు, మీ మట్టుకు మిమ్మును గూర్చియు జాగ్రత్తగా ఉండుడి. నేను వెళ్ళిపోయిన తరువాత క్రూరమైన తోడేళ్లు మీలో ప్రవేశించునని నాకు తెలియును; వారు మందను కనికరింపరు. మరియు శిష్యులను తమవెంట ఈడ్చుకొని పోవలెనని వంకర మాటలు పలుకు మనుష్యులు మీలోనే బయలుదేరుదురు. కావున నేను మూడు సంవత్సరములు రాత్రింబగళ్ళు కన్నీళ్ళు విడుచుచు ప్రతి మనుష్యునికి మానక బుద్ధి చెప్పితినని మీరు జ్ఞాపకము చేసికొని మెలకువగా ఉండుడి" (అపొ.కా. 20:28-31).

పౌలు హెచ్చరించిన రీతిగానే, సంఘములో యున్న వారే కొందరు క్రీస్తు అనుచరులను అసత్యములోనికి ఈడ్చుకొని పోవుట మొదలిడిరి. ఈ భ్రష్టత్వము సంఘ పాలన పద్ధతిపై జరిపిన తిరుగుబాటు ద్వారా మొదలిడెనని చరిత్ర చెప్పుచున్నది. ప్రతి స్థానిక సంఘము అందున్న పెద్దలు, పరిచారకులతో బాటు స్వతంత్రము కలిగి యుండవలెననెడిది ప్రభువు చిత్తము. అయితే కొంత కాలమగుసరికి అనేక స్థానిక సంఘములు ఒకే ఒక్క పెద్దను మిగిలిన వారందరిపై ఉన్నతముగ నియమించిరి. ఇట్లు హెచ్చింపబడిన యతనిని అనేక సంఘములపై అధికారము గలవానిగ చేసిరి. ఇది చివరకు సంఘ మంతటిపై సార్వజనిక అధ్యక్షతకు దారితీసినది. ఇదంతయు ఒకే రోజున జరుగలేదు గాని అనేక సంవత్సరముల కాలములో జరిగెను. అందువలన క్రీ॥శ॥ 606 నాటికి మొదటి సార్వజనిక అధ్యక్షుడు లేక పోపు అనునతడు విశ్వాస భ్రష్టత్వములో యున్న సంఘమునకు శిరస్సుగా నియమింపబడెను. తత్ఫలితమే ఈనాడు మనమెరిగిన రోమన్ కథోలిక్ సంఘము. అయితే క్రీస్తు సంఘమునకేమి జరిగెను? విశ్వాసమందు నమ్మకముగా నిలిచియున్న వారు బహుశ వారి ఉనికిని ఎవరు గుర్తింపకయే కొనసాగిరి. ప్రభువైతే ఆయన రాజ్యము లేక సంఘము సదా కాలము నిలుచునని చెప్పెను. సంఘము చేయవలసినది కూడ అదే.

క్రైస్తవ లోకమునందయితే కేథలిక్కు సంఘము ఏలుబడి చేసెను. నిజానికి దాని ప్రభావము లోకమునందంతయు వ్యాపించినట్లాయెను. అది పలుకబడిలో యుండి నియంతృత్వమును కొనసాగించిన కొన్ని వందల సంవత్సరముల కాలమును 'చీకటి యుగములు" అని చరిత్రలో పిలువబడునంత వరకు వచ్చెను. కేథలిక్కు స్వాములే బైబిలును చదివి బోధించుటకర్హత గలవారని అది చాటించెను. దీనిని బట్టి ప్రజలు ఏమి తెలిసికొనవలెనని ఈ స్వాములు కోరేవారో దానినే వారు బోధించిరి.

అట్టి ఈ కాలమందు కేథలిక్కు సంఘము చిలకరింపు, వాయిద్య సంగీతము అను అంశములపై రోమన్ కేథలిక్కులనియు, గ్రీకు కేథలిక్కులనియు రెండు శాఖలుగా విభజింపబడెను. కాలము గడిచిన కొలది రోమన్ కేథలిక్కు సంఘము అనేక సిద్ధాంతములు, బోధనలను కనుగొని బోధించెను. చివరిగా 16వ శతాబ్దము ఆరంభ

మగుసరికి కేథలిక్కు సంఘము బోధలోను, నీతిలోను బహు కలుషితమై పోవుటచే మార్టిన్ లూథర్ అనునతడు, ఆ సంఘమందు స్వామిగా పనిచేయుచు దానిని దిద్దు బాటు చేయవలెనని ప్రయత్నించెను. అందువలన అతడు బహిష్కరింపబడెను. అతడా సంఘము వీడి తాను సరియైనదని భావించిన దానిని బోధించుటకును, అనుసరించు టకును మొదలిడెను. తద్వారా సవరణోద్యమము లేదా ప్రొటెస్టాంట్ ఉద్యమము ఆరంభమాయెను. దీని నుండి నేటి వరకును మనమెరిగిన మతశాఖల తత్వము ఉద్భవించెను. లూథరు అనుసరించిన విధానమును బట్టి ప్రపంచమందనేక చోట్ల బైబిలు నొద్దకు మరలుదమనెడి ఉద్యమమారంభమాయెను. అయినను అది సంపూర్ణ విజయమును సాధించలేకపోయెను.

17వ శతాబ్దములోను 18వ శతాబ్దములోను యూరపులోను అమెరికాలోను మతశాఖలను గూర్చియు, విభజనలను గూర్చియు విసిగి పోయిన కొంతమంది డినామినేషన్ ప్రజలుండిరి. క్రమేపి వారున్న అబద్ధ బోధల నుండి విడుదల పొంది సంపూర్తిగా బైబిలునను సరించుటకు మొదలిడిరి. లేఖనములు బోధించు సంఘము నొద్దకు మరులుటయే వారి ఉద్దేశముగాని ఒక క్రొత్త సంఘము స్థాపించుట వారి కోరిక కాదు. దానిని వారు సాధించిరి. అప్పటినుండియు పరిపూర్ణ క్రొత్త నిబంధన క్రైస్తవ్యము గూర్చిన విజ్ఞాపన లోకమందంతటా ప్రకటింపబడుచున్నది. అందుచే లక్షలాది ప్రజలు మనుష్యులు కల్పించిన పద్ధతులను బోధలను విడనాడి, కేవలము క్రైస్తవులగుటకును, క్రీస్తు సంఘ సభ్యులగుటకును బైబిలును మాత్రమే వారి మార్గ దర్శిగా యుంచుకొనుటకును నిశ్చయించుకొనుచున్నారు. సత్యమును బోధించుటకు లోకమందంతటా వెళ్లిన క్రైస్తవులు, ఆఫ్రికా, ఇండియా, రష్యా, పోలెండు దేశములలో పవిత్రముగాయున్న క్రీస్తు సంఘములుండుట కనుగొనిరి. ఆ సంఘము ఎల్లప్పుడు ఉండిన రీతిగానే ఇప్పుడును యున్నది. అది బైబిలు సంఘమేయని నిరూపించుట కొరకు దాని చరిత్రను సంఘారంభము వరకు తడువనవసరము లేదు. సంఘము యొక్క మాదిరి బైబిలునందున్నది. మనము దాని నవలంభించినపుడు మనమే క్రీస్తు సంఘమవుదుము. విత్తనము దేవుని వాక్యము (లూకా 8:11), అపొస్తలుల

కాలమందు అది దేనినుద్భవింపజేసెనో దానినే అనగా క్రైస్తవులను, క్రీస్తు సంఘ సభ్యులను అది ఈనాడు కూడ ఉద్భవింపజేయును. దేవుని రాజ్యము నిరతము నిలుచునని మన మెరుగుదుము. గనుక అది స్థాపింపబడిన నాటి నుండియు నిలిచియే యున్నది. అది సదాకాలము నిలుచుచునే యుండును. దానిని నాశనము చేయుటకు మానవునికి గాని అపవాదికి గాని శక్తిలేదు. ఇదియే ప్రభువు రాజ్యము, ఆయన సంఘము, ఆది నుండి అంతము వరకు విజయవంతమై చివరిగా ప్రభువుతో సదాకాలముండు సంఘము యిదే.. అది క్రీస్తు సంఘము!!

# ౨౨. క్రొత్త నిబంధన ఐక్యత

## (New Testament Unity)

క్రైస్తవ లోకము ఈనాడు విభజింపబడియున్నది. వారు కేథలిక్కులని, ప్రొటెస్టాంటులని, డినామినేషన్లు అని, గుంపులని, శాఖలని విభాగింపబడియున్నారు. వారందరు ఒకే ప్రభువును సేవించువారు కూడ. అందులో ఎక్కడో కొంత దోషము ఉన్నదని అందరు గుర్తించెదరు. అందువలన వారిలో ఐక్యత నెలకొల్పుటకు అనేక ప్రయత్నములు జరుగుచున్నవి. ఐక్యతను నెలకొల్పుటకు ఆయా శాఖల నాయకులు సాధారణాంశములు కొరకు వెదుకుచున్నారు. ఈ ప్రజల ఐక్యతను గూర్చి మేలుకొనుచున్నందున హర్షించదగినదేగాని వారందరు తమ విశ్వాస ప్రమాణ పుస్తకములను వింత నమ్మకములను, నామములను, సిద్ధాంతములను, ఆచారములను పరిత్యజించి బైబిలు బోధించురీతిగ నడుచుకొనుటకు బైబిలు నొద్దకు వచ్చువరకు ఆ ఐక్యత వారికి లభించదు. అట్లు చేయగలిగినప్పుడు నిజమైన ఐక్యత సమకూడును.

దేవుడు విభజనను, గందరగోళము ద్వేషించును. ఇది వాక్యములో విపులముగానే యున్నది. కొరింథులో నున్న సంఘములో విభజనలు ఏర్పడగా పౌలు దానిని తక్షణమే ఖండించెను. వాక్యమును గమనించుము "సహోదరులారా, మీరందరు ఏకభావముతో మాటలాడవలెననియు, మీలో కక్షలు లేక యేక మనస్సుతోను, ఏక తాత్పర్యముతోను మీరు సన్నద్ధులై యుండవలెననియు మన ప్రభువైన యేసుక్రీస్తు పేరిట మిమ్మును వేడుకొనుచున్నాను. నా సహోదరులారా, మీలో కలహములు కలవని మిమ్మును గూర్చి క్లోయె యింటివారి వలన నాకు తెలియవచ్చెను. మీలో ఒకడు నేను పౌలు వాడను, ఒకడు నేను అపొల్లో వాడను, మరియొకడు నేను కేఫావాడను, ఇంకొకడు నేను క్రీస్తువాడనని చెప్పుకొనుచున్నారని నా తాత్పర్యము. క్రీస్తు విభజింపబడియున్నాడా? పౌలు మీకొరకు సిలువవేయబడెనా? పౌలు నామమున

మీరు బాప్తిస్మము పొందితిరని యెవరైనను చెప్పకుండునట్లు క్రిస్పునకును గాయి యకును తప్ప మరియెవరికిని నేను బాప్తిస్మమియ్యలేదు. అందుకై దేవునికి కృతజ్ఞతా స్తుతులు చెల్లించుచున్నాను. స్తెఫను ఇంటివారికిని బాప్తిస్మమిచ్చితిని. వీరికి తప్ప మరియెవరికైనను బాప్తిస్మమిచ్చితినేమో నేనెరుగను. బాప్తిస్మమిచ్చుటకు క్రీస్తు నన్ను పంపలేదు గాని క్రీస్తు యొక్క సిలువ వ్యర్థము కాకుండునట్లు వాక్చాతుర్యము లేకుండ సువార్త ప్రకటించుటకే ఆయన నన్ను పంపెను" (1 కొరింథీ 1:10,17). పైన చెప్పబడిన దానిలో ఐక్యత కొరకు పౌలు చేసిన వాదమును గమనించుము. విభజనను ఖండించుచు విభజింపబడిన వారి చాందస్యమును చూపించుటకతడు మూడు సామాన్య ప్రశ్నల నడిగెను. మొదటిది – "క్రీస్తు విభజింపబడెనా?" ఆయన విభజింపబడలేదని వారెరుగుదురు. రెండవది – "పౌలు మీకొరకు సిలువ వేయ బడెనా?" ప్రభువే వారి కొరకు సిలువ వేయబడెనని వారెరుగుదురు ఆఖరిగా "మీరు పౌలు నామమున బాప్తిస్మము పొందితిరా?" లేదు. వారు పౌలు నామమున బాప్తిస్మము పొందితిరా లేదు. వారు పౌలు నామమున కాదు గాని క్రీస్తు నామమున బాప్తిస్మము పొందిరి. గనుక దాని భావమేమంటే వారందరు క్రీస్తు నందు ఏకమైయుండవలెను. అది ఎంత సులభము.

కొరింథులో నున్న సందర్భమును బట్టి అతడు కొద్దిమందికే బాప్తిస్మమిచ్చినందుకు పౌలు సంతోషమును వ్యక్తపరచెను. లేని యెడల వారు పౌలు నామమున మేము బాప్తిస్మము పొందితిమని చెప్పుకొందురు. దీనిని మనస్సులో ఉంచుకొని బాప్తిస్మమిచ్చు టకు నేను రాలేదు అని చెప్పి సువార్త ప్రకటించెను. వినిన వారు కొందరు పౌలు చేతను, మరికొందరు యితరుల చేతను బాప్తిస్మము పొందిరి. పౌలు బాప్తిస్మము నకు వ్యతిరేకము కూడా కాదు. అయితే ప్రస్తుత సందర్భమును బట్టి కొందరికే అతడు బాప్తిస్మము ఇచ్చినందున ఆనందించెను.

రోమా 16:17,18లో పౌలు ఇట్లు చెప్పెను. "సహోదరులారా మీరు నేర్చుకొనిన బోధకు వ్యతిరేకముగా బేధములను, ఆటంకములను కలుగజేయు వారిని కనిపెట్టి యుండుడని మిమ్ములను బ్రతిమాలుకొనుచున్నాను వారిలో నుండి తొలగిపోవుడి. అట్టివారు మన ప్రభువైన క్రీస్తుకు కాక తమ కడుపునకే దాసులు. వారు యింపైన

మాటల వలనను, ఇచ్చకముల వలనను నిష్కపటుల మనస్సులను మోసపుచ్చుదురు". భేదములు కలుగజేయువారిని కనిపెట్టుకొని యుండవలెనని అపొస్తలుడు చెప్పు చున్నాడు. అట్టివారి నుండి తొలగిపోవలెను. ఎందుచేత? ఏలయనగా వారు క్రీస్తును సేవింపక ఇంపైన మాటల వలన నిష్కపటులను మోసగించుదురు. అయితే అట్టివారిని హర్షించుమని, మెచ్చుకొనవలెనని లేదా సహించవలెనని అతడు చెప్పలేదు. గనుక దేవుని వారము అని చెప్పుకొను వారందరు దేవుని వారు కారు అనియు, బైబిలును బోధించుట లేదనియు మనము గ్రహించుట ఎంతయో మేలు.

క్రీస్తు ఐక్యత కొరకు ప్రార్థించెను. ఐక్యత అనగా ఏకత్వము పరిపూర్ణత్వము. ఆయన యిట్లు ప్రార్థించెను. "మరియు నీవు నన్ను పంపితివని లోకము నమ్మునట్లు తండ్రీ నాయందు నీవును నీయందు నేనును ఉన్నలాగున, వారును మనయందు ఏకమై యుండవలెనని వారి కొరకు మాత్రము నేను ప్రార్థించుట లేదు వారి వాక్యము వలన నాయందు విశ్వాసముంచు వారందరు ఏకమైయుండవలెనని వారి కొరకును ప్రార్థించుచున్నాను". (యోహాను 17:20,21). ఇక్కడ అపోస్తలుల కొరకును, వారి వాక్యము ద్వారా విశ్వాసులైన వారందరి కొరకును క్రీస్తు ప్రార్థించెను. ఎంతమట్టుకు? తండ్రియగు దేవుడు కుమారుడైన క్రీస్తు ఏకమై యున్నంతమట్టుకు! అది నిజమైన ఐక్యత.

మరల పౌలు వ్రాసిన దానిని చూచిన యెడల, అందు ఐక్యత కొరకు ఒక పునాది ఈయబడెను. "కాబట్టి మీరు సమాధానమను బంధము చేత ఆత్మ కలిగించు ఐక్యతను కాపాడుకొనుటయందు శ్రద్ధ కలిగినవారై ప్రేమతో ఒకనినొకడు సహించును, మీరు పిలువబడిన పిలుపునకు తగినట్టుగా దీర్ఘశాంతముతో కూడిన సంపూర్ణ వినయముతోను, సాత్వికముతోను నడుచుకొనవలెనని ప్రభువును బట్టి ఖైదీనైన నేను మిమ్మును బ్రతిమాలుకొనుచున్నాను. శరీరమొక్కటే ఆత్మయు ఒక్కడే, ఆ ప్రకారమే మీ పిలుపు విషయమై యొక్కటే నిరీక్షణ యందుండుటకు పిలువబడితిరి. ప్రభువు ఒక్కడే, విశ్వాసమొక్కటే, బాప్తిస్మమొక్కటే అందరికి తండ్రియైన దేవుడు ఒక్కడే. ఆయన అందరికి పైగా ఉన్నవాడై అందరిలోను వ్యాపించి, అందరిలో ఉన్నాడు. (ఎఫెసీ 4:4-6) ఒక్కొక్కటీ అని చెప్పబడినప్పుడెన్ని? ఒక్కటే. ఒక్కటే అనగా ఎన్ని?

ఒక్కటి మాత్రమే గదా! అనేక రకాల సంఘములు ఉన్నపుడు వాటినన్నిటిని ఒకచోట చేర్చి అవన్నియు ఒక్కటే అని చెప్పుట వింతగానే యుండును.

నా మిత్రులారా, దేవుడు మనకు ఇచ్చిన గ్రంథము ఒక్కటే. అది బైబిలు. మన మందరము దానిని చదివి, విశ్వసించి దాని బోధలకు లోబడిన యెడల మనమంద రము ఒకే బోధకు లోబడుదుము. ఒకే సంఘమందు చేర్చబడుదుము. ఒకే సంగతిని బోధించుదుము గదా. బైబిలు మనలను విభజించదు గాని అది ఏకపరచును. మన మందరము ఆయనలో ఒక్కటై యుండవలెనని కోరెను. మనము దేవుని చిత్తమును జరిగించినప్పుడు తప్పక ఐకమత్యము ఉండును. అంతకుముందు కాదు.

# ౨౩. క్రైస్తవులు కాని కొందరు
## (Some who are not Christians)

అనేకులు క్రైస్తవులమని చెప్పుకొందురు. అయితే ఆలాగున చెప్పుకొనువారందరు క్రైస్తవులు కారు. ఇది ఒక గొప్ప దెబ్బవలె నీకు తగులవచ్చును. అయినను ఇది నిజమే.

1. క్రైస్తవులమని చెప్పుకొను తల్లిదండ్రులకు ఒకడు పుట్టిన యెడల అతడు క్రైస్తవుడు కానేరడు. మానవమతములు కొన్నింటిలో ఒకడు జన్మముతోనే బౌద్ధుడని, హిందువుడని, ముస్లిముడని చెప్పబడునని నేనెరుగుదును ఒక విధముగా చూచిన ఈ సంగతి కేథలిక్కులకు కూడా వర్తించుచున్నది. అయితే పవిత్రమైన క్రొత్త నిబంధన క్రైస్తవ్యములో ఇది వర్తించదు. క్రైస్తవ కుటుంబములో జన్మించిన మాత్రముననే ఎవడును క్రైస్తవుడు కానేరడు. ఒకడు క్రీస్తునందు విశ్వసించి ఆయనకు విధేయుడై తిరిగి జన్మించుట ద్వారా దేవుని కుటుంబములో ప్రవేశించినప్పుడే అతడు నిజముగా క్రైస్తవుడని చెప్పుకొనవచ్చును (యోహాను 3:3-6).

2. పుట్టినప్పుడే ఎవడైనను చిలకరింపు పొందితే దానిని బట్టి అతడు క్రైస్తవుడు కానేరడు. మొదటిగా బాప్తిస్మము చిలకరింపు కాదు గాని అది నీటి సమాధి (కొలస్స 2:12; రోమా 6:3,4; అపొ.కా. 8 అధ్యా) రెండవదిగా బాప్తిస్మము పొందుచున్న వాడు ముందు దేవుని వాక్యమును విని (రోమా 10:17), దాని నమ్మి (రోమా 10:10), తన పాపముల విషయమై మారుమనస్సు పొంది (లూకా 13:3) యేసు దేవుని కుమారుడని ఒప్పుకొనిన మీదటనే బాప్తిస్మము పొంది క్రైస్తవుడగును. ఈ క్రియలను మరియొకడు చేయలేడు. మూడవదిగా, చిన్నపిల్లలు బాధ్యత యుక్త వయస్సు వచ్చువరకు వారు అమాయకులే (మత్తయి 18:1-3). గనుక పుట్టినప్పుడే చిలకరింపు పొందినను, మరింకెప్పుడు చిలకరింపు పొందినను, పొందినయతడు

క్రైస్తవుడు కానేరడు. క్రీస్తుకు లోబడినప్పుడే ఒకడు క్రైస్తవుడు కాగలడు. చిలకరింపు దేవుని ఆజ్ఞ కాదు గాని మానవ కల్పితమైనది.

3. క్రీస్తు దేవుని కుమారుడని ఎవరైనను నమ్ముచున్న యెడల ఆ నమ్మికను బట్టి మాత్రమే వారు క్రైస్తవులు కానేరరు. క్రీస్తు దేవుని కుమారుడని మనము తప్పక నమ్మవలయును. అయితే యిది మాత్రమే చాలదు. నమ్మికయుంచిన మాత్రముననే ఒకడు క్రైస్తవుడు కానేరడు. అట్లయితే నిజానికి దయ్యములు కూడ క్రైస్తవులగును ఏలయనగా దయ్యములును నమ్మి వణకుచున్నవి యని బైబిలు చెప్పుచున్నది (యాకోబు 2:19). ఒకడు క్రైస్తవుడు కావలెననిన అతడు క్రీస్తునందు విశ్వాసముంచ వలెను. ఆ విశ్వాసమును బట్టి యేసు దేవుని కుమారుడని నమ్ముట మాత్రమే గాక, ఆయన బోధనలన్నిటికి లోబడగల్గునట్టి విశ్వాసము అతడు కలిగియుండవలెను (హెబ్రీ 5:8,9; 1 పేతురు 2:21). అంతేకాదు అతడు మరణపర్యంతము నమ్మకముగా యుండవలెను (ప్రకటన 2:10).

4. ఒకడు ఏదైనా డినామినేషన్‌కు చెందిన సంఘ సభ్యుడైనంత మాత్రమున క్రైస్తవుడు కానేరడు. ఈనాడు అనేక సంఘములున్నవి గనుక క్రైస్తవులమని చెప్పుకొను వారనేకులు గలరు. అయితే వారు మోసపోయిరి. క్రీస్తుననుసరించు వాడెవడును డినామినేషన్ సంఘ సభ్యుడు కానేరడు. బైబిలు ఒక్కటి మాత్రమే క్రైస్తవులను చేయగలదు. (అపొ.కా. 11:26). లేఖనములు మనలను వేరుపరచవు గాని క్రీస్తు నందు మనలను ఏకము చేయును (1 కొరింథీ 1:10). గనుక ఎవడైనను మానవ కల్పిత సంఘ సభ్యుడయిన యెడల అతడు క్రైస్తవుడు కాడని యర్థము. అతడన్ని రకముల సాకులను, వాదనలను చేయవచ్చును గాని, అతడు బైబిలు బోధించునట్టి నిజ క్రైస్తవుడు కాదనునది యధార్థమై నిలుచును. అతడు నిజంగా క్రైస్తవుడయితే డినామినేషన్ సంఘములో యుండక నిజంగా క్రీస్తు సంఘసభ్యుడై క్రైస్తవునిగా మాత్రమే యుండును (అపొ.కా. 2:47; 1 పేతురు 4:16). బైబిలును బాగుగా చదివి నీవే గమనించుము.

5. క్రైస్తవుడనని చెప్పుకొనునంతమాత్రమున ఎవడును క్రైస్తవుడు కానేరడు. ఈ లోకములో అనేకులు అనేకములైన ఆరోపణలను చేసికొనవచ్చును. అయితే వాటిని

నిరూపించని యెడల వారు అబద్ధికులు మోసగాండ్రు అగుదురు. ఇది యిట్లుండగా అనేకులు క్రైస్తవులమని సులభముగా చెబుతూ యుంటారు. ఆలాగున చెప్పుకొను చుండువారు క్రైస్తవులేయని చాలామంది కూడా భావించెదరు. అది అట్లు కాదు ఒకడు దేవుని వాక్యము మూలముగను, తన జీవిత మూలముగను క్రైస్తవుడయినట్లు నిరూపించలేని యెడల అతడెన్ని ఆరోపణలు చేసికొనుచున్నను క్రైస్తవుడు కానేరడు (మత్తయి 7:21–23).

నీ స్థితిని నీవే పరీక్షించుకొనుమని నీకు మనవి చేయుచున్నాను. నీవు క్రైస్తవుడవా? నీవు బైబిలు బోధనల ప్రకారము ఉన్న వానివా? దానిని ఋజువుపర్చగలవా? నీవు ప్రభువునకు లోబడితివా? నీవు ఆయన యెడల నమ్మకముగా నున్నావా? లేని యెడల నీవు ఆయన యందు విశ్వసించి, పాపముల విషయమై మారుమనస్సు పొంది, క్రీస్తు దేవుని కుమారుడని ఒప్పుకొని నీ పాపక్షమాపణ కొరకు బాప్తిస్మము పొందుట ద్వారా క్రైస్తవుడవు కమ్ము (మార్కు 16:15,16; అపొ.కా. 2:47). అప్పుడు నీవు క్రైస్తవుడవు మాత్రమే కాగలవు (అపొ.కా. 11:26). నీవు నమ్మకముగా నున్న యెడల నిత్య రక్షణ నీదగును (రోమా 6:23; యోహాను 14:1–3).

# 24. ప్రభువు ప్రార్థన

## (The Lord's Prayer)

మత్తయి 6:5-15లో ప్రార్థనను గూర్చి క్రీస్తు అనేక పాఠములు బోధించారు. ఆయన కొండపై చేసిన ప్రసంగము, దానిని జనసమూహములు, ముఖ్యముగా ఆయన శిష్యులు విన్నారు. ఆ ప్రసంగములో ప్రార్థన యొక్క మాదిరిని ప్రభువు తెలియజేసారు. దీనిని సాధారణంగా ప్రభువు ప్రార్థన యని అంటారు గనుక దీనిని మనం గమనించు దాము.

మొదటిగా ప్రార్థన ఎట్లు చేయకూడదో ప్రభువు తన శిష్యులకు నేర్పించారు. "మరియు మీరు ప్రార్థన చేయునప్పుడు వేషధారులవలె ఉండవద్దు; మనుష్యులకు కనబడవలెనని సమాజమందిరములలోను వీధుల మూలలలోను నిలిచి ప్రార్థన చేయుట వారికిష్టము, వారు తమ ఫలముపొందియున్నారని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను" (మత్తయి 6:5). ఇక్కడ వేషధారులు అనే మాట నటించువారు, అనుకరించువారు, వేషము ధరించుకొనువారని యర్థము. వారు మనుష్యులకు మాత్రము కనబడవలెనని ప్రదర్శిస్తారు. వారి ఆసక్తి అంతా అదే, అందువలన వారు తమ ఫలము పొందియున్నారని యేసు చెప్పారు. ఈ రకమైన వారిని మనం చాలా సార్లు చూచి యుంటాము. వారు ఏదైనా బహిరంగ ప్రదేశములలో నిలబడి అందరికి కనబడేలాగున తమ భక్తిని ప్రదర్శిస్తారు. మీరు ఆలాగుండకూడదు అని యేసు చెప్పారు.

మత్తయి 6:6లో మనమెట్లు ప్రార్థన చేయాలో ప్రభువు మనకు తెలియజేసారు. "నీవు ప్రార్థన చేయునప్పుడు నీ గదిలోనికి వెళ్ళి తలుపువేసి రహస్యమందున్న నీ తండ్రికి ప్రార్థన చేయుము; అప్పుడు రహస్యమందు చూచు నీ తండ్రి నీకు ప్రతి ఫలమిచ్చును". దేవుడు నీ ప్రార్థన వినాలంటే బహిరంగముగా నీవు ప్రార్థన

చేయనక్కర్లేదని ఆయన  చెప్పుచున్నారు. సరిగదా ఆయన నీ ప్రార్థన వినాలంటే ఏదో ఒక గదిలోనికి పోయి ఒంటరిగా ప్రార్థన చేయుము. దేవుడు సర్వాంతర్యామి గనుక ఆ రహస్య ప్రదేశములో కూడ ఆయన నీ ప్రార్థన ఆలకిస్తారు. ఆయన ఆత్మయైన దేవుడు, అదృశ్యుడు. ఆ వ్యక్తికి తప్పక ప్రతిఫలమిస్తారు. తద్వారా అతడు ఆశీర్వదించబడిన వాడని అందరు తెలిసికొనగలరు.

ఆయన ఇంకా ఈలాగు చెప్పారు. "మరియు నీవు ప్రార్థన చేయునప్పుడు అన్యజనులవలె వ్యర్థమైన మాటలు వచింపవద్దు, విస్తరించి మాటలాడుట వలన తమ మనవి వినబడునని వారు తలంచుచున్నారు. మీరు వారివలె ఉండకుడి. మీరు మీ తండ్రిని అడుగక మునుపే మీకు అక్కరగా ఉన్నవేవో ఆయనకు తెలియును" (మత్తయి 6:7-8). ఇక్కడ అన్యజనులు అవిశ్వాసులు.

తదుపరి ఆయన శిష్యులెట్లు ప్రార్థించాలో యేసు వారికి బోధించారు. ఆయన నేర్పిన ప్రార్థననే అందరు చేయాలని ఆయన చెప్పలేదు. ఆయన నేర్పినది మన ప్రార్థన కానేరదు. "కాబట్టి మీరీలాగున ప్రార్థన చేయుడి – పరలోకమందున్న మా తండ్రీ నీ నామము పరిశుద్ధ పరచబడును గాక, నీ రాజ్యము వచ్చును గాక, నీ చిత్తము పరలోకమందు నెరవేరుచున్నట్లు భూమియందును నెరవేరునుగాక. మా అనుదినాహారము నేడు మాకు దయచేయుము, మా ఋణస్థులను మేము క్షమించి యున్న ప్రకారము మా ఋణములను క్షమించుము. మమ్మును శోధనలోనికి తేక దుష్టుని నుండి తప్పించుము. రాజ్యము, బలము, మహిమయు నీవైయున్నవి ఆమేన్" (మత్తయి 6:9-13).

మతశాఖలవారిలో అనేకులు ఇదే ప్రార్థనను వారి సంఘాలలో వల్లింతురని మనకు తెలియును. సంఘమంతా కలిసి ఈ ప్రార్థనలోని పదములను వల్లింతురు. గనుక అది ఒక ఆచారమైపోయినది. ఈ మాదిరిని అనుసరించుట వలన అది అర్థరహితమైపోయినది. వ్యర్థముగా అందలి మాటలు పలుకుట ఒక ఆచారమై పోయినది. వ్యర్థమైన మాటలు వచింపవద్దని ప్రభువు చెప్పిన మాటలను అది అతిక్రమించుచున్నది.

తన శిష్యులు “ఆయన రాజ్యము వచ్చునుగాక”యని ప్రార్థించుమని చెప్పబడ్డారు. ఆయన ఆ మాదిరి ప్రార్థన నేర్పేసరికి ఆయన రాజ్యము ఇంకా రాలేదు. అందువలన దాని కొరకు వారు ప్రార్థించుట యుక్తమే. గాని దాని తరువాత ఆయన రాజ్యము వచ్చేసింది (మత్తయి 16:16-19; మార్కు 9:1; అపొ.కా. 2:5; హెబ్రీ 12:28). ఇప్పుడు ఆయన రాజ్యము నిలిచియున్నది. అందువలన అది రావాలని మనము ప్రార్థన చేయుట యుక్తము కాదు. ఆయన రాజ్యము విస్తరించునట్లు మనము ప్రార్థన చేయవచ్చును. ఆయన సంఘమే రాజ్యము! రాజ్యమైన సంఘము వచ్చేసింది!!

చివరిగా, ఈ ప్రార్థన క్రీస్తు నామమున సమర్పించబడలేదు. ఈ మాదిరి ప్రార్థన ఆయన నేర్పేసరికి క్రీస్తు ఇంకా చనిపోలేదు, మానవుల రక్షకునిగా, మధ్యవర్తిగా, ఉత్తరవాదిగా యుండుటకు ఆయన అప్పటికింకా చనిపోలేదు. గాని ఆయన ఇప్పుడు అవన్నీ అయ్యున్నాడు. సరిగదా మన ప్రతి ప్రార్థన ఆయన నామమున ఆయన ద్వారా దేవునికి సమర్పించాలి. ఇట్టి కారణముల వలన మనము ప్రభువు నేర్పిన మాదిరి ప్రార్థనను చేయవీలుకాదు, చేయకూడదు.

ప్రార్థనలో యేమేమి అడుగాలో ప్రభువు వారికి నేర్పారు. రెండు సంగతులు మినహాయించి ఆ సంగతులను గూర్చి నేడు కూడా మనము ప్రార్థించాలి. దయచేసి గమనించుము.

1. పరలోకమందున్న మా తండ్రీ అని ప్రార్థించుమని ఆయన బోధించారు. గనుక మన ప్రార్థన దేవునినుద్దేశించి చేయబడాలి.

2. ఆయన రాజ్యము కొరకు ప్రార్థించుమన్నారు. ఇంతకుముందు చెప్పుకొనినరీతిగా ఆయన రాజ్యము సంఘము వచ్చేసింది. అది రావాలని కాదుగాని విస్తరించాలని మనం ప్రార్థించవచ్చును.

3. పరలోకమందు ఆయన చిత్తము నెరవేరునట్లు భూమిమీద కూడా నెరవేరాలని ప్రార్థించుమని ఆయన చెప్పారు. దేవుని చిత్తము (మన చిత్తము కాదు) నెరవేరునట్లు మనమును ప్రార్థించాలి.

4. వారు తమ దైనందిన అవుసరముల కొరకు ప్రార్థించాలని ఆయన చెప్పారు. మన ఆహారము, వస్త్రములు, మొదలగు వాటి కొరకు నేడును మనము ప్రార్థించాలి. ఈ భౌతిక అవుసరాల కొరకు మనందరం దేవునిపై ఆధారపడియున్నాము.

5. వారు తమ ఆత్మీయావసరముల కొరకు ప్రార్థించాలని ప్రభువు నేర్పారు. తమ పాపముల క్షమాపణ అందులోయున్నది. వారు ఒండొరులను క్షమించుట అందులోయున్నది.

6. తమ నడిపింపు కొరకు ప్రార్థించుమని ఆయన నేర్పారు. శోధనలోనుండి తప్పించుమని అడుగుట ఇందులో భాగమైయున్నది.

7. తరువాత రాజ్యము, మహిమ ప్రభావము ఆయనకు చెందునట్లు ప్రార్థించాలి.

ఆయన నేర్పిన ప్రార్థన చిన్నదే గాని, అది అంశములతో నిండియున్నది. అయితే మాటకు మాటగా అది ప్రతి వ్యక్తి యొక్క ప్రార్థన కాజాలదు. గనుక మనము దేని కొరకు ప్రార్థించాలి? ప్రార్థనను గూర్చి చెబుతు యేసు "మనుష్యుల అపరాధములను మీరు క్షమించిన యెడల మీ పరలోకపు తండ్రియు మీ అపరాధములను క్షమించును. మీరు మనుష్యుల అపరాధములను క్షమింపకపోయిన యెడల మీ తండ్రియు మీ అపరాధములను క్షమించడు" అని చెప్పారు. (మత్తయి 6:14-15) ఆయన ఇక్కడ యేమి చెప్పుచున్నారు? మనం మన పొరుగువారిని క్షమింపక పోయిన యెడల మన పాపములను దేవుడు క్షమించాలని ఎట్లనుకొనగలము? మనం క్షమించబడాలంటే మనమును క్షమాగుణమును కలిగియుండాలి. మనకు అపరాధము చేసిన వారిని క్షమించే గుణము మనము కలిగియుండాలి. అప్పుడు మాత్రమే క్రీస్తు యొక్క ఆత్మను కలిగిన వారమవుదుము. అప్పుడు మాత్రమే మనలను క్షమించుమని ప్రార్థించ గలము!!

## ౨౫. ప్రార్థన ద్వారా రక్షింపబడగలమా?

### (Can one pray through to salvation?)

నేను ఈ మధ్య ఒక స్త్రీతో సంభాషించుచుండగా ఆమె తన స్నేహితురాలినిగూర్చి ప్రార్థించగా ఆమె తక్షణమే రక్షించబడిందని నాతో చెప్పినది. దీనిని నేను ప్రశ్నించాను. ఒకరు ప్రార్థన చేయగా తక్షణమే రక్షింపబడినవారి ఉదాహరణ క్రొత్త నిబనంధనలో ఏమైనా యుంటే చూపించుమని ఆమెనడిగాను. గాని క్రొత్త నిబంధన అంతా అదే బోధించుచున్నదిగదా యని ఆమె జవాబిచ్చినది. గాని "నమ్మి బాప్తిస్మము పొందిన వాడు రక్షింపబడునని" యేసు మార్కు 16:16లో చెప్పిన సంగతిని ఆమెకు జ్ఞాపకము చేసాను. ఈ మాటలు వినగానే "యేసు యేమి చెప్పారో నాకు అనవ సరము!" అని గట్టిగా అరచినది. ఆమె చేసిన దుర్బోధ అనేకులు నేడును చేయుచున్నారు. యేసు యేమి చెప్పారో వారు లెక్కచేయరు.

రక్షింపబడాలంటే నీవున్న చోటుననే నీ తల వంచి ప్రభువు తన పాపములు క్షమించాలని ప్రార్థించాలని ఆయనను రక్షకునిగా నీ హృదయములో అంగీకరిస్తే రక్షింపబడుదువని చాలామంది నేడు బోధించుచున్నారు. అట్లు ప్రార్థిస్తే తానున్న చోటుననే యేసు వారిని రక్షిస్తారని వారు చెబుతారు. యిది పైకి చాలా బాగానే కనబడుచున్నది. అది నిజమని వేలకొలది ప్రజలు తలస్తారు, అంగీకరిస్తారు. అయితే విచారం యేమంటే ప్రభువు అట్లు చెప్పనేలేదు. సరిగదా ఈ రీతిగా ఎవరైనా రక్షింప బడినట్లు క్రొత్త నిబంధనలో ఉదాహరణ యేమీలేదు. ప్రార్థన ద్వారా రక్షింపబడుట అనే మాటలు క్రొత్త నిబంధనలో ఎక్కడా లేవు.

రెండవదిగా రక్షింపబడని పాపి ప్రార్థించాలని ఎక్కడా చెప్పబడలేదు. సరిగదా రక్షింపబడిన క్రైస్తవునికున్న గొప్ప ఆధిక్యత అది. పాపియైన వాడు దేవుని బిడ్డ

కాదు. ఇంకోమాటలో అతడు అపవాదికి చెందినవాడు. ఒకని పాపములు క్షమించ బడుటకు యేమేమి చేయాలో దేవుడు ప్రత్యేక ఆజ్ఞలనిచ్చియున్నారు. వాటికి లోబడిన యెడల అతడు దేవుని కుటుంబ సభ్యుడవుతాడు. అయితే ప్రార్థన ఈ ఆజ్ఞలలో ఒకటి కాదు. అయితే ఒకడు బాప్తిస్మము పొందిన తరువాత క్రీస్తు సంఘసభ్యుడై యుండగా తన పరిస్థితి మారుతుంది. పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొంద గానే అతడు దేవునితో నిబంధన సంబంధవ్యములో ప్రవేశిస్తాడు. గనుక తనకు కావలసినప్పుడెల్లా ప్రార్థించే అవకాశము కలిగియుంటాడు. అంతేకాదు అతడు మరల పాపములో పడితే దేవునితో తిరిగి చేరుకొనడానికి ప్రార్థన ప్రాముఖ్య పాత్ర వహిస్తుంది. ఆ వ్యక్తి తాను చేసిన పాపము నిమిత్తమై మారుమనస్సు పొంది, తన పాపమును దేవుని యెదుట ఒప్పుకొని, క్షమాపణ కొరకు దేవుని ప్రార్థించాలి. అపో.కా. 8వ అధ్యాయములో గారడీవాడైన సీమోను యొక్క ఉదంతమును ఇప్పుడు గమనించుము :

అపొస్తలులు చేతులుంచుట ద్వారా పరిశుద్ధాత్మ అనుగ్రహింపబడెనని (బాప్తిస్మము పొందిన) సీమోను చూచి వారియెదుట ద్రవ్యము పెట్టి – నేనెవనిమీద చేతులుంచెదనో వాడు పరిశుద్ధాత్మను పొందునట్లు ఈ అధికారము నాకియ్యుడని అడిగెను. అందుకు పేతురు నీవు ద్రవ్యమిచ్చి దేవుని వరమును సంపాదించుకొందునని తలంచుకొని నందున నీ వెండి నీతో కూడ నశించును గాక, నీ హృదయము దేవుని యెదుట సరియైనది కాదు గనుక ఈ కార్యమునందు నీకు పాలు పంపులేవు. కాబట్టి యీ నీ చెడు తనమును మానుకొని మారుమనస్సు పొంది ప్రభువును వేడుకొనుము. ఒక వేళ నీ హృదయాలోచన క్షమించబడవచ్చును, నీవు ఘోర దుష్టత్వములోను దుర్నీతి బంధకములోను ఉన్నట్లు నాకు కనబడుతున్నదని చెప్పెను. అందుకు సీమోను – మీరు చెప్పిన వాటిలో ఏదియు నామీదికి రాకుండ మీరే నా కొరకు ప్రభువును వేడుకొనుడని చెప్పెను" (అపో.కా. 8:18–24).

యాకోబు 5:16ను కూడ చదువుదము : "మీ పాపములను ఒకనితోనొకడు ఒప్పుకొనుడి, మీరు స్వస్థత పొందునట్లు ఒకని కొరకు ఒకడు ప్రార్థన చేయుడి.

నీతిమంతుని విజ్ఞాపన మనఃపూర్వకమైనదై బహు బలముగలదైయుండును". మరల 1 యోహాను 1:9 ఇట్లు చెప్పుచున్నది. "మనము మన పాపములను ఒప్పుకొనిన యెడల ఆయన నమ్మదగినవాడును, నీతిమంతుడును గనుక ఆయన మన పాపము లను క్షమించి సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రులునుగా చేయును".

రక్షింపబడని పాపి రక్షింపబడాలంటే అతడు దేవుని ఆజ్ఞలకు లోబడాలి. అపొస్తలుల కార్యములలో యున్న మార్పు చెందిన వారి సందర్భములన్నిటిని నీవు చదివిన యెడల వారు ప్రార్థించాలని ఎన్నడు ఆజ్ఞాపింపబడలేదు గాని వారికి సువార్త బోధింపబడినది, వారు సత్యమును విని యేసునందును విశ్వసించాలని బోధింపబడిరి. మారుమనస్సు పొంది యేసుక్రీస్తు దేవుని కుమారుడని మనుష్యుల యెదుట ఒప్పు కొనాలని బోధింపబడిరి. తదుపరి రక్షింపబడుటకు బాప్తిస్మము పొందాలని చెప్ప బడింది. దీనిలో ఎవరికీ మినహాయింపు లేదు. వారిలో ఎవనికీ రక్షింపబడాలంటే ప్రార్థించాలని చెప్పబడలేదు.

ఆ రోజులలో ప్రభువు ప్రజల నుండి యిది కోరినట్లయితే నేడు ఆయన అంతకంటే తక్కువ కోరునా? ఆ రోజుల్లో ప్రార్థన చేయుట ద్వారా ఎవరు రక్షింపబడకపోతే, ఈ రోజు మనము కూడ రక్షింపబడలేము. గనుక ప్రార్థన ద్వారా రక్షింపబడుదుమనే బోధ మానవునిదే గాని దేవునిది కాదు.

అయితే అట్టి మానవ కల్పిత బోధ ఎందుకు చేయబడుచున్నది? లేఖనములను బట్టి నడుచుకొనుటకు ఇష్టము లేని వారు ఇట్టి దుర్బోధ చేయుదురు. తమ స్వంత బోధను చేయుదురు. మరల వారిని విను వారు ఎందుకు మోసగించబడుచున్నారు? ఎందువలననగా వారు తమ బైబిలును చదువరు. గాని తమ విశ్వాసాన్ని ఒక బోధ కునిపై నుంచుదురు. వారి బోధకుడు యేమి చెబితే అదే వారు నమ్మేస్తారు.

నీవు రక్షింపబడ్డావా? పైవిధంగా రక్షింపబడితినని నీవనుకొనుచున్న యెడల నిజానికి నీవు రక్షింపబడలేదు. ప్రార్థన చేయుట ద్వారా నీవు రక్షింపబడలేవు. అట్టిదేదీ

బైబిలులో లేదు. నీవు రక్షింపబడగోరుచున్న యెడల బైబిలు చెప్పునట్లు చేయవలెను. నీకు నీవే బైబిలును చదువుకొనుము. రక్షింపబడాలంటే యేసుప్రభువు దేవుని కుమారుడని నీవు నమ్మవలెను, నీపాపముల విషయమై మారుమనస్సు పొందవలెను, యేసే దేవుని కుమారుడని మనుష్యుల యెదుట ఒప్పుకొనవలెను, పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందవలెను అని బైబిలు చెప్పుచున్నది. అప్పుడు నీవు రక్షింపబడి క్రీస్తు సంఘముతో చేర్చబడుదువు. దేవునితో సత్సంబంధము గలవాడవై ఆయనకు ప్రార్థించుటకు నీకు అవకాశముండును.

# 26. అంగీకార యోగ్యమైన ఆరాధన

## (Acceptable worship)

బైబిలును నమ్ముచున్నామని చెప్పువారందరు బైబిలు చెప్పుచున్నట్లు దేవుని ఆరాధించితే అందరు ఒకేలాగున ఆరాధించెదరు. బైబిలు తెలియని ఆరాధన (అపొ.కా. 17:33), వ్యర్థారాధనను (మత్తయి 15:9) గూర్చి చెప్పుచున్నను అది సత్యారాధనను గూర్చి కూడా చెప్పుచున్నది. అది దేవునిని సత్యవాక్య ప్రకారము ఆరాధించునది, ఆయన బోధననుసరించి యుండునది (యోహాను 4:24). క్రైస్తవుడు వారములో మొదటి దినమున ఆదివారమున ఆరాధనకు కూడుకొనవలెను. "ఆది వారమున మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు పౌలు మరునాడు వెళ్లనైయుండి వారితో ప్రసంగించుచు అర్థరాత్రి వరకు విస్తరించి మాటలాడుచుండెను" (అపొ.కా. 20:7). దేవుని వాక్యములో నిర్దేశించబడిన ఆరాధన క్రియలు దిగువ ఈయబడినవి:

1. క్రైస్తవులు ఆదివారమున లేఖనములను పఠించుటకు, ధ్యానించుటకు కూడు కొనవలెను. లేఖనములయందు మీకు నిత్యజీవము కలదని తలంచుచు వాటిని పరిశోధించుచున్నారు; అవే నన్ను గూర్చి సాక్ష్యమిచ్చుచున్నవియని యేసు చెప్పారు (యోహాను 5:39). "వీరు థెస్సలోనికలోయున్న వారికంటె ఘనులైయుండిరి గనుక ఆసక్తితో వాక్యము నంగీకరించి పౌలును సీలయు చెప్పిన సంగతులు ఆలాగున్నవో లేదో అని ప్రతిదినము లేఖనములు పరిశోధించుచు వచ్చిరి" (అపొ.కా. 17:11). "క్రీస్తు యేసు నందుంచవలసిన విశ్వాసము ద్వారా రక్షణార్థమైన జ్ఞానము నీకు కలిగించుటకు శక్తిగల పరిశుద్ధ లేఖనములను బాల్యమునుండి నీవెరుగుదువు గనుక నీవు నేర్చుకొని రూఢియని తెలిసికొన్నవి యెవరి వలన నేర్చుకొంటివో ఆ సంగతి తెలిసికొని వాటియందు నిలకడగా ఉండుము" (2 తిమోతి 3:14-15).

2. క్రైస్తవులు ప్రార్థన చేయవలెను. “వారు అపొస్తలుల బోధయందును, సహవాస మందును, రొట్టె విరుచుటయందును, ప్రార్థన చేయుటయందును ఎడతెగక యుండిరి” (అపో.కా. 2:42).

3. ఆరాధనలో క్రైస్తవులు పాటలు పాడవలెను. (వాద్యపరికరములు వినియోగించ రాదు). “ఒకనినొకడు కీర్తనలతోను, సంగీతములతోను, ఆత్మ సంబంధమైన పాటల తోను హెచ్చరించుచు, మీ హృదయములలో ప్రభువును గూర్చి పాడుచు కీర్తించుడి” (ఎఫెసీ 5:19). “సంగీతములతోను, కీర్తనలతోను, ఆత్మ సంబంధమైన పద్యముల తోను ఒకనికి ఒకడు బోధించుచు, బుద్ధి చెప్పుచు కృపాసహితముగా మీ హృదయము లలో దేవుని గూర్చి గానము చేయుడి” (కొలస్స 3:16).

4. క్రైస్తవులు ప్రతి ఆదివారమున ప్రభురాత్రి భోజనములో పాలుపొందవలెను. “వారు భోజనము చేయుచుండగా యేసు ఒక రొట్టె పట్టుకొని దానినాశీర్వదించి, విరిచి తన శిష్యులకిచ్చి మీరు తీసికొని తినుడి; యిది నా శరీరమని చెప్పెను. మరియు ఆయన గిన్నె పట్టుకొని కృతజ్ఞతా స్తుతులు చెల్లించి వారికిచ్చి – దీనిలోనిది మీరందరు త్రాగుడి; ఇది నా రక్తము. అనగా పాపక్షమాపణ నిమిత్తము అనేకుల కొరకు చిందింప బడుచున్న నిబంధన రక్తము” అని చెప్పెను (మత్తయి 26:26–28). “ఆదివారమున మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు పౌలు మరునాడు వెళ్లనైయుండి వారితో ప్రసంగించుచు అర్ధరాత్రి వరకు విస్తరించి మాటలాడుచుండెను” (అపో.కా. 20:7).

5. క్రైస్తవులు తమ ఆదాయములో కొంత దేవునికి ఆరాధనలో సమర్పించవలెను. “పరిశుద్ధుల కొరకైన చందా విషయమైతే నేను గలతీయ సంఘములకు నియమించిన ప్రకారము మీరును చేయుడి. నేను వచ్చినప్పుడు చందా పోగుచేయకుండ ప్రతి ఆదివారమున మీలో ప్రతివాడును తాను వర్ధిల్లిన కొలది తన యొద్ద కొంత సొమ్ము నిలువ చేయవలెను” (1 కొరింథీ 16:1–2).

“కొందరు మానుకొనుచున్నట్లుగా సమాజముగా కూడుట మానక ఒకనినొకడు హెచ్చరించుచు, ఆదినము సమీపించుట మీరు చూచిన కొలది మరి యెక్కువగా

అలాగు చేయుచు ప్రేమచూపుటకును, సత్కార్యములు చేయుటకును ఒకనినొకడు పురికొల్పవలెనని ఆలోచింతము" (హెబ్రీ 10:25).

ప్రభువు ఆరాధనకు కూడుకొనుటకు మానరాదు. వారు ప్రతి ఆదివారమున ఆరాధనకు కూడుకొని పైన చెప్పబడిన ఆరాధనాంశములను జరిగించవలెను. దానిలో ఏ ఒక్కటియు విడిచిపెట్టకూడదు. వాటితో ఇంకొకటి కలపకూడదు. ఈ రీతిగా మాత్రమే మనము దేవుని ఆరాధించగలము!!

# 27. వారములో మొదటి దినము

## (The First Day of the Week)

ప్రతి వారములోను ఏడు దినములున్నవి. అయితే దేవుని ఏ దినమున క్రైస్తవుడు ఆరాధించవలెను? ఏదైనా ఒక దినము ఆరాధన దినముగ ప్రత్యేకింపబడెనా? బైబిలు ఏమి బోధించుచున్నది?

ధర్మశాస్త్ర ప్రకారము యూదుల ఆరాధన దినము సబ్బాతు దినమైయుంచెనని మరమందరము ఎరుగుదుము. ఇతర మతములలో చూచిన ముస్లిములు శుక్ర వారమును, బౌద్ధులు “పోయా” దినమును ఆరాధించెదరు. అయితే క్రైస్తవులు సంగతి యేమి? ఆరాధన చేయు దినము ఏదైనను సరియైనదేనా?

మనలో అనేకులు యూదుల చట్టబద్ధమైన సబ్బాతు దినము ఇంకను అమలులో నున్నదని చెప్పుదురు. అయితే అది యూదులకు మాత్రమే యియ్యబడెనని గమ నించుము (నిర్గమ 20:1–17), మనకు యియ్యబడిన ధర్మశాస్త్రము కంటె అది వేరైనది, అది నెరవేర్చబడినది, తొలగించబడినది (యోహాను 1:17; మత్తయి 5:17–19). క్రీస్తు సబ్బాతు నాచరించెను. ఏలయనగా ఆయన వేరొక చట్టము క్రింద జీవించి మరణించెను. ఆ దినమును ఆచరించవలసినదిగా క్రీస్తు ఒక్కసారి కూడ ఆజ్ఞ యివ్వలేదని గుర్తుంచుకొనుట మంచిది. అపొస్తలులు కూడ ఆజ్ఞ యివ్వ లేదని గుర్తుంచుకొనుట మంచిది. అపొస్తలులు కూడ దాని నాచరించలేదు ఆజ్ఞాపించ లేదు. పౌలు సబ్బాతు దినమున సమాజ మందిరములలో ప్రవేశించెను గాని ఆరాధించుటకు వెళ్ళలేదు. అయితే అతడు ఎందుకు వెళ్ళెను? దేవుని వాక్యమును బోధించుటకు, అతని ఉద్దేశమును యూదులు కనుగొనిన తరువాత, అతనికి యూదుల దేవాలయములో ప్రవేశము లభించకపోయెను.

కేథలిక్కులు ఆరాధన దినమును మార్చివేసిరియని చెప్పువారు కొందరున్నారు. బైబిలును మేము యిచ్చితిమని కేథలిక్కులు ఆరోపించుకొందురు. అయితే యీ రెండు అబద్ధమే. క్రీస్తు ధర్మశాస్త్రము క్రిందనున్న వారెన్నడును సబ్బాతును ఆచరించి నట్లు బైబిలు ఎక్కడ బోధించుటలేదు. చరిత్ర కూడ అట్లు చెప్పుటలేదు.

సత్యవాక్యమును మనము సరిగ విభజింపగలిగి (2 తిమోతి 2:15), మోషే ధర్మశాస్త్రమునకు, క్రీస్తు ధర్మశాస్త్రమునకును గల భేదమును గ్రహించినప్పుడు, మోషే చట్టముతో కూడ సబ్బాతు దినము ఎత్తివేయబడెనని (2 కొరింథీ 3:6-16), క్రీస్తు చట్టము ఒక క్రొత్త దినమును అనగా ఆదివారమును ఆరాధన దినముగ ప్రవేశపెట్టెనని చూడగలము. అపొ.కా. 15:13-19 వరకు చదివిన యెడల అన్యజనులలో నుండి క్రైస్తవులయిన వారిని సబ్బాతు నుండియు మోషే చట్టము నుండియు పరిశుద్ధాత్ముడు విడుదల చేసెనని గ్రహించగలవు.

ఆదివారమును గూర్చి, వాక్య ప్రకారము లేని అనేక అభిప్రాయములను నీవు పొందకముందు కొన్ని సంగతులను చూపించగోరుచున్నాను. మొదటిది - వారములో మొదటిదినము క్రైస్తవ సబ్బాతు దినము కాదు. అది విశ్రాంతి దినము కాదు ఆచరించ వలసిన దినము కూడ కాదు. అది పరిశుద్ధ దినము కాదు. ఆచరించవలసిన దినము కూడా కాదు. అది పరిశుద్ధ దినము కాదు. అయితే అదేమిటి? అది క్రైస్త వులు సమాజముగ కూడుకొని దేవునినారాధించుటకు ప్రత్యేకపరచబడిన ప్రభువు దినము. పాత నిబంధన సబ్బాతుతో దానికి ఏమియు పోలికలు లేవు.

**ఆదివారమును గూర్చి వాక్యమేమి చెప్పుచున్నదో గమనించుము :**

1. ఆదివారమున క్రీస్తు సమాధి నుండి లేచెను (మత్తయి 28:1-7). ఆయన పునరుత్థానుడైన తరువాత ఆదివారమున తన శిష్యులను రెండుసార్లు కలిసికొనెను (యోహాను 20:1,19,26).

2. పరిశుద్ధాత్ముడు పెంతెకోస్తు దినమున కుమ్మరింపబడెను. అది ఆదివారము (అపొ.కా. 2:1-4). అది మనకెట్లు తెలియును? ఏలయనగా పెంతెకోస్తు ఎల్లప్పుడు వారములో మొదటి దినముననే వచ్చును.

3. మొట్టమొదటిగా సువార్త వారములో మొదటి దినమున ప్రకటించబడెను.

4. సంఘము ఆదివారమున స్థాపించబడెను (అపొ.కా. 2:38-47).

5. ఆదివారమున మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు పౌలు మరునాడు వెళ్ళనైయుండి వారితో ప్రసంగించుచు అర్ధరాత్రి వరకు విస్తరించి మాటలాడు చుండెను" (అపొ.కా. 20:7).

6. ఆదివారమున క్రైస్తవులు కానుకలనీయవలెనని చెప్పబడెను. "పరిశుద్ధుల కొరకైన చందా విషయమైతే నేను గలతీయ సంఘములకు నియమించిన ప్రకారము మీరును చేయుడి. నేను వచ్చినప్పుడు చందా పోగు చేయకుండ ప్రతి ఆదివారమున మీలో ప్రతివాడును తాను వర్ధిల్లిన కొలది తన యొద్ద కొంత సొమ్ము నిలువ చేయవలెను" (1 కొరింథీ 16:1-2). ఇది బహిరంగ సమావేశము అని పౌలు చెప్పిన మాటలను బట్టి గ్రహింపగుచున్నది. ఆరాధన దినమయిన యెడల పౌలు క్రైస్తవులను ఆదివారము కేవలము చందా నిచ్చుటకే ఎందుకు కూడుకొనవలెనని చెప్పెను? సబ్బాతు దినమను యింకను ఆచరించువారు పౌలు బోధను గ్రహింపక యున్నారా? అయితే ఎందుకు గ్రహింపకయున్నారు?

7. ఆదినము సమీపించిన కొలది క్రైస్తవులు సమాజముగా కూడుకొనుట మానరాదు (హెబ్రీ 10:25). ఆ దినము ఆదివార దినము. యోహాను దానిని ప్రభువు దినమని చెప్పెను (ప్రకటన 1:10). అది ఆరాధన దినము, ప్రభువును వెనుక నుంచుట కంటె ముందునుంచు దినము.

ఇంకను పాత నిబంధన ననుసరించువారు రోమా 7:1-7; 2 కొరింథీ 3వ అధ్యాయము ఎఫెసీ 2, కొలస్స 2, హెబ్రీ 8:7-10లను జాగ్రత్తగా మరియొకసారి చదువవలెను. మనము మోషే ద్వారా కలిగిన ధర్మశాస్త్రము క్రిందలేము గాని క్రీస్తు ధర్మశాస్త్రము క్రిందయున్నామని గ్రహించవలెను. ఆయన చట్ట ప్రకారము ఉన్నట్టి దినమందు ఆయనను ఆరాధించెదము గాక. దానికంటె తక్కువైన దానిని ప్రభువు అంగీకరించరు.

# 28. నీ వినికిడి యెట్లున్నది?

## (How is your Hearing?)

ఈ ప్రశ్న నీ వినికిడి శక్తిని గూర్చి యున్నట్టిది కాదు. అయితే మనము వినుచున్న దాని యొక్క ప్రాముఖ్యతను గూర్చి చెప్పుటకు నేనీ ప్రశ్న వేసాను. సరియైన సంగతులను వినుట ఎంత ప్రాముఖ్యమో నీవు గమనించావా? దీనిని గూర్చి ఆలోచించుము. నీవు వినుచున్న దానిని నీవు నమ్మే అవకాశమున్నందు వలన నీవు సత్యమును వింటే సత్యమును నమ్ముదువు. అట్లుగాక అసత్యమును వింటే నీవు అసత్యాన్నే నమ్మే పరిస్థితి ఉంటుంది. యిది చాలా సింపుల్.

చాలా మట్టుకు మనమేమైయున్నామో అది మనము యేమి విన్నామో, విశ్వసించామో, యేమి అంగీకరించామోయను దానిపై ఆధారపడియుండును. సత్యమును నమ్ముట ఎంత సులభమో అసత్యమును నమ్ముట కూడా అంత సులభమే. మనము వినిన సంగతులను పరీక్షించకుండా అవి వాస్తవమని అంగీకరిస్తే ప్రమాదము లేకపోలేదు.

క్రైస్తవ మార్గములో విభిన్న సిద్ధాంతములు బోధలు ఎందుకు అన్నివున్నాయి? ఏ సంఘమైనా పరవాలేదు, అన్నీ ఒక్కటేయని ప్రజలు ఎందుకు నమ్ముచున్నారు? క్రీస్తు నామముగాక వారు ఏవేవో పేర్లుతో ఎందుకు పిలువబడుచున్నారు? యిన్ని విభేదములెందుకు వున్నాయి? వీటన్నిటికి ఒకటే సమాధానం ఈయగలము. అదేమంటే ప్రజలు తాము విన్న దానిని సత్యమని అంగీకరించేసారు. గాని వారికి చెప్పబడినది అసత్య బోధ! ఇంకో మాటలో వారేమి నమ్ముదురో అదే అయ్యున్నారు. వారట్లు బోధింపబడ్డారు గనుక వారు దానిని నమ్ముదురు.

మనము మత సంబంధ వ్యవహారాల్లో సరిగయుండాలంటే మనము వినేది అసత్యము కాదు గాని సత్యమే అయ్యుండాలి. మానవునిపై గాక దేవుని మీదనే

మన విశ్వాసాన్ని ఉంచుదుము. అనగా మనము బైబిలును చదువుచుయుండాలి. మరియు దేవుడు మననుండి యేమికోరుచున్నారో ఎరిగినవారమైయుండాలి. ఆయన చెప్పినదే చేయుచున్నామని నిర్ధారణ కలిగియుండాలి. దేవుని వాక్యమును వినుటవలన అసలైన విశ్వాసము కలుగును (రోమా 10:17). క్రీస్తు మాటలకు లోబడుట ద్వారా మనకు విశ్వాసము కలుగును. (హెబ్రీ 8:9; మార్కు 16:16).

ఒకే ఒక్క విశ్వాసమున్నది. సత్యము మనలను స్వతంత్రులుగా చేయును (యోహాను 17:17; 8:32). అంతేకాకుండా సత్యమును వినినవారందరు దానినంగీక రించిన యెడల దానికి లోబడిన యెడల వారందరు ఒకేలాగుందురు. దానికి భిన్నముగా యున్నవారు అసత్యమును నంగీకరించినవారు అబద్దానికి లోబడినవారు.

దేవుని పవిత్ర వాక్యాన్ని బోధించే గొప్ప బాధ్యత మనపైయున్నది. మరీ ముఖ్య ముగా మనము చెప్పేదానిని ప్రజలు అంగీకరిస్తారనే భావము కలిగియుండాలి. వారికి సత్యము బోధించిన యెడల, సత్యాన్ని అంగీకరిస్తారు గాని అసత్యాన్ని బోధిస్తే అసత్యాన్నే అంగీకరిస్తారని గ్రహించుకొనవలెను. అందువలననే ప్రజలకు బోధించా లని యేసు ఆజ్ఞాపించడమే కాక యేమి బోధించాలో కూడా తెలియజేసియున్నారు. (మత్తయి 28:19-20; మార్కు 16:15-16; 2 తిమోతి 4:2).

మనమీ లోకానికి సత్యమును ఎంత బోధిస్తామో వారు దానిని అంత విశ్వసిస్తారు. అయితే ఒక వ్యక్తిగా నీ పరిస్థితి యేమిటి? నీకేమి బోధించబడుచున్నదో జాగ్రత్తగా గ్రహించావా? నీవేమి వినుచున్నావో జాగ్రత్తగా బేరీజు వేసికొనుచున్నావా? దయచేసి జాగ్రత్తగా వినుము, దీర్ఘముగా పఠించుము, నిశితముగా పరీక్షించుము, పోల్చి చూడుము, నీవు విన్నది, చదివినది సత్యమో కాదో జాగ్రత్తగా పరీక్షించుము. ఎంత కఠినమైన పరీక్షనైనను సత్యము తట్టుకోగలదు. నీవు నమ్మిన దానిని పరీక్షించు కొనుము. లేఖనములతో పోల్చిచూడుము. మరియు అసత్యమునకు బదులు సత్యము నంగీకరించుము. గతంలో తప్పునంగీకరించామని అంగీకరించుట కష్టమగును గాని నీవు సత్యమునకు లోబడినప్పుడే రక్షింపబడగలవు. అవును నీవు యేమి వినుచున్నావో అది నీ నిత్య గమ్యమును నిర్ణయించును, గనుక నీవేమి వినుచున్నావో జాగ్రత్తగా చూచుకొనుము!

# 29. నీవు దేవునితో వాదించలేవు

## (You can't argue with God)

కొందరు తమకిష్టమైన వాక్యమునే అంగీకరించి తమకిష్టము లేని దానిని గూర్చి వాదించుదురు. అందువలన వారు బైబిలులోని సంగతులను పాక్షికంగా అంగీకరిస్తారు, పాక్షికంగా నిరాకరిస్తారు. వారు వివరిస్తారు, వాదిస్తారు, మిగతావి నిరాకరిస్తారు. పరిశుద్ధ వాక్యమును వారిట్లు దుర్వినియోగము చేస్తారు.

లేఖనములోని ఏ భాగమును గూర్చియైనను మనకు సత్యము కావాలి, దానిని గూర్చిన సత్యమంతా కావాలి. అక్కడితో ఆగిపోక సత్యమునంతా అంగీకరించాలి. మన యెడల దేవుని చిత్తాన్ని అంతా తెలిసికోవాలి. యితరులకు దానిని బోధించాలి. దేవుని వాక్యభాగమును దేనినైనను బుద్ధిపూర్వకముగా నిరాకరించకూడదు, అది ఎవరికీ సహాయకారి కాదు. పాక్షిక సత్యము నిష్ప్రయోజనము.

రక్షింపబడాలంటే విశ్వాసముంచితే చాలు అని బోధించేవారున్నారు. యోహాను 3:16; 3:36; 5:24; అపో.కా. 16:31లను దీనికి సపోర్టుగా వాడుదురు. గాని విశ్వాసముతో విధేయతను కూడ బైబిలు కోరుచున్నది. ఈ పై వచనములు ఖచ్చితముగా విశ్వాసమును గూర్చి బోధించుచున్నవని ఎరుగుదుము. అయితే మన ఆత్మల రక్షణ కొరకు ఈ వచనములను మాత్రమే ఉపయోగిస్తే సరిపోదు. ఈ వచనములను ఉపయోగించువారు బహుశా "విశ్వాసమొక్కటి మాత్రమే చాలునని" బోధిస్తారు. బహుశా వారు లేఖనములను అపార్థము చేసికొనియున్నారు. విశ్వాసము యొక్క భావాన్ని గమనించకుండా యున్నారు.

మానవుడు మారుమనస్సు పొందకపోతే నశిస్తాడని యేసు చెప్పారు (లూకా 13:3). అన్నిచోట్ల యున్న మనుష్యులందరు మారుమనస్సు పొందాలని దేవుడు

ఆజ్ఞాపించుచున్నట్లు పౌలు చెప్పాడు. దీనిని బట్టి మారుమనస్సు పొందితేనే రక్షింపబడ్డామని కొందరు తలంచవచ్చును. గాని రక్షింపబడడానికి మారుమనస్సు ఒక్కటే చాలదు. అయితే సమస్త జనులు మారుమనస్సు పొందవలెనని దేవుడు చెప్పుదానిని మనం గ్రహించుకోవాలి. రక్షింపబడాలంటే బాప్తిస్మము అవుసరమని చెప్పే లేఖనాలు బోలెడున్నాయి (అపొ.కా. 22:16; రోమా 1:3-4). అయితే బాప్తిస్మము ఒక్కటి మాత్రమే పొందితే సరిపోవునా? మారుమనస్సు సంగతియేమిటి? బాప్తిస్మము అవుసరం అనే విషయంలో ప్రశ్నలు యేమీవుండరాదు. రక్షణ విషయంలో దేవుడు చెప్పిన సత్యమునంతటికీ మనం లోబడాలి.

పెంతెకోస్తు దినమునాటి ప్రజలు మారుమనస్సు పొంది పాపక్షమాపణ నిమిత్తము వారందరు బాప్తిస్మము పొందారు. పేతురు వారికి ఆజ్ఞపించాడు (అపొ.కా. 2:38). ఇక్కడ విశ్వాసమును గూర్చినది ఏమీ బోధించకపోయినను, వారడిగిన ప్రశ్నను బట్టి వారు విశ్వసించియే అట్లు అడిగిరని గ్రహించుకొనవచ్చును. "మీరు మారు మనస్సు పొంది మీలో ప్రతివాడును యేసుక్రీస్తు నామమున పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందుడి, అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరమును పొందుదురని చెప్పబడెను. ఈ విషయంలో సందేహం యేమీలేదు. దానినందరం అంగీకరించాలి.

మనము రక్షణ మార్గాన్ని గూర్చి గాని మరి ఏదైనా అంశమును గూర్చిగాని పఠించుచున్నప్పుడు ఆయంశముపై దేవుడు చెప్పినదంతయు అంగీకరించెదమనే స్వభావము కలిగియుండాలి. సత్యమునంతా దేవుడు ఒకే వచనంలో బయలుపరచ లేదన్నది వాస్తవము లేక కొన్ని వచనములలోనే చెప్పబడియుండలేదు. సరిగదా సువార్త ఆజ్ఞలన్నియు ఒకే వచనములో ఆయన ఇయ్యలేదు. మనము ఒకటి రెండు వచనములు చదివి అక్కడితో ఆగిపోక దేవుడు బయలుపరచిన వచనములన్నియు ఏకీభవింపజేయాలి. అట్లు చేయుటలో దేవుడేమి కోరుచున్నారో మనము తెలిసికొనగలము. దీని విషయమైన వాగ్దానము ఏమీ అక్కర్లేదు.

మనము దేవుని వాక్యముతో వాదించేవారముగా యుండరాదు. సరిగదా మనం అంగీకరించిన దాని కొరకు సత్యవాక్యమును నిరాకరింపకూడదు. అట్లయినప్పుడు ఎల్లవేళలా మనం నష్టపోతాము. మన ప్రభువు చెప్పిన సంగతులను జ్ఞాపకముంచు

కొనుట ముఖ్యము. “నన్ను నిరాకరించి నా మాటలను అంగీకరింపని వానికి తీర్పు తీర్చువాడొకడు కలడు. నేను చెప్పిన మాటయే అంత్యదినమందు వానికి తీర్పు తీర్చును. ఏలయనగా నా అంతట నేనే మాటలాడలేను, నేను ఏమనవలెనో యేమి మాటలాడవలెనో దానిని గూర్చి నన్ను పంపిన తండ్రియే నాకాజ్ఞ యిచ్చియున్నాడు. మరియు ఆయన ఆజ్ఞ నిత్యజీవమని నేనెరుగుదును. గనుక నేను చెప్పుచున్న సంగతులను తండ్రి నాతో చెప్పిన ప్రకారము చెప్పుచున్నాననెను” (యోహాను 12:48–50). మన ప్రభువు సయితము దేవుని వాక్యమును మార్పు చేయ సాహసించలేదు. మానవ మాత్రుడెవడు అట్లు చేయ ప్రయత్నించరాదు.

# ౩౦. ఆధునిక పరిసయ్యులు, సద్దూకయ్యులు

## (The New Pharisees and Sadducees)

యేసుక్రీస్తు మోషే ధర్మశాస్త్ర కాలములో జీవించి మరణించారు. ధర్మశాస్త్రమును నెరవేర్చుటకే గాని దానిని కొట్టివేయుటకు తాను రాలేదని ఆయన చెప్పారు (మత్తయి 5:17-18). గనుక ఏ మానవునికీ వీలుకాకపోయినను ఆయన దానిని పరిపూర్ణముగా పాటించారు. (అయితే ఆయన జీవించిన కాలములో మోషే ధర్మశాస్త్రము ననుసరించు వారు అనేక అంశాలలో విభజింపబడియుండిరి. వారిలో పరిసయ్యులు సద్దూకయ్యులు అను వారు ముఖ్యులు. పరిసయ్యులు దూతల యందును, పునరుత్థానమందును నమ్మిక గలవారు. సద్దూకయ్యులు అనాత్మవాదులు. వీటి ఉనికిని నిరాకరించేవారు.

పరిసయ్యులు సద్దూకయ్యులు ధర్మశాస్త్రము నెంతపాడు చేసారంటే దానినంతా వారి పారంపర్యాచారములతోనే నింపివేసారు. వారు దేవుని వాక్యముతో మానవ పారంపర్యములను ఎంతమట్టుకు కలిపివేసారంటే, వాటి తేడా కన్పించేదేకాదు. అందువలన క్రీస్తు వారిని నిర్లక్ష్యము చేయలేదు, వారితో రాజీపడలేదు, వారిని సమర్థించలేదు. వారి పద్ధతులను, బోధలను ఆయన నిశితంగా ఖండించారు.

ఈ ప్రజలతో ఆయన పడిన ఇబ్బందులను కొన్ని పరిశీలింతము: ఆయన మాటలాడుచుండగా ఒక పరిసయ్యుడు తనతో కూడ భోజనము చేయమని ఆయనను పిలువగా ఆయన లోపలికి వెళ్లి భోజన పంక్తిని కూర్చుండెను. ఆయన భోజనమునకు ముందు స్నానము చేయలేదని ఆ పరిసయ్యుడు చూచి ఆశ్చర్యపడెను. అందుకు ప్రభువు ఇట్లనెను - పరిసయ్యులైన మీరు గిన్నెను పళ్లెమును వెలుపల శుద్ధిచేయుదురు గాని మీ అంతరంగము దోపుతోను, చెడుతనముతోను నిండియున్నది. అవివేకులారా, వెలుపలి భాగమును చేసినవాడు, లోపలి భాగమును చేయలేదా? కాగా మీకు కలిగినవి ధర్మము చేయుడి; అప్పుడు మీకన్నియు శుద్ధిగా ఉండును.

“అయ్యో పరిసయ్యులారా, మీరు పుదీనా, సదాప మొదలైన ప్రతి కూరలోను పదియవవంతు చెల్లించుచున్నారే గాని న్యాయమును దేవుని ప్రేమను విడిచిపెట్టు చున్నారు. వాటిని మానక వీటిని చేయవలసియున్నది. అయ్యో పరిసయ్యులారా మీరు సమాజమందిరములలో అగ్రపీఠములను సంత వీధులలో వందనములను కోరుచున్నారు. అయ్యో మీరు కనబడని సమాధులవలె ఉన్నారు. వాటిమీద నడుచు మనుష్యులు (అవి సమాధులని) యెరుగరనెను” (లూకా 11:37-44).

“అప్పుడు యేసు - చూచుకొనుడి, పరిసయ్యులు సద్దూకయ్యులు అనువారి పులిపిండిని గూర్చి జాగ్రత్తపడుడని వారితో చెప్పెను” (మత్తయి 16:6).

“అయ్యో వేషధారులైన శాస్త్రులారా, పరిసయ్యులారా మీరు మనుష్యుల యెదుట పరలోక రాజ్యమును మూయుదురు, మీరందులో ప్రవేశింపరు, ప్రవేశించువారిని ప్రవేశింపనీయరు. అయ్యో వేషధారులైన శాస్త్రులారా, పరిసయ్యులారా ఒకని మీ మతములో కలుపుకొనుటకు మీరు సముద్రమును భూమిని చుట్టివచ్చెదరు. అతడు కలిసినప్పుడు అతని మీకంటే రెండంతలు నరకపాత్రునిగా చేయుదురు” (మత్తయి 23:13-15).

“అంధులైన పూర్ణ దుర్శకులారా దోమలేకుండా వడియగట్టి ఒంటెను మ్రింగువారు మీరే. అయ్యో వేషధారులైన శాస్త్రులారా, పరిసయ్యులారా మీరు గిన్నెయు పళ్లెమును వెలుపట శుద్ధి చేయుదురు గాని అవి లోపల దోపుతోను, అజితేంద్రియముతోను నిండియున్నవి. గ్రుడ్డి పరిసయ్యుడా గిన్నెయు పళ్లెమును వెలుపట శుద్ధియగునట్లుగా యుంచి వాటి లోపల శుద్ధిచేయుము. అయ్యో వేషధారులైన శాస్త్రులారా, పరిసయ్యులారా మీరు సున్నము కొట్టిన సమాధులను పోలియున్నారు. అవి వెలుపల శృంగారముగా అగుపడును గాని లోపల చచ్చిన వారి యెముకలతోను, సమస్త కల్మషముతోను నిండియున్నవి. అలాగే మీరు వెలుపల మనుష్యులకు నీతిమంతులుగా నగపడు చున్నారు గాని లోపల వేషధారణతోను అక్రమముతోను నిండియున్నారు.

అయ్యో వేషధారులైన శాస్త్రులారా, పరిసయ్యులారా మీరు ప్రవక్తల సమాధులను కట్టించుచు నీతిమంతుల గోరీలను శృంగారించుచు మనము మన పితరుల దినములలో ఉండిన యెడల ప్రవక్తల మరణ విషయములో వారిలో పాలివారమై యుండక పోదుమని చెప్పుకొందురు. అందువలననే మీరు ప్రవక్తలను చంపినవారి కుమారులై

యున్నారని మీ మీద మీరే సాక్ష్యము చెప్పుకొనుచున్నారు. మీరును మీ పితరుల పరిమాణమును పూర్తిచేయుడి. సర్పములారా, సర్పసంతానమా నరక శిక్షను మీరేలాగు తప్పించుకొందురు?" (మత్తయి 23:24-33).

అందువలననే యేసు తన శిష్యులతో "శాస్త్రుల నీతికంటెను, పరిసయ్యుల నీతికంటెను మీ నీతి అధికము కాని యెడల మీరు పరలోక రాజ్యములో ప్రవేశింప నేరరని మీతో చెప్పుచున్నాననెను" (మత్తయి 5:20).

శాస్త్రులు, పరిసయ్యులు, సద్దూకయ్యులు అనువారు వేర్వేరు గుంపులవారైనను, వారిలో వారికి పొసగక పోయినను, యేసుక్రీస్తును విమర్శించుటలో వారందరు ఏకీభవించారు. "అప్పుడు పరిసయ్యులును సద్దూకయ్యులును వచ్చి ఆయనను శోధించుటకు ఆకాశమునుండి యొక సూచకక్రియను తమకు చూపుమని ఆయనను అడుగగా..." అని మత్తయి 16:1లో మనం చదువగలము. మరియొక సందర్భములో "పరిసయ్యులు వెలుపలికి పోయి వెంటనే హేరోదీయులతో కలసికొని ఆయన నేలాగు సంహరింతుమాయని ఆయనకు విరోధముగా ఆలోచన చేసిరి" (మార్కు 3:6). ఆయన సద్దూకయ్యుల నోరు మూయించెనని పరిసయ్యులు విని కూడి వచ్చిరి. వారిలో ఒక ధర్మశాస్త్రోపదేశకుడు ఆయనను శోధించుచు బోధకుడా ధర్మశాస్త్రములో ముఖ్యమైన ఆజ్ఞ ఏదియని అడిగెను" (మత్తయి 22:34-36).

చివరిగా వారి యొక పట్టుదలను బట్టియు, శిష్యుల సహకారమును బట్టియు వారు యేసును పట్టుకొని బంధించి ప్రధాన యాజకుని యొద్దకు తీసికొని వచ్చిరి. (మత్తయి 25:26) "ఉదయమైనప్పుడు ప్రధాన యాజకుడును ప్రజల పెద్దలందరును యేసును చంపించవలెనని ఆయనకు విరోధముగా ఆలోచన చేసి ఆయనను బంధించి తీసికొనిపోయి అధిపతియైన పొంతిపిలాతునకు అప్పగించిరి" (మత్తయి 27:1,2). తరువాత ఆయనకు అన్యాయపు తీర్పు తీర్చి, సిలువవేసి చంపిరి. ఆయన పాతిపెట్ట బడెను. గాని మరణము ఆయనను బంధించియుంచలేకపోయెను. ఆయన సమాధి నుండి సజీవుడై తిరిగి లేచెను. గనుక యూదుల పెద్దలు కావలి వారికి లంచమిచ్చి ఆయన శిష్యులాయన శరీరమును ఎత్తికొనిపోయిరని చెప్పబూనుకొన్నారు (మత్తయి

28:12-13). ఈ వివిధ మత గుంపుల వారు, యేసును గూర్చిన వారి విముఖత వలన యేసు అప్పగింపబడి చంపబడ్డారని జ్ఞాపకముంచుకొనుము.

ఇదంతయు లేఖనములలో చదివి యిది ఎంత విచారమోయని తలస్తాము. అయితే మన మధ్య ఆధునిక సద్దూకయ్యులు పరిసయ్యులు అనేకులున్నారు. క్రీస్తు శరీరమైన సంఘము వారివలన నష్టపోవుచున్నది. ఆధునిక పరిసయ్యులు, సద్దూక య్యులు ఎవరు? మన చుట్టూయున్న డినామినేషన్ల సంఘములవారే. క్రీస్తు బోధకు బదులుగా మానవ కల్పిత బోధలను వారు ప్రవేశపెట్టారు. క్రైస్తవ్యాన్ని వారు కలుషితం చేసారు. నిర్వీర్యం చేసారు, పాడుచేసారు. క్రైస్తవులను వివిధ శాఖలుగా విడగొట్టేసారు. వారు ఒకరినొకరు వ్యతిరేకిస్తారు, వేర్వేరు దారులలో చలిస్తారు, క్రీస్తు సంఘాన్ని వ్యతిరేకించడానికి అందరికంటె ముందు వుంటారు.

క్రీస్తు సంఘమును గూర్చి మత శాఖల వారికి ఎంత తెలుసో నీవు ఆశ్చర్యపోతావు. వారైతే అన్ని సంఘాలు మంచివేయని చెబుతారు. క్రీస్తు సంఘము దగ్గరికి వచ్చేసరికి మాత్రము వారికి పడదు. క్రీస్తు సంఘము తప్ప ఏ సంఘమైనా పరవాలేదని వారు చెబుతారు.

మత శాఖలన్నీ అనేక సంగతులను గూర్చి వేర్వేరుగా తలస్తారు గాని వారందరు ఒక విషయమై ఏకీభవిస్తారు. అదే క్రీస్తు సంఘాన్ని వ్యతిరేకించుటలో! ఎందువలన? మేము బైబిలులో లేని వాటిని బోధించుచున్నామా? లేఖనముల ప్రకారము లేని నామమును ధరించుకొన్నామా? ఒకటికంటె ఎక్కువ సంఘములుండ వచ్చునా? ఒకడు దేవుని సువార్తకు లోబడితే ప్రభువతనిని తన సంఘముతో చేర్చుకొనరా? బైబిలును మాత్రమే అనుసరిస్తే తప్పా?

మత్తయి, మార్కు, లూకా, యోహాను సువార్తలను మరల మరల చదువుము. పరిసయ్యులు సద్దూకయ్యులు ప్రభువును ఎన్నిసార్లు ఎదురాడారో గమనించుము. వారిని గూర్చి ఆయన యేమి చెప్పారో గమనించుము. తరువాత అపొస్తలుల కార్యముల గ్రంథమును చదివి సౌలు క్రీస్తు సంఘమును ఎట్లు హింసించాడో

గమనించుము. సత్యమును గ్రహించి అతడే చివరకు క్రీస్తు సంఘసభ్యుడయ్యాడు. ఏదైనా డినామినేషన్‌లో యుండి ప్రభువు సంఘమును వ్యతిరేకించకుండా జాగ్రత్త పడుము! క్రీస్తు సంఘాన్ని వ్యతిరేకిస్తే, క్రీస్తును వ్యతిరేకించువాడవగుదువు.

మనుష్యులు, ముఖ్యముగా మత గురువులు క్రీస్తు సంఘాన్ని గూర్చి చెప్పే వాటిని మరచిపో. క్రీస్తు సంఘాన్ని దర్శించు, మాతో కలిసి బైబిలును ధ్యానించు. దానిలో క్రీస్తు సంఘమున్నదో లేదో కనుగొనుము. మేమడిగేది అంతా ఇంతే!

## 31. మతసంబంధముగా తాము చేసేది ఎందుకు చేస్తారు?

**(Why do people do what they do in the Name of Religion?)**

తమ భక్తిని ప్రదర్శించుచు కొందరు తమ ఛాతీలను కొట్టుకొంటారు. మరికొందరు రక్తాలు కారునట్లు తమ వీపు చిట్లగొట్టుకొంటారు. ఇట్టివారిని నేను చూచాను. మరికొందరు జంతుబలులు అర్పిస్తారు, రకరకాల వింత చేష్టలను చేస్తారు. కేథలిక్కులు, ప్రొటెస్టాంటులు ఒకరినొకరు విభేదించుకొంటారు. కొందరు గోవులనారాధిస్తారు, వాటి మూత్రాన్ని త్రాగుతారు. అయితే భక్తి పేరుతో ఇవన్నీ వీరు ఎందుకు చేస్తారు? అంటే వాళ్లకు తెలిసినదంతా అంతే. వారికట్లు నేర్పించబడినది. వారిలో అనేకులు సహృదయులే, ఇవన్నీ వారు చేయాలి కాబోలునని వారు తలంచుదురు.

భక్తి కలిగియుంటే సరిపోదు. యేసు కాలములో యూదులు చాలా భక్తిపరులే. గాని వారు చేసేదంతా మనుష్యులకు కనబడవలెనని చేసేవారు (మత్తయి 6). మరికొందరేమో అజ్ఞానము వలన ఆయా పనులు చేసవారు (అపొ.కా. 17). మానవ కల్పిత బోధలను కూడా వెంబడించేవారున్నారు. వారు దేవుని మాటలను గాక మానవ బోధలను పాటించేవారు (మత్తయి 7:21-23; 15:9). ఇంకా కొందరేమో ధనార్జన కొరకు భక్తిపరులమని నటిస్తారు. అట్టివారు జీతగాళ్లని పిలువబడ్డారు. (యోహాను 10:12-13). వారికి డబ్బు ముట్టినంతవరకు యేమి చేయమని చెప్పినా చేస్తారు.

భక్తిమార్గములో ఒకడు ఎంత మంచివానిగా కనబడినా అజ్ఞానము వలన, మూఢ నమ్మకము వలన, పనికిమాలిన సంగతులనేకములను చేయువారున్నారు. అవి హానికరము, పాపము, నిష్ప్రయోజనము. భక్తిమార్గములో ప్రతివాడు సత్యమునే వెదకాలి. సత్యమున్నది ఒక్కటే. అది దానికదే స్వవిరుద్ధముకాదు. సరిగదా దానిని

మనం తెలిసికొనవచ్చును, దానిని బట్టి చలించవచ్చును (యోహాను 17:17; 8:32). యిది జరిగినప్పుడు అందరు ఒకేలాగున ఆరాధిస్తారు, పనిచేస్తారు, జీవిస్తారు. దాని ఫలితములు ఆనందదాయకం. దేవుడు ఘనపరచబడును.

మనము సత్యమునెట్లు కనుగొందుము? దానినెట్లు పొందగలము? సృష్టికర్త ఒకడున్నాడనే భావముతో ఆరంభించాలి. మన చుట్టూయున్న ప్రకృతిని తిలకిస్తే సృష్టికర్తను మనం గ్రహించుకోవచ్చును. ఆయన ఒక్కడే. ఆయనే దేవుడు అని గ్రహించాలి. సృష్టికర్తయైన దేవుడంటే ఆయనను మనము ఎట్లు గుర్తించగలము? ఒప్పుకోగలము? ఆయనకొక చిత్తం అంటూవున్నదా? ఆయన మాటలాడారా? ఆయన మానవులకెట్లు బయలుపరచుకొన్నారు? యేమి చెప్పారు? వాటిని గూర్చి మనం యేమి చేయాలి?

తరువాత ఆయన చిత్తమును తెలిసికొనుట మన విధియగును. అయితే దేవుని నుండి కలిగినవని చెప్పుకొనే గ్రంథాలు అనేకములున్నాయి. అయితే నిజ దేవుని గ్రంథమునెట్లు తెలిసికొనగలము? బైబిలుతో వాటిని పోల్చిచూడుము. ఉదాహరణకు సృష్టిని గూర్చి, దేవుని గూర్చి, మానవుని మంచిని గూర్చి చెడుగును గూర్చి ఏ గ్రంథము చెప్పుచున్నది? మానవుని మరణానంతరం జరిగే సంగతులను గూర్చి ఏ గ్రంథము చెప్పుచున్నది? ఇంకా అనేకములు చెప్పుకొనవచ్చును గాని అన్ని విషయాల్లో యధార్ధముగా కనబడేది బైబిలు ఒక్కటి మాత్రమే. అది ప్రతి సంవత్సరము లోకంలో ఎక్కువ అమ్ముడగుచున్న గ్రంథము. కోట్లకొలది ప్రతులు ప్రతి సంవత్సరము ముద్రింప బడుచున్న గ్రంథము అది.

మత సంబంధ విషయాల్లో మానవుని అభిప్రాయం కొదు గాని నీకు నీవే పరిశోధించుము. నీవు తెలివిగలవాడవు, దేవుడు నీకు మంచి మనస్సునిచ్చారు. నీవు గ్రహించుకోగలవు, నీకు నీవే పఠించగలవు. లేఖనములు పరిశోధించి అవి యేమి చెప్పుచున్నవో తెలిసికో.

దేవుడొక్కడే, దేవుడిచ్చిన మార్గము (మతము) ఒక్కటే. అట్లే ఆయన గ్రంథము ఒక్కటే, చిత్తము ఒక్కటే. ఆ గ్రంథము చెప్పేది మానవుడు అంగీకరించుట కారంభించి

నప్పుడు ప్రస్తుతము తాను చేసే అనేక సంగతులను విరమించుకొంటాడు. సరియైన సంగతులను చేయనారంభిస్తాడు. సత్యము మనలను స్వతంత్రులనుగా చేయును (యోహాను 8:32). దానికి లోబడినప్పుడది రక్షించును (1 పేతురు 1:22,23; 16:16). నమ్మకముగా యున్నవానికి నిత్యజీవ నిరీక్షణ నొసగును. (ప్రకటన 2:10).

మతసంబంధ విషయాల్లో నీవు గ్రుడ్డివానిగా ఉండనక్కర్లేదు. క్రొత్తవానిగా ఉండనక్కర్లేదు. మనము దేవుని చిత్తమును జరిగించునప్పుడు ఈ లోకానికి భిన్నముగా యుంటాము. ఈ లోకస్థులకు వేరుగా జీవించుదుము. నైతికంగా మంచి జీవితమును జీవిస్తాము. ఎల్లప్పుడు సత్యమునే చెప్పుదుము. దేవుని మనము వినయ విధేయతలతో, భయభక్తులతో, జ్ఞానముతో సేవింతుము. మన బోధ ఎల్లప్పుడు దేవుని వాక్యమును బట్టియే యుండును. అది సత్యముపైనే ఆధారపడియుండును (యోహాను 14:6). అదే సమయంలో మనం చేయునది దేనిని గూర్చి సిగ్గుపడనక్కరలేదు. సత్యమును పరిశోధించి తెలిసికోవాలనుకొనే వారికి వాక్యమును పరిశోధించాలనే కాంక్ష అవసరము.

# ౩౨. తప్పుల నొప్పుకొనుట
## (Confessing of Faults)

"నేను పాపము చేసాను" అని ఒప్పుకొనుట ఎవనికైనా కష్టమే. బైబిలు చదువు చుండగా చాలా తక్కువమంది ఆ పని చేస్తారని మనం గమనించగలము. అంతే కాదు ఆదినుండి నేటివరకు ఈ విషయంలో మానవజాతి యేమీ మారలేదు. అయితే మానవుడు పాపియే. గనుక నేను పాపము చేసానని ఒప్పుకోగలడు. యిది క్రైస్తవులకు, క్రైస్తవేతరులకు వర్తిస్తుంది.

క్రైస్తవుడగుటకు దేవునికి లోబడిన తరువాత ఒకడు ప్రభువుకు నమ్మకముగా జీవించాలి. అంటే అతడు పొరబాట్లు చేయకుండా పరిపూర్ణ జీవితం జీవిస్తాడని అర్థము కాదు. గాని అతడు ప్రయత్నం చేయాలి. అట్లు చేయుటలో ఆయన వెలుగులో నున్న ప్రకారము అతడు వెలుగులో నడువగలడు. (1 యోహాను 1:7). అయినను అందరు నమ్మకముగా యుండలేరు. అనేకులు తప్పిపోవుదురు, వెనుకకు తిరిగి పోదురు. పొరబడతారు, పాపము చేస్తారు. నశించుదురు. అదే సమయంలో దేవుని పనికి గొప్ప దెబ్బతీస్తారు. దేవుని బిడ్డలే అయినా పొరబాటులో యున్నవారగుదురు. ఇట్టి సందర్భాల్లో యేమి చేయాలి? యేమి చేయగలము?

మారుమనస్సు పొంది ఆత్మీయ జీవితంలోనికి పునఃప్రవేశించాలనే కోరిక గలవారిని బహిష్కరించకుండా, సంతోషంతో ఆహ్వానించాలి (1 కొరింథీ 5; మత్తయి 18:15-17). అట్టివారిని మనం ప్రోత్సహించాలి. వారిని తిరిగి సంపాదించుకొనుటకు ప్రతి ప్రయత్నము చేయాలి. పాపములో యున్నవారు తిరిగి సహవాసములో చేరడానికి లేఖనములు చెప్పుచున్నట్లు వారు చేయాలి.

ఒకడు పాపము చేయగా అతడు తిరిగి దేవుని యొద్దకు చేరుకొనడానికి దేవుడు ఒక ప్రణాళిక సిద్ధము చేసారు. "ఒకడొకసారి రక్షింపబడితే ఎప్పటికీ రక్షింపబడియే

యుండునని" బైబిలు బోధించుటలేదు సరిగదా ఒకడు పడిపోయినప్పుడు ఎల్లప్పుడు అదే స్థితిలోయుండునని బైబిలు బోధించుటలేదు. ఒకడు పాపము చేయుట అసాధ్యము లేదా క్షమింపబడుట అసాధ్యమని చెప్పుటలో పాపం చేయడానికి దేవుడు ప్రోత్సాహించుచున్నారని యర్థము కాదు. సరిగదా తనకుతానే యోచించుకొని నిర్ణయించుకొనే స్వేచ్ఛను దేవుడు మానవునికిచ్చారు. మానవుడు పాపము చేసినప్పుడు మారుమనస్సు పొంది తిరిగి దేవుని యొద్దకు చేరుకొనే తరుణం ఇయ్యబడియున్నది. ఈ విషయంలో తప్పిపోయిన కుమారుని గూర్చిన ఉపమానమును గుర్తుంచుకొనుము. దానిలో దేవుని ప్రేమ, కృప విపులముగా మనకు తెలియజేయబడియున్నది (లూకా 15వ అధ్యాయము).

ఎవడును మరల పాపములోనికి పోవాలని ప్రభువు కోరుకొనరు. సరిగదా పాపములో పడిన తరువాత అతడు మరల దేవుని యొద్దకు చేరుకొంటాడనే నిశ్చయత కూడ లేదు గనుక ఒకడు వెనుదిరిగిపోయి, పాపములోనేయుంటూ తన జీవితం గడుపుచుయుంటే అతడు దేవుని సన్నిధానమునుండి తొలగిపోయాడని అర్థము. అతడు నశించిన స్థితిలోయుంటాడు.

ఒకడు దేవుని యొద్దకు తిరిగి చేరుకోవాలంటే అతడు చేయవలసినవి కొన్ని యున్నవి. మొదటిగా అతడు యధార్థముగా మారుమనస్సు పొందవలెను, దీనికి ఉదాహరణగా లూకా 15లో తప్పిపోయిన కుమారుని ఉదంతమే గాక, అపో.కా. 8లో గారడీవాడైన సీమోను యొక్క ఉదంతము కూడా ఉదాహరణగా యున్నవి. గారడీవాడైన సీమోనుతో పేతురు, "నీవు ద్రవ్యమిచ్చి దేవుని వరమును సంపాదించుకొందునని తలంచుకొనినందున నీవెండి నీతో కూడా నశించునుగాక, నీ హృదయము దేవుని యెదుట సరియైనది కాదు గనుక ఈ కార్యమందు నీకు పాలు పంపులు లేవు. కాబట్టి యీ నీ చెడుతనము మానుకొని మారుమనస్సు పొంది ప్రభువును వేడుకొనుము. ఒకవేళ నీ హృదయాలోచనలు క్షమించబడవచ్చును. నీవు ఘోర దుష్టత్వములోను, దుర్నీతి బంధకములోను ఉన్నట్టు నాకు కనబడుచున్నదని చెప్పెను. అందుకు సీమోను మీరు చెప్పిన వాటిలో ఏదియు నా మీదికి రాకుండ మీరే నాకొరకు ప్రభువును వేడుకొనుడని చెప్పెను" (అపో.కా. 8:20-24). క్రైస్తవుడు పాపము చేయగా దాని విషయమై మారుమనస్సు పొంది, దేవుని వేడుకొనవలెను.

తరువాత అతడు తన పాపమును ఒప్పుకొనవలెను. పైనుదహరించినట్లు సీమోను తన పాపమును ఒప్పుకొన్నాడు, క్షమాపణ కోరాడు. "మీ పాపములు ఒకనితో నొకడు ఒప్పుకొనుడి; మీరు స్వస్థతపొందునట్లు ఒకనినొకడు ప్రార్థన చేయుడి" యని యాకోబు చెప్పాడు (యాకోబు 5:16).

చివరిగా దేవుని క్షమాపణ కొరకు ప్రార్థించాలి. సీమోను విషయంలో యిది మనకు వివరించబడినది. యాకోబు 5:16 కూడా యిదే చెప్పుచున్నది. ఇట్లు చేస్తేనే తప్పిదములోయున్న క్రైస్తవుడు తిరిగి దేవునితో చేర్చబడగలడు.

మొదటిగా అతడు పాపము చేసాడు. అతని పాపమును అతడును దేవుడును ఎరుగును. గనుక అతని పాపమును దేవుని యొద్ద ఒప్పుకొని క్షమాపణ వేడుకొనాలి. రెండవదిగా ఒకడు మరి యొకనికి విరోధముగా పాపము చేసిన యెడల, వారిద్దరి మధ్య దేవుని యెదుట వారు పరిష్కరించుకొనవలెను. చివరిగా ఒకడు సంఘమునకు విరోధముగా పాపము చేసిన యెడల అతడు సంఘము యెదుట ఒప్పుకొని క్షమాపణ వేడుకొనవలెను.

నీవు తప్పులోయున్న క్రైస్తవుడవయితే దేవుని యొద్దకు తిరిగి రమ్ము. నీకు తరుణముండగానే ఆయన యొద్దకు రమ్ము. యిది నీకును, స్థానిక సంఘమునకును మేలుకరముగా యుండును. నీ కొరకు ప్రార్థన చేయువారుందురు. మరి ముఖ్యముగా నీవు ఆయన యొద్దకు తిరిగి రమ్మని ప్రభువే నిన్ను ప్రోత్సాహించుచున్నారు.

# 33. పరిణామ సిద్ధాంతము

## (The Theory of Evolution)

ఈ లోకము యేలాగు సృజింపబడినది? మానవుడు ఎక్కడనుండి వచ్చాడు? జీవమునకాధారము యేమిటి? ఈ ప్రశ్నలను మనం తరుచు ఎదుర్కొనుచు యుం టాము. కొందరు తమకు జవాబులు తెలుసుననుకొంటారు. పరిణామ సిద్ధాంతాన్ని చూపిస్తారు.

పరిణామ సిద్ధాంతము యధార్థమని అనేక కాలేజీలు, స్కూళ్లు బోధిస్తాయి. ప్రతి జీవరాశి యొక్క ఉత్పత్తిని గూర్చి మన మ్యూజియంలలో చిత్రపటములు వగయిరాలు ఉంటాయి. సైన్సు పుస్తకములలో దీనిని గూర్చి ఊహాజనితంగా వ్రాయ బడ్డాయి.

పరిణామ సిద్ధాంతము నిజమా? మానవుడు తన క్రింది స్థాయి జీవమునుండి, కోతుల నుండి ఉద్భవించాడా? అట్లయితే ఈ కోతులు వాటికంటె ఉత్కృష్ట జీవులుగా ఎందుకు పరిణామము చెందుటలేదు? పరిణామ సిద్ధాంతము రైటు అయితే మానవుడు మరొక ఉన్నత జీవిగా ఎందుకు పరిణామము జెందుటలేదు? మనం ఆలోచించదగిన కొన్ని మంచి ప్రశ్నలివి.

సత్యం యేమంటే, ఈ సిద్ధాంతము ఒక మనుష్యుని అభిప్రాయము మాత్రమే, అది వాస్తవము కాదు. ఒక సిద్ధాంతాన్ని వాస్తవముగా బోధించుట మోసము. పరిణామ సిద్ధాంతము వాస్తవమని బోధింపబడుచున్నను అది ఎన్నడు నిరూపింపబడలేదు. దానిని బోధించువారు అదొక మానవుని అభిప్రాయము మాత్రమేయని విపులీకరించాలి.

పరిణామము వాస్తవమని నిరూపించబడిన యెడల అది ఒక సిద్ధాంతముగా ఎన్నడు యుండదు గాని వాస్తవమగును. గాని అది నిరూపింపబడేవరకు, (అది

ఎన్నడు నిరూపింపబడదు) దానిని గూర్చి మనం జాగ్రత్తగా యుండాలి. అంతేకాదు మన బిడ్డలకు యేమి బోధింపబడుచున్నదో దానినిగూర్చి జాగ్రత్తగయుండాలి.

నిజానికి దేవుని గూర్చిన విశ్వాసాన్ని నాశనం చేయడానికి పరిణామ సిద్ధాంతము ప్రవేశపెట్టబడినది. మరియు సృష్టి దేవుని వలన కలిగినదనే వాస్తవాన్ని కాదనడానికి ప్రవేశపెట్టబడినది. ఈలోకాన్ని గూర్చి మనం ఆలోచించినప్పుడు అత్యున్నతమైన దేవుడే దీనినంతటిని సృజించాడని మనం నమ్మక తప్పదు.

"ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను" (ఆది.కా. 1:1). "ఆకాశములు దేవుని మహిమను వివరించుచున్నవి. అంతరిక్షము ఆయన చేతి పనిని ప్రచురము చేయుచున్నది" (కీర్తనలు 19:1). ఈ లేఖనములు దేవుని గూర్చియు ఆయన చేసిన సృష్టిని గూర్చియు తెలియజేయుచున్నవి. ఈ విశ్వాన్ని గూర్చి జీవమును గూర్చి మనకున్న ప్రశ్నలకది జవాబిచ్చుచున్నది. విజ్ఞానమునకు విరుద్ధముగా యున్న పరిణామమును నమ్ముటకంటే, సమస్తమును దేవునిచే సృజింపబడెనని నమ్ముట న్యాయబద్ధమైనది. పరిణామ సిద్ధాంతము విజ్ఞానశాస్త్ర ప్రకారమైనది కాదు.

ఒకడు దేవునియందలి తన విశ్వాసమును ప్రకటించుటలో అతని అజ్ఞానాన్ని ప్రకటించుటలేదు సరిగదా తాను జ్ఞానినని తెలియజేయుచున్నాడు. సృష్టియున్నది గనుక సృష్టికర్తయున్నాడనుట న్యాయబద్ధమైనది. సృష్టిని గూర్చిన అనేక రుజువుల మీద మన విశ్వాసము ఆధారపడియున్నది సరిగదా పరిణామమును అంగీకరించు వారు అది ఒక సిద్ధాంతము మాత్రమేయని అంగీకరించక తప్పదు. దానినంగీకరించు టకు కూడ విశ్వాసము అవసరమే.

# 34. అద్భుతములెక్కడ?

## (Where are the Miracles?)

అద్భుతములను గూర్చి, స్వస్థత కూటములను గూర్చి అప్పుడప్పుడు మనం వింటూయుంటాము. పెంతెకోస్తు శాఖలవారు, వారికి సంబంధించినవారు అద్భుత స్వస్థతలను గూర్చి చెప్పుకొనుటకద్దు. గాని నిజానికి అద్భుతములు యేమీ జరుగుట లేదు. అద్భుతరీతిగా ఎవ్వరు స్వస్థత పొందుటలేదు. అట్టివి నిజంగా జరుగుచున్నట్లయితే ఆ పట్టణమంతా వాటిని గూర్చి చెప్పుకొందురు. వార్తా పత్రికలలోను, రేడియోలలో ప్రకటించుదురు. వీటి విషయమై నేడు కూడా అనేకులు మోసగించుచున్నారు. అనేకులు మోసగించబడుచున్నారు. అబద్ధ బోధల వలన ప్రజలను మోసగించుట ఎంత సులభమో దీనిని బట్టి మనం గ్రహించవచ్చును. చాలామంది వీరిచే మోసగించబడుటకు ఇష్టపడుదురు. అది వారి అజ్ఞానమువలననే జరుగును. అయితే వీటి విషయమై బైబిలు యేమి చెప్పుచున్నదో దయచేసి గమనించుము.

క్రీస్తు కాలములోను అపొస్తలుల కాములోను ఈ సంగతులు ఎంత భిన్నముగా యున్నవో గమనించుట ఆసక్తిదాయకము. వారు అద్భుతములు చేసారు గాని వాటిని గూర్చి ఎక్కడా ప్రకటించలేదు. వారి కొరకు జనులను పోగుచేయాలని ఎవరినీ ముందుగా పంపలేదు. అద్భుత స్వస్థత కూటములకు రండియని వారు ఎవరినీ ఆహ్వానించలేదు! ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం అవుసరం, వారి విశ్వాసము వలన దానిని వారు పొందవచ్చునని ఎన్నడు వారు ప్రకటించలేదు. సరిగదా వారు అవిశ్వాసులతో పనిచేసారు. వారు చేసిన కొద్దిపాటి అద్భుతములు వాక్యమును స్థిరపరచుటకును, అవిశ్వాసులను విశ్వాసులుగా చేయుటకును ప్రయోజనకరమాయెను. మరిముఖ్యముగా వారు ప్రకటించేది దేవుని వాక్యమని నిర్ధారించుటకు అద్భుతములు సూచక క్రియలు ప్రయోజనకరమాయెను.

అపొస్తలులు బయలుదేరి వాక్యమంతట ప్రకటించిరి. ప్రభువు వారికి సహకారుడై యుండి వెనువెంట జరుగుచు వచ్చిన సూచక క్రియల వలన వాక్యము స్థిరపరచు చుండెను, ఆమెన్" అని లేఖనములలో మనము చదువగలము (మార్కు 16:20). "కావున మనము వినిన సంగతులను విడిచిపెట్టి కొట్టుకొనిపోకుండునట్లు వాటి యందు మరి విశేష జాగ్రత్త కలిగియుండవలెను. ఎందుకనగా దేవదూతల ద్వారా పలుకబడిన వాక్యము స్థిరపరచబడినందున ప్రతి అతిక్రమమును అవిధేయతయును న్యాయమైన ప్రతిఫలము పొందియుండగా ఇంత గొప్ప రక్షణను మనము నిర్లక్ష్యము చేసిన యెడల ఏలాగు తప్పించుకొందుము? అట్టి రక్షణ ప్రభువు బోధించుటచేత ఆరంభమై దేవుడు తన చిత్తానుసారముగా సుచక క్రియలచేతను, మహత్కార్యముల చేతను, నానా విధములైన అద్భుతములచేతను వివిధములైన పరిశుద్ధాత్మ వరములను అనుగ్రహించుట చేతను వారితో కూడ సాక్ష్యమిచ్చుచుండగా వినినవారిచేత మనకు దృఢపరచబడెను" (హెబ్రీ 2:1-4).

అప్పటికింకను క్రొత్త నిబంధన ఈయబడలేదు. గనుక నానావిధములైన అద్భుత ములు, సూచకక్రియలు అపొస్తలులు బోధించేది దేవుని వాక్యమేయని స్థిరపరచు టకు ఈయబడెను. అయితే నేటి సంగతి యేమిటి? నేడు మనకు క్రొత్త నిబంధన యున్నది. అది స్థిరపరచబడినదా? నిశ్చయముగా నిర్ధారించబడి స్థిరపరచబడినది. గనుక అద్భుతములు యొక్క ప్రయోజనము నేడు లేదు. సరిగదా నేడు దేవుడు ఎవరికీ కనబడి చెప్పేది యేదీ లేదు. ఆయన చెప్పవలసినదంతా లిఖితపూర్వకముగా మనకు గ్రంథస్థము చేసి యిచ్చేసారు. ఆయన తన గ్రంథాన్ని యిచ్చారు, అది దేవుని వాక్యమని నిర్ధారించబడింది. గనుక నేడు ఆయన లిఖితపూర్వక గ్రంథము ద్వారానే మనతో మాటలాడుచున్నారు.

అయితే ఈ రోజుల్లో దేవుడు నేరుగా ఎవరితో మాటలాడినా, ఏదో వ్యక్తి ద్వారా అద్భుతములు జరిగించినా ఆయన పక్షపాతియగును. అది లేఖన విరుద్ధమగును. "అందుకు పేతురు నోరు తెరచి ఇట్లనెను. దేవుడు పక్షపాతి కాడని నిజముగా గ్రహించియున్నాను. ప్రతిజనములోను ఆయనకు భయపడి నీతిగా నడచుకొను వానిని ఆయన అంగీకరించును" (అపొ.కా. 10:34,35).

దేవుడు తన కుమారుని ద్వారా మనతో మాటలాడుచున్నారు. (హెబ్రీ 1:1,2; మత్తయి 17:5). క్రీస్తు చెప్పినది చేసినది మనకొరకు లిఖించబడియున్నది. ఆ వర్తమానము సత్కార్యములు చేయడానికి మనలను సంపూర్ణులుగా చేయును (2తిమోతి 3:16,17; 2 పేతురు 1:3; యాకోబు 1:25). మనము దానిని చదివి సత్యమును గ్రహించి, విశ్వసించాలి. (2 తిమోతి 2:15; యోహాను 17:17; 8:32, రోమా 10:17). దానిని ఎవ్విధముగానైనా మార్చకూడదు (ప్రకటన 22:18,19). గనుక అద్భుతములు, స్వస్థతలు చేయుచున్నామని నేడు చెప్పుకొనేవారు వేషధారులు, మోసగాండ్రు. ఏలయనగా నిర్ధారించడానికి దేవుని నుండి వారి యొద్ద ఎవ్విధమైన వర్తమానము లేదు.

అట్లే గ్రంథమునకు వేరుగా దేవుడు తమతో మాటలాడుచున్నారని చెప్పుకొనే వారు అబద్ధ బోధకులు. నేడు దేవుడు నేరుగా ఎవరితోను మాటలాడరు. గ్రంథము ద్వారానే తప్ప నేరుగా ఆయన చిత్తాన్ని ఎవరికీ క్రొత్తగా చెప్పేది యేదీ లేదు. యేసు ప్రభువును వెంబడించే వారందరు ఏకమైయుండే ప్రణాళిక ఆయన క్రొత్త నిబంధనలో బయలుపరచారు (యోహాను 17 అధ్యా. ఎఫెసీ 4:1-6).

వారి ఫలముల వలన వారిని తెలిసికొందురు అని లేఖనములు చెప్పుచున్నవి (మత్తయి 7:6). దేవుడు నాతో మాటలాడుచున్నారు అని చెప్పుకొనేవాడు మోసగాడు, అబద్ధికుడు. పెంతెకోస్తు శాఖవారు ఈ కోవకు చెందినవారు. వారు బైబిలులో కనబడు క్రీస్తు సంఘము కాదు, దాని వ్యతిరేకులు. దేవుడు తమతో ఇంకా మాటలాడుచున్నారని చెప్పుకొనేవారు బైబిలు ఇంకా పూర్తిగా వ్రాయబడలేదనుకొను చున్నారు. నేడు బైబిలు ద్వారా తప్ప దేవుడు ఎవరితోను నేరుగా మాట్లాడుటలేదు. ఆయన పక్షపాతికాదు.

ఆత్మావేశ లేఖనములు ఇట్లు చెప్పుచున్నవి. “సహోదరులారా, ప్రభువు దినము ఇప్పుడే వచ్చియున్నట్లుగా ఆత్మ వలననైనను మాటవలననైనను మా యొద్ద నుండి వచ్చినదని చెప్పిన పత్రిక వలననైనను ఎవడైన చెప్పిన యెడల మీరు త్వరపడి చంచల మనస్కులు కాకుండవలెననియు బెదరకుండ వలెననియు మనప్రభువైన యేసుక్రీస్తు రాకడను బట్టియు మనము ఆయన యొద్ద కూడుకొనుటను బట్టియు

మిమ్మును వేడుకొనుచున్నాము. మొదట భ్రష్టత్వము సంభవించి నాశనపాత్రుడగు పాపపురుషుడు బయలుపడితేనే గాని ఆదినము రాదు. ఏది దేవుడనబడునో ఏది పూజింపబడునో దానినంతటిని ఎదిరించుచు, దానినంతటికి పైగా వాడు తన్ను తానే హెచ్చించుకొనుచు తాను దేవుడనని తన్ను కనబరచుకొనుచు దేవుని ఆలయములో కూర్చుండును గనుక ఏవిధముగానైనను ఎవడును మిమ్మును మోస పరచనియ్యకుడి. మేమింకను మీ యొద్ద ఉన్నప్పుడు ఈ సంగతులను మీతో చెప్పినది మీకు జ్ఞాపకము లేదా? కాగా వాడు తన సొంతకాలమందు బయలుపరచబడవలెనని వానిని అడ్డగించునది ఏదో అది మీరెరుగుదురు. ధర్మవిరోధి సంబంధమైన ఆత్మ ఇప్పటికే క్రియ చేయుచున్నగాని యిది వరకు అడ్డగించుచున్న వాడు మధ్యనుండి తీసివేయబడు వరకే అడ్డగించును. అప్పుడా ధర్మవిరోధి బయలుపరచబడును. ప్రభువైన యేసు తన నోటి ఊపిరి చేత వానిని సంహరించి తన ఆగమన ప్రకాశము చేత నాశనము చేయును. నశించుచున్న వారు తాము రక్షింపబడుటకై సత్య విషయమైన సమస్త బలముతోను, నానావిధములైన సూచక క్రియలతోను మహత్కార్య ములతోను, దుర్నీతిని పుట్టించు సమస్త మోసముతోను నశించుచున్న వారిలో సాతాను కనుబరచు బలమును అనుసరించియుండును. ఇందుచేత సత్యమును నమ్మక దుర్నీతియందు అభిలాష గలవారందరును శిక్షావిధి పొందుటకై అబద్ధమును నమ్ము నట్లు మోసము చేయు శక్తిని దేవుడు వారికి పంపుచున్నాడు" (2 థెస్స. 2:1–12).

మరల పౌలు ఇట్లు చెప్పుచున్నాడు. "అయితే కడవరి దినములలో కొందరు అబద్ధికులు వేషధారణ వలన మోసపరచు ఆత్మలయందును దయ్యముల బోధ యందును లక్ష్యముంచి విశ్వాస భ్రష్టులగుదురని ఆత్మ తేటగా చెప్పుచున్నాడు" (1తిమోతి 4:1–2)

"దేవుని యెదుటను సజీవులకును మృతులకును తీర్పు తీర్చు క్రీస్తు యేసు ఎదుటను ఆయన ప్రత్యక్షత తోడు ఆయన రాజ్యముతోడు నేను ఆనబెట్టి చెప్పున దేమనగా వాక్యమును ప్రకటించుము, సమయమందును అసమయమందును ప్రయాస పడుము. సంపూర్ణమైన దీర్ఘశాంతముతో ఉపదేశించుచు ఖండించుచు గద్దించుము, బుద్ధి చెప్పుము. ఎందుకనగా జనులు హితబోధను సహింపక దురద చెవులు గలవారై

తమ స్వకీయ దురాశలకు అనుకూలమైన బోధలకును తమ కొరకు పోగుచేసికొని సత్యమునకు చెవియియ్యక కల్పనా కథలవైపు తిరుగుకాలము వచ్చును" (2 తిమోతి 4:1-4).

చివరిగా యేసుక్రీస్తు మాటలు వినుము "ప్రభువా, ప్రభువా అని నన్ను పిలుచు ప్రతివాడును పరలోక రాజ్యములో ప్రవేశింపడుగాని పరలోకమందున్న నా తండ్రి చిత్తప్రకారము చేయువాడే ప్రవేశించును. ఆ దినమందు అనేకులు నన్ను చూచి ప్రభువా ప్రభువా మేము నీ నామమున ప్రవచింపలేదా? నీ నామమున దయ్యములను వెళ్లగొట్టలేదా? నీ నామమున అనేకములైన అద్భుతములు చేయలేదా? అని చెప్పుదురు. అప్పుడు నేను - మిమ్మును ఎన్నడు ఎరుగను అక్రమము చేయువారలారా నా యొద్ద నుండి పొండని వారితో చెప్పుదును" (మత్తయి 7:21-23).

మోసగించబడి పెడపద్రోవకు మళ్ళించబడడం సులభమే. అద్భుతముల విషయములలోనే గాక మిగతా అనేక అబద్ధ బోధల విషయములలో యిది సత్యము నేడు అద్భుతములను చేయుచున్నామని చెప్పుకొనేవారు పరిశుద్ధాత్మలో బాప్తిస్మం పొందామని కూడా వారు చెప్పుకొంటారు. వారు మానవ కల్పిత సంఘములలో యుంటారు. మానవ కల్పిత నామములను ధరిస్తారు. ప్రభువు నేరుగా వారితో మాట్లాడునని చెప్పుకొంటారు. వారు చెప్పేది అంతా లేఖన విరుద్ధమే. అందువలననే వారు పచ్చి మోసగాండ్రు.

వాళ్ళను మనం ప్రశ్నిస్తే దేవుని శక్తియందు మనకు విశ్వాసం లేదని చెబుతారు. కాని అది అబద్ధం. మనము దేవుని యందు విశ్వాసముంచుచున్నాము. ఆయన శక్తియందు మనకు అపారమైన నమ్మకము కలదు. అయితే అద్భుతముల ద్వారా నేడు పనిచేయుటకు దేవుడు ఎంచుకోలేదు. గతంలో ఆయన అట్లు పనిచేసారు, నిజమే. ఆయన ఇప్పుడు కూడా అద్భుతములు చేయగలడు. ఆయన మొదటి మానవుని మంటిలోనుండి సృజించారు. కావాలంటే నేడు కూడా ఆయన అట్లు చేయగలరు. ఆయనే దేవుడనని నిరూపించడానికి నేడు అట్లు ఆయన చేయనవుసరం లేదు. ఇప్పుడు ఆయన ప్రకృతి చట్టము ద్వారా పనిచేయుచున్నారు. అద్భుత రీతిగా నేడు కూడా ఆయన రోగులను బాగుచేయగలరు, గ్రుడ్డివారికి చూపునియ్యగలరు,

కుంటివారిని, కుష్టురోగులను బాగుచేయగలరు గాని అట్లు చేయుటలో ప్రయోజనము శూన్యము. ఆయన వాక్యము స్థిరపరచబడి గ్రంథస్థము చేయబడి మనకీయబడి యున్నది. ఈ అద్భుత వరములు వాడుకలోయున్నను అవి పసిపిల్లల చేష్టలుగా వర్ణించబడెను. అవన్నియు నిలిచిపోవునని చెప్పబడెను (1 కొరింథీ 13:8-12). వాటి స్థానమున నిత్యము నిలిచే వాటిని గూర్చి చెప్పబడెను. నేటికిని విశ్వాసము, నిరీక్షణ, ప్రేమయున్నది.

కొందరు నమ్ముచున్న దానికి విరుద్ధముగా నేడు అద్భుతములు యేమీ జరుగుట లేదు, జరుగవు. జరిగితే ఎక్కడ? ఎవరివలన? ఎందుకు? వాటి ప్రయోజనం ఏమిటి?

# 35. దయ్యములను వెళ్లగొట్టుట

## (Casting out Devils)

అమెరికా దేశములో ఈ మధ్య సాతాను యొక్క ఆరాధన, దయ్యములను వెళ్ళగొట్టేపని ఎక్కువైనది. యేసుక్రీస్తు కాలములో ప్రజలకు దయ్యములు పట్టి పీడించేవని మనకు తెలుసు. యేసుక్రీస్తు ఆయన అపొస్తలులు దయ్యములను వెళ్లగొట్టేశక్తి కలిగియుండిరి. అయితే ప్రస్తుత పరిస్థితి యేమిటి? నేడు ఎవరినైనా దయ్యములు పట్టి పీడించుచున్నవా? అయితే వాటిని వెళ్లగొట్టవచ్చా? ఎవరు వెళ్లగొట్టవచ్చును?

బైబిలు అపవాదిని గూర్చి బయల్జెబూలును గూర్చి చెప్పుచున్నది. అది సాతాను దని, సర్పమని, దుష్టుడని, దురాత్మయని మొదలగు విధములుగా చెప్పబడినది. అది ఒక దురాత్మ లేక దురాత్మల సమూహము. మార్కు 5:1-13లో దయ్యములు పట్టిన మనుష్యుడు సమాధులలో జీవించుట మనం చూస్తాము. నీ పేరేమని యేసు అడుగగా 'సేన' యని ఆ దయ్యములు జవాబిచ్చాయి. వారొక దురాత్మల సైన్యము. క్రియలు లేని విశ్వాసము మృతమని యాకోబు చెప్పుచు దయ్యములును నమ్మి వణకుచున్నవి యని చెప్పాడు (యాకోబు 2:19). సాతానును మనం దురాత్మయని, అపవాదియని దయ్యమని సాధారణంగా చెబుతుయుంటాము.

యేసుక్రీస్తు యొక్కయు అపోస్తలుల యొక్కయు కాలములో దేవుడు దయ్యములకు కొంత స్వేచ్ఛ నిచ్చినట్లగుపడుచున్నది. అంటే అవి మానవులలో చొచ్చి వారిని అదుపులో తీసుకొనేశక్తి యిచ్చినట్లగుపడుచున్నది. అట్టి సందర్భాలలో దయ్యములు పట్టి పీడింప బడుచున్నవారు నిస్సహాయులు. దయ్యములు వారిలోయుండు వారిని నడిపించేది, బాధించేది. అయితే దీని యొక్క ప్రయోజనమేమిటి? బహుశా యేసు క్రీస్తును ఆయన అపోస్తలులును వచ్చి వాటిని వెళ్లగొట్టునట్లు దేవుడు దీనిని బహుశా

జరుగనిచ్చారు. తద్వారా సాతాను కంటే దేవుడు శక్తిమంతుడని ప్రజలకు నిర్ధారణ అయ్యేది. మరియు క్రీస్తు ద్వారాను, అపొస్తలుల ద్వారాను దేవుడు పనిచేయుచున్నట్లు నిరూపింపబడినది. గనుక సాతానుకున్న ఈ ప్రత్యేక శక్తి క్రీస్తు యొక్కయు, అపొస్తలుల యొక్కయు కాలమునకే పరిమితము చేయబడినది.

ఆ రోజులలో సాతానుడు ప్రజలను లొంగదీసికొనే ప్రత్యేక శక్తి కలిగినవాడుగా యుండెను. మార్కు 5:1-13లో దీని ఉదాహరణ యొకటి మనకు కనబడతుంది. మరియొకటి మత్తయి 9:32లో కనబడతుంది. దయ్యము పట్టిన మూగవాని సందర్భ ములో దీనిని మనం చూడవచ్చును. అంతేకాకుండా యేసును ఆయన శిష్యులును గ్రామములగుండా వెళ్ళుచు సువార్త బోధించుచు యుండగా పండ్రెండుమంది శిష్యు లును, అపవిత్రాత్మలును పోగొట్టబడిన కొందరు స్త్రీలును అనగా ఏడు దయ్యములు వదలిపోయిన మగ్దలేనే అనబడిన మరియయు హేరోదు యొక్క గృహ నిర్వాహకుడగు కూజా భార్యయగు యోహన్నయు, సూసన్నయు ఆయనతో కూడ ఉండిరి. వీరును ఇతరులు అనేకులును తమకు కలిగిన ఆస్తితో వారికి ఉపచారము చేయుచు వచ్చిరి" (లూకా 8:2-3).

ఫిలిప్పు సువార్త చాటుచు సమరయకు వెళ్లినప్పుడు, "జనసమూహములు విని ఫిలిప్పు చేసిన సూచక క్రియలను చూచినందున అతడు చెప్పిన మాటలయందు ఏకమనస్సుతో లక్ష్యముంచగా అనేకులను పట్టిన అపవిత్రాత్మలు పెద్ద కేకలు వేసి వారిని వదలిపోయెను. పక్షవాయువుగల వారును కుంటివారును అనేకులు స్వస్థత పొందిరి. అందుకు ఆ పట్టణములో మిగుల సంతోషము కలిగెను" (అపొ.కా. 8:6-8). యేసుక్రీస్తు ను ఆయన అపొస్తలులును మాత్రమే గాక, అపొస్తలులు చేతులుంచబడిన వారుకూడా దయ్యములు వెళ్ళగొట్టే శక్తి గలవారని నీవు గమనించ గలవు. ఆ కాలములో దయ్యములు పట్టిన వారి సందర్భములనేకముండెను, ప్రభువును ఆయన శిష్యులును వాటిని వెళ్ళగొట్టిరి.

దయ్యములు పట్టిన వారు దుష్టదూతలతో నడిపింపబడుదురని కొందరు చెబు తారు. గాని అది బైబిలులో చెప్పబడిన దానికి విరుద్ధము. "మరియు తమ ప్రధానత్వ మును నిలుపుకొనక తమ నివాసస్థలమును విడిచిన దేవదూతలను, మహాదినమున

జరుగు తీర్పు వరకు కటిక చీకటిలో నిత్య పాశములతో ఆయన బంధించి భద్రము చేసెను" (యూదా 1:6) మరియు "దేవదూతలు పాపము చేసినప్పుడు దేవుడు వారిని విడిచిపెట్టక పాతాళలోకమందలి కటిక చీకటి గల బిలములోనికి త్రోసి తీర్పుకు కావలిలో యుంచుటకు వాటిని అప్పగించెను" (2 పేతురు 2:4).

ఈ దయ్యములు మృతులైన దుష్టుల యొక్క ఆత్మలని కొందరు తలంచుదురు. అయితే మృతుడైన ధనవంతుడు పరదైసు నుండి లాజరు భూమిపైయున్న తన సహోదరులకు సువార్త బోధించుమని అడిగిన సందర్భము జ్ఞాపకముంచుకొనుము. అయితే వారి యొద్ద మోషేయు ప్రవక్తలును యున్నారు (పాత నిబంధన). వారి మాటలను వినవలెనని అబ్రాహాము యాతనలో యున్న ధనవంతునికి తెలియజేసాడు. వారు వారి మాటలను వినని యెడల మృతులలో నుండి ఒకడు వెళ్ళినను వారతని మాటలు లక్ష్యపెట్టరని చెప్పబడినది. అంతేగాక ఇక్కడ నుండి మీ యొద్దకు దాట గోరువారు దాటిపోజాలకుండునట్లు మాకును మీకును మధ్య మహా అగాధముంచబడి యున్నదని చెప్పెను" (లూకా 16:26).

దయ్యములు పట్టినవారందరు, అద్భుతరీతిగా వాటిని పారద్రోలే వారి దరికి రాలేదని మనకు తెలుసు. దయ్యములు పారద్రోలిన వారి ఉదంతము అనేకములున్నను మత్తయి 12:22-30లో యున్న దానిని పరిశీలించుదము. "అప్పుడు దయ్యము పట్టిన గ్రుడ్డివాడును మూగవాడునైన యొకడు ఆయన వద్దకు తేబడెను. ఆయన వానిని స్వస్థపరచినందున ఆ మూగవాడు మాటలాడు శక్తియు, చూపును గలవాడా యెను. అందుకు ప్రజలు విస్మయమొంది ఈయన దావీదు కుమారుడు కాడా అని చెప్పుకొనుచుండిరి. పరిసయ్యులు ఆ మాట విని వీడు దయ్యముల అధిపతియైన బయెల్జెబూలు వలననే దయ్యములను వెళ్లగొట్టుచున్నాడు గాని మరియొకని వలన కాదనిరి.

"ఆయన వారి తలంపులనెరిగి వారితో ఇట్లనెను - తనకు తానే విరోధముగా వేరుపడిన ప్రతి రాజ్యము పాడైపోవును. తనకు తానే విరోధముగా వేరుపడిన యే పట్టణమైనను ఏ యిల్లయినను నిలువదు. సాతాను సాతానును వెళ్లగొట్టిన యెడల తనకు తానే విరోధముగా వేరుపడును. అయితే వాని రాజ్యమేలాగు నిలుచును?

నేను బయల్జెబూలు వలన దయ్యములను వెళ్లగొట్టిన యెడల మీ కుమారులు ఎవని వలన వాటిని వెళ్లగొట్టుచున్నారు? కాబట్టి వారే మీకు తీర్పరులైయుందురు. దేవుని ఆత్మ వలన నేను దయ్యములను వెళ్లగొట్టుచున్న యెడల నిశ్చయముగా దేవుని రాజ్యము మీ యొద్దకు వచ్చియున్నది. ఒకడు మొదట బలవంతుని యింటిలో జొచ్చి అతని బంధింపని యెడల యేలాగు అతని సామగ్రి దోచుకొనగలడు? అట్లు బంధింపని యెడల యేలాగు అతని సామగ్రి దోచుకొనగలడు? అట్లు బంధించిన యెడల వాని యిల్లు దోచుకొనును, నా పక్షమున నుండని వాడు నాకు విరోధి. నాతో కలసి సమకూర్చనివాడు చెదరగొట్టువాడు".

సాతాను శక్తి వలన ప్రభువు దయ్యములను వెళ్లగొట్టుచున్నారని ప్రభువుని నిందించారు. ఇంకో మాటలో సాతానుపని యేసు చేయుచున్నారని నిందలేసారు. వారి తెలివితక్కువను ప్రభువు "సాతాను సాతానును వెళ్లగొట్టునా" యని ప్రశ్నించి చూపించారు. ఏ రాజ్యమైనను, అది సాతాను రాజ్యమైనను విభజింపబడిన యెడల అది నిలువదని ప్రభువు చూపించారు.

యేసుప్రభువు దయ్యములను వెళ్లగొట్టుటయే గాక ఆయన శిష్యులు కూడా అట్లు చేయాలని ఆజ్ఞాపించారు. పరిమితి గల ఆజ్ఞనిస్తు ఆయన, "రోగులను స్వస్థపరచుడి, చనిపోయిన వారిని లేపుడి, కుష్టరోగులను శుద్ధులనుగా చేయుడి. దయ్యములను వెళ్లగొట్టుడి, ఉచితముగా పొందితిరి ఉచితముగా ఇయ్యుడి" యని ఆయన తన శిష్యులకాజ్ఞాపించారు. (మత్తయి 10:8). ఆయన ఆరోహణము కాకముందు గొప్ప ఆజ్ఞనిస్తూ, "నమ్మిన వారి వలన ఈ సూచక క్రియలు కనబడును, ఏమనగా నానామమున దయ్యములను వెళ్లగొట్టుదురు, క్రొత్త భాషలు మాటలాడు దురు, పాములను ఎత్తిపట్టుకొందురు, మరణకరమైనదేది త్రాగినను వారికి హాని చేయదు, రోగుల మీద చేతులుంచినప్పుడు వారు స్వస్థత నొందుదురని వారితో చెప్పెను" (మార్కు 16:17,18)

ఈ దయ్యములను వెళ్లగొట్టే శక్తి అందరికీ ఇయ్యబడలేదు. అపొస్తలులుకు వారు తమ చేతులంచిన వారికి మాత్రమే ఈ శక్తియుండెను. అపొ.కా. 19:13-17లో

యున్న సంఘటనను చదువండి. దయ్యములు వెళ్లగొట్టుదుమని చెప్పుకొనే నేటి డినామినేషన్ బోధకులు అబద్ధికులు, మోసగాండ్రు.

ఇప్పుడొక ప్రశ: నేడు ప్రజలను దయ్యములు పీడించుచున్నవా? లేఖనములలో మనము చదివిన దానిని బట్టి లేదు అని జవాబియ్యవలసి వచ్చును. దయ్యము పట్టినట్లు కొందరు సులభముగా మోసగించబడుదురు. తమ చిత్తానికి విరుద్ధముగా అపవాది ఎవరినీ నేడు పీడించదు. అయినను అపవాది ప్రజల హృదయములలో చొచ్చి తన క్రియలు జరిగించును. ఒకని దుష్ప్రవర్తనకు, పాపమునకు నడిపించును.

నీవు వానికి తావిస్తేనే గాని సాతానుడు నీలో ప్రవేశించడు, నీ జీవితాన్ని వశము చేసికొనలేడు, గతంలో వలె ఇప్పుడు కూడా దయ్యములు మనుష్యులను పీడించు ననుట భయంకరమే గాని అది అట్లు జరుగుటలేదు. దేవుని వాక్యమున్నచోట సాతానుకు తావులేదు. నేడు దయ్యములు ఎవరినీ పీడించుటలేదు. మనము క్రీస్తులో యుంటే సాతానుడు మన దరికిరానే రాడు!

# 36. గొప్ప తీర్పు దినము

## (The Great Judgement Day)

గొప్ప తీర్పుదినము ఒకటి యున్నదని బైబిలు బోధించుచున్నది. అనేక కారణముల వలన అది ఒక గొప్పదినము.

1. ఆదినము ఎప్పుడు వచ్చునో ఏ మానవుడు ఎరుగడు. అది దేవుడు నిశ్చయించిన దినము. మనుష్యులొక్కసారే మృతిపొందవలెనని నియమింపబడెను; ఆ తరువాత తీర్పు జరుగును" అని లేఖనములు చెప్పుచున్నవి (హెబ్రీ 9:27).

2. ఈ లోకములో జీవించిన వారందరు అక్కడయుందురు. దేవునికి అసాధ్యమైనది యేదీలేదు. "మనమందరమును క్రీస్తు న్యాయ పీఠము ఎదుట ప్రత్యక్షము కావలయును" అని పౌలు వ్రాసాడు. (2 కొరింథీ 5:10). "మనలో ప్రతివాడును దేవునికి లెక్క యొప్పగింపవలెను" (రోమా 14:12).

3. దేవుడు అందరినీ ఆయన వాక్యమును బట్టి క్రీస్తు ద్వారా తీర్పు తీర్చును: హెబ్రీ లేఖకుడిట్లు వ్రాసాడు. "పరలోకమందున్న జ్యేష్టుల సంఘమునకును, వారి మహోత్సవమునకును అందరి న్యాయాధిపతియైన దేవుని యొద్దకును... మీరు వచ్చియున్నారు (హెబ్రీ 12:23). ఏథెన్సు ప్రజలకు పౌలు ఇట్లు వివరించాడు – "ఆ అజ్ఞాన కాలములను దేవుడు చూచి చూడనట్టుగా ఉండెను; ఇప్పుడైతే అంతటను అందరును మారుమనస్సు పొందవలెనని మనుష్యులకు ఆజ్ఞాపించుచున్నాడు. ఎందుకనగా తాను నియమించిన మనుష్యుని చేత నీతిననుసరించి భూలోకమునకు తీర్పు తీర్చబోయెడి యొక దినమును నిర్ణయించియున్నాడు. మృతులలోనుండి ఆయనను లేపుట ద్వారా దీనినమ్ముటకు అందరికిని ఆధారము కలుగజేసియున్నాడు" (అపొ.కా. 17:30–31). యేసు ఇట్లు చెప్పారు "నన్ను నిరాకరించి నా మాటలను

అంగీకరింపని వానికి తీర్పు తీర్చువాడొకడు కలడు; నేను చెప్పిన మాటయే అంత్య దినమందు వానికి తీర్పు తీర్చును" (యోహాను 12:48).

4. మనము జీవించిన విధానమును బట్టి, తలంపులు క్రియలను బట్టి మనకు తీర్పు తీర్చబడును. క్రీస్తు ఇట్లు చెప్పారు – "సజ్జనుడు తన మంచి ధననిధిలోనుండి సద్విషయములను తెచ్చును. దుర్జనుడు తన చెడ్డ ధననిధిలోనుండి దుర్విషయములను తెచ్చును. నేను మీతో చెప్పునదేమనగా మనుష్యులు పలుకు వ్యర్థమైన ప్రతి మాటను బట్టియు విమర్శదినమున లెక్క చెప్పవలసియుండును. నీ మాటను బట్టి నీతిమంతుడని తీర్పునొందుదువు, నీ మాటను బట్టియే అపరాధివని తీర్పునొందుదువు" (మత్తయి 12:35–37; ప్రకటన 12:12 చూడుము).

5. ప్రభువు పక్షపాతికాడు – దేవుని గూర్చి ఇట్లు చెప్పబడియున్నది. "దేవునికి పక్షపాతములేదు" (రోమా 2:11) "అన్యాయము చేసిన వానికి తాను చేసిన అన్యాయము కొలది మరల లభించును. పక్షపాతముండదు" (కొలస్స 3:25). కొర్నేలి యింటివారు మార్పుజెందినప్పుడు పేతురు ఇట్లు పలికాడు – "దేవుడు పక్షపాతి కాడని నిజముగా గ్రహించియున్నాను. ప్రతిజనములోను ఆయనకు భయపడి నీతిగా నడుచుకొను వానిని ఆయన అంగీకరించును" (అపొ.కా. 10:34,35).

6. తీర్పు అంతిమము, మార్పువుండదు. ఒకడు చనిపోయిన తరువాత దేవుని యెదుట అతని పరిస్థితిలో మార్పు యేమీరాదు. ప్రార్థనల ద్వారా అతని బంధువులు అతని స్థితిని మార్చలేరు. ఎవరికైనా డబ్బులిచ్చి వారికొరకు ప్రార్థనలు చేయించలేరు. వానికి రెండవ తరుణం అంటూ యేమీవుండదు. చనిపోయిన వాని స్థితిని ధనరూపేణా మార్చేపద్ధతి యేమీలేదు. అందువలననే జీవించియుండగానే అందరు దేవుని తెలిసికోవాలి. ఆయన వాక్యమునకు లోబడాలి. మరణము వరకు నమ్మకముగా జీవించాలి (మార్కు 16:16; రోమా 2:10).

7. దుష్టులను దేవుడు నిత్య శిక్షకు గురిచేయును గాని నీతిమంతులకు నిత్య జీవము నొసగును (మత్తయి 25:46). ఒకటి ఎంత సుదీర్ఘమో రెండవది అంతే సుదీర్ఘము. ఇంకొక మాటలో నశించిన వారు పాపులు, భక్తిహీనులు, అవిశ్వాసులు

మొదలగు వారందరు నరకములో పడవేయబడుదురు. అది గొప్ప బాధతోకూడినది, నిత్యము వుండునది. అది న్యాయమా? ప్రేమగల దేవుడు అట్లు చేయునా? దేవుని నిందించవద్దు. ఆయన మానవులందరినీ ప్రేమించి అందరకూ రక్షణ నిచ్చుటకు ఆయనను సిలువపై బలియిచ్చెను. మనమాయన ప్రేమను కృపను నిరాకరిస్తే దాని ఫలితము ననుభవింపవలసి వచ్చును సరిగదా ఆయనకు విధేయులై నమ్మకముగా యున్న వారందరు ప్రభువుతో నిత్యము జీవించుటకు పరలోకములో యుందురు.

తీర్పును గూర్చి మనందరము ఎరిగియుండి దానికొరకు సిద్ధపడి యుందుము గాక! నీతిమంతులనుగా ఆయన తీర్పు తీర్చిన వారు నిత్యానందము ననుభవించెదరు గాక!

# 37. బైబిలు నరకమును గూర్చి చెప్పుచున్నది

## (The Bible Speaks about Hell)

నరకమనగా యేమిటి? ఈ ప్రశ్న దీని జవాబు ఆసక్తికరముగానేయుండును. నరకమనగా యేమిటో, దానిలోనికి వెళ్లకుండా మనం ప్రయత్నం చేయకుంటే, అపవాదితోను వాని దూతలతోను మనము కూడా నిత్య నరకములో యుండే ప్రమాద మున్నది.

నరకమనగా ఒక కల్పిత ప్రాంతమని అనేకులు తలంచుదురు. కొందరు దానిని గూర్చి భయపడుదురు గాని దానినిగూర్చి వినడానికి ఇష్టపడరు. నరకమును గూర్చి దాని నిత్యాగ్నిని గూర్చి బోధిస్తే క్రైస్తవులమని చెప్పుకొనేవారు కూడా అభ్యంతరపడు దురు. అంత ఘోరమైన ప్రదేశమును దేవుడు ఏర్పరచితే దేవుడు అన్యాయస్థుడని కొందరు తలంచుదురు.

దుర్మార్గులు లేకుండా సర్వనాశనము చేయబడే ప్రదేశము నరకమని కొందరు దానిని నిర్వచింపబూనుకొన్నారు. అంటే ఒకడు నరకమునకు వెళ్లగానే వాని ఆత్మ ఇకలేకుండా నాశనముగావించబడునని వారి యభిప్రాయము. గాని అది యధార్థము కాదు.

అపవాదికిని వాని దూతలకును సిద్ధపరచబడిన ప్రదేశము నరకము. మరియు దుర్మార్గులైన, దుష్టులైన మానవులకు కూడ నిత్య శిక్ష ననుభవించుటకు సిద్ధపరచబడిన ప్రదేశమని అది అగ్నిగుండమని, భరింపలేని నిత్య నాశన ప్రదేశమని కూడ వర్ణించ బడినది.

## నరకము యధార్థమైన ప్రదేశము

నరకము ఒక యధార్థ ప్రదేశమని బైబిలు చెప్పుచున్నది. "ఆత్మను చంపనేరక దేహమునే చంపువారికి భయపడకుడిగాని ఆత్మను దేహమును కూడ నరకములో నశింపజేయగల వానికి మిక్కిలి భయపడుడి" యని యేసు చెప్పారు (మత్తయి 10:28). ఆయనను నిరాకరించిన ఒక పట్టణమును గూర్చి చెబుతూ ఆయన "ఓ కపెర్నహోమా, ఆకాశము మట్టుకు హెచ్చింపబడెదవా? నీవు పాతాళము వరకు దిగిపోయెదవు" అని చెప్పారు (లూకా 10:15). భక్తిపరులైయుండి అసత్యములో యున్నవారిని గూర్చి చెబుతూ, "అయ్యో అంధులైన మార్గదర్శకులారా, ఒకని మీ మతములో కలుపు కొనుటకు మీరు సముద్రమును భూమిని చుట్టివచ్చెదరు. అతడు కలిసినప్పుడు అతని మీకంటె రెండంతలు నరకపాత్రునిగా చేయుదురు" అని ఆయన చెప్పారు (మత్తయి 23:15). ఈ మతనాయకులు వేషధారులై అసత్యమును బోధించారు, ప్రజలు వారి బోధనంగీకరించారు. వారిని మరల సత్యములోనికి నడుపుట చాలా కష్టము. అందువలన వారు నరక పాత్రులవుదురు.

ఇంకా ఆయన వారిని "సర్పములారా, సర్పసంతానమా నరక శిక్షను మీరేలాగు తప్పించుకొందురు?" అని హెచ్చరించారు (మత్తయి 23:33). ఇక్కడ నరకము శిక్ష ననుభవించే ప్రదేశమని చెప్పబడినది. గనుక నరకమనునది నిజము. అది దుష్టులు, పాపులు శిక్షననుభవించే ప్రదేశము, అది యధార్థము. నిత్యమూవుండే శిక్షాస్థలము. నిజానికి పరలోకానికంటే నరకమును గూర్చి యేసు ఎక్కువ బోధించారు.

దుష్టులకు సంభవించే ప్రతిఫలమును గూర్చి యేసు చెప్పారు – "అప్పుడాయన శపింపబడినవారలారా, నన్ను విడిచి అపవాదికిని వాని దూతలకును సిద్ధపరచిన నిత్యాగ్నిలోనికి పోవుడి"యని చెప్పుదురు (మత్తయి 25:41). పరలోకము ఎట్లు నిత్యముండునో నరకము కూడా నిత్యము వుండునని ఈ లేఖనము చెప్పుచున్నది. నరకములో ఆత్మ తక్షణమే నిత్య నాశనమొందునను సిద్ధాంతమునకు బైబిలులో తావులేదు.

## నరకమెట్లుండును?

దుర్మార్గులు నిత్యము శిక్ష ననుభవించే ప్రదేశము నరకము. దేవుని నెరుగని వారికిని, క్రీస్తు సువార్తకు లోబడని వారికిని ప్రతిదండన చేయుటకు యేసుక్రీస్తు మరల రాబోవుచున్నారని పౌలు చెప్పుచున్నాడు (2 థెస్స. 1:7-9). నరకము రెండవ మరణమని చెప్పబడినది, అనగా అది దేవుని నుండి నిత్యము వేరైయుండు ప్రదేశము. అది "అగ్నిగంధకములతో మండుగుండమని" చెప్పబడినది (ప్రకటన 21:8). "అక్కడ ఏడ్పును పండ్లు కొరుకుటయు ఉండును" (మత్తయి 25:30).

## నరకములోనికి పంపబడేదెవరు?

నరకములోనికి పంపబడేవారిని గూర్చి చెబుతు, "పిరికివారును, అవిశ్వాసులును, అసహ్యులును, నరహంతకులును, వ్యభిచారులును, మాంత్రికులును, విగ్రహారాధకులును, అబద్ధికులందరును అగ్ని గంధకములతో మండు గుండములో పాలు పొందుదురు. ఇది రెండవ మరణము" అని యోహాను వ్రాసాడు. (ప్రకటన 21:18). "కుక్కలును, మాంత్రికులును, వ్యభిచారులును, నరహంతకులును, విగ్రహారాధకులును, అబద్దమును ప్రేమించి జరిగించువారందరును" నరకములో యుందురు (ప్రకటన 22:15).

శరీరకార్యములను జరిగించుచు, పాపములో జీవించుచు యున్న భక్తిహీనులు, పాపులు, అవిశ్వాసులు, స్వనీతిపరులు, నరకములో యుందురు. వేషధారులు, అసత్యమును బోధించు అబద్ధ బోధకులు మొదలగు వారందరు అందులోయుందురు. వారు ప్రభువుకు లోబడనివారు నశించినవారు గనుక నరకములో యుందురు.

## నీవు నరకమునకు వెళ్లగోరుదువా?

నీవు నమ్మకమైన క్రైస్తవుడవు కాకపోతే నిత్యనరకము ననుభవింపకూడదని నిర్ణయించుకొంటే నీవు నీ పాపముల విషయమై మారుమనస్సు నొందుము. దేవునికి లోబడుము, నీవు నశించిన స్థితిలో యుండి చనిపోనక్కరలేదు. దేవునియందు

విశ్వాసముంచుము, పాపముల విషయమై మారుమనస్సు పొందుము, క్రీస్తే దేవుని కుమారుడని ఒప్పుకొనుము, పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందుము (మార్కు 16:16; అపొ.కా. 2:38). నీవట్లు చేస్తే ప్రభువు నిన్ను రక్షించి తన సంఘముతో చేర్చును. దేవుని కుటుంబములో యుంటూ నమ్మకమైన జీవితము జీవించుము. దేవుడు నిన్ను దీవించి రక్షించును (ఎఫెసీ 1:3; 1 యోహాను 1:7; ప్రకటన 22:14).

## ముగింపు

ఈ మాటలను చదువువారందరు ప్రభువుకు లోబడుదురని నా ప్రార్థనయై యున్నది. దేవుని వాక్యము ఇట్లు చెప్పుచున్నది. “కావున మనము వినిన సంగతులను విడిచిపెట్టి కొట్టుకొని పోకుండునట్లు వాటియందు విశేష జాగ్రత్త కలిగియుండవలెను. ఎందుకనగా దేవదూతల ద్వారా పలుకబడిన వాక్యము స్థిరపరచబడినందున ప్రతి అతిక్రమమును, అవిధేయతయు న్యాయమైన ప్రతిఫలము పొందియుండగా ఇంత గొప్ప రక్షణను మనము నిర్లక్ష్యము చేసిన యెడల ఏలాగు తప్పించుకొందుము? (హెబ్రీ 2:1-3).

# 38. పరలోకమును గూర్చి దేవుడు చెప్పుచున్నారు
## (God Speaks about Heaven)

అందరు మరణింతురని బైబిలు బోధించుచున్నది; లేదా క్రీస్తు మరల వచ్చుసరికి బ్రతికియున్నవారు మర్త్యమైన శరీరమును విడల్చుకొందురు (1 థెస్స. 4:16,17). “మనుష్యులందరు ఒక్క సారే మరణించవలెనని నిర్ణయింపబడెను. అటు తరువాత తీర్పు సంభవించును” (హెబ్రీ 9:27). “ఎందుకనగా తాను జరిగించిన క్రియల చొప్పున అవి మంచివైనను సరే, చెడ్డవైనను సరే దేహముతో జరిగించిన వాటి ఫలమును పొందునట్లు మనమందరమును క్రీస్తు న్యాయపీఠము ఎదుట ప్రత్యక్షము కావలయును” (2 కొరింథీ 5:10).

అయితే ఒకడు మరణించినప్పటి నుండి తీర్పు జరుగు దినము వరకు యేమి జరుగును? అని మనం ప్రశ్నించవచ్చును. ఆ మధ్యస్థ కాలములో ఒకడు ఎక్కడ వుండును? అతడింకా బ్రతికేయుంటాడా? స్పృహ కలిగియుంటాడా? లేదా స్పృహ లేనివాడై సమాధిలోనే మృతుడైయుంటాడా?

లూకా 16:19-31లో ధనవంతుడు, లాజరును గూర్చిన ఉదంతమును యేసు క్రీస్తు మనకు వర్ణించారు. వీరిద్దరు చనిపోయారు. బీదవాడైన లాజరు యొక్క ఆత్మను దేవదూతలు అబ్రహాము రొమ్మునకు కొనిపోయిరి. అది పరదైసు అని వర్ణించబడెను. గాని ధనవంతుని ఆత్మ యాతనపడు ప్రదేశమునకు కొనిపోబడెను. అగ్ని జ్వాలలలో అతడు యాతన పడుచుండెను. అతడు తండ్రియైన అబ్రాహామును చూచి లాజరు తన వ్రేలికొనతో నీట ముంచి అతని దాహము తీర్చుటకు పంపుమని వేడుకొనెను. అయితే ఆ ధనవంతుడు బ్రతికియుండగా సుఖముననుభవించెనని లాజరు బహు కష్టముననుభవించెనని చెప్పెను. గాని ఇప్పుడు లాజరు సుఖముననుభవిస్తూ నెమ్మది పొందుచున్నాడని చెప్పెను. సరిగదా అక్కడివారు ఇక్కడికి, ఇక్కడివారు అక్కడికి

పోజాలకుండునట్లు గొప్ప అగాధముంచబడియుండెనని అబ్రాహాము అతనికి జ్ఞాపకము చేసెను.

అందుకా ధనవంతుడు భూమిమీద తన తండ్రియింట నున్న తన అయిదుగురు సహోదరులు ఆ యాతన పడు ప్రదేశమునకు రాకుండునట్లు వారి యొద్దకు లాజరును పంపుమని అబ్రాహామును బ్రతిమలాడుకొనెను. అయితే వారి యొద్ద మోషేయు ప్రవక్తలును వున్నారు. వారు వారి మాట వినవలెననియు, వారి మాట వినని యెడల మృతులలోనుండి ఒకడు తిరిగి వెళ్ళినను వాని మాటలను వారు వినరనియు అతనికి చెప్పబడెను. ఇంకోమాటలో చనిపోయిన తరువాత మృతులు తమ స్థితిని యేమీ మార్చుకోలేరు. సరిగదా భూమిమీద బ్రతికియున్న వారికగుపడు నిమిత్తము తిరిగి భూమిమీదకు రాలేరు.

## పునరుత్థానమును తీర్పును ఎప్పుడు సంభవించును?

చనిపోయిన వెంటనే ధనవంతుడు యాతన పడుప్రదేశమునకు, లాజరు పరదైసుకు కొనిపోబడెను గదా? యని కొందరడుగవచ్చును. పునరుత్థానము సంగతి యేమిటి? (యోహాను 5:28,29). తీర్పు ఎప్పుడు జరుగును? ఇక్కడ సమస్య ఏమీ లేదు. ఈ లోకములో ఒక నరహంతకుడు పట్టుబడిన తరువాత తీర్పు జరుగు వరకు జైలులో యుంచబడును. తీర్పునాడు అతనికి శిక్ష విధించబడును. అట్లే నీతిమంతుడు చనిపోగా అతని ఆత్మ పరదైసుకు కొనిపోబడును, తీర్పు దినము వరకు అతడక్కడ వేచియుండును. అట్లే అనీతిమంతుని ఆత్మ యాతన పడు ప్రదేశములో యుండును. తీర్పు అనంతరము నిత్యనరకములోనికి పోవును.

అయితే క్రీస్తు మరల వచ్చినప్పుడు అందరు ఆయన శబ్దమును విందురు (1థెస్స. 4:16), వారి భౌతిక శరీరములు సమాధిలో నుండి పునరుత్థానము నొందును. పరదైసులోనో, యాతనపడు ప్రదేశములోనో యుండు తమ ఆత్మలతో తిరిగి చేర్చబడును. అమర్త్య స్థితిలోనికి మార్చబడును. అంతిమ తీర్పునొందుటకు ప్రభువు సమక్షమున ప్రత్యక్షపరచబడును (అపొ.కా. 17:31; మత్తయి 25:31-46).

అనీతిమంతులు నిత్య శిక్షకును, నీతిమంతులు నిత్య జీవమునకును పోవుదురు" (మత్తయి 25:46).

## అదొక ఉపమానమా?

ధనవంతుడు లాజరును గూర్చిన సంఘటన ఒక ఉపమానమే యని కొందరు చెప్పుదురు గాని అదొక ఉపమానమని లేఖనములలో చెప్పబడలేదు. తదుపరి ఏ ఉపమానములోను మనుష్యుల పేర్లు చెప్పబడలేదు. ఏది ఏమైనను అందులో చెప్పబడిన సత్యము మార్చబడదు. అంటే చనిపోయిన వారు నీతిమంతులైనను అనీతిమంతులైనను తమ ప్రవర్తనను గూర్చి జ్ఞప్తి కలిగియుందురు. తీర్పు దినమున వారి జీవితములు తెరువబడిన గ్రంథము వలె అగుపడును. వారు తమ్మును గూర్చి చెప్పుకొనుటకు తరుణమీయబడును (ప్రకటన 20:12; మత్తయి 25:31-46). నీతిగల న్యాయాధిపతియైన దేవుడు వారిని పరలోకమునకో లేక నిత్యము మండుచున్న అగ్ని గుండములోనికో పంపును.

మరణము తీర్పు అంతిమమే. రెండవ తరుణము అంటూ యేమీవుండదు. దుర్మార్గులు ఇక ఉనికిలేకుండా శాశ్వతంగా నాశనమైపోవుదురు. మనుష్యుని ఆత్మ పరలోకములోనో లేక నరకములోనో తరతరములు నిత్యము జీవిస్తూయుండును.

## లేఖనములలో పరలోకము ఎట్లు వర్ణించబడినది?

ఏలయనగా సృష్టి నాశనమునకు లోనయిన దాస్యములో నుండి విడిపింపబడి దేవుని పిల్లలు పొందబోవు మహిమగల స్వాతంత్ర్యమును పొందుదునను నిరీక్షణ గలదై స్వేచ్ఛగా గాక దానిని లోపరచిన వాని మూలముగా వ్యర్థపరచబడెను. సృష్టి యావత్తు యిది వరకు ఏకగ్రీముగా మూలుగుచు ప్రసవ వేదనపడుచున్నదని యెరుగుదుము" (రోమా 8:20-22).

"అయితే ప్రభువు దినము దొంగ వచ్చినట్లు వచ్చును. ఆ దినమున ఆకాశములు మహా ధ్వనితో గతించిపోవును. పంచభూతములు మిక్కటమైన వేంద్రముతో లయమై పోవును. భూమియు దాని మీదనున్న కృత్యములును కాలిపోవును. ఇవన్నియు

ఇట్లు లయమైపోవునట్టియు పంచభూతములు మహావేండ్రముతో కరిగిపోవునట్టియు దేవుని దినపు రాకడకొరకు కనిపెట్టుచు దానిని ఆశతో అపేక్షించుచు మీరు పరిశుద్ధమైన ప్రవర్తనతోను, భక్తితోను, ఎంతో జాగ్రత్తగలవారై యుండవలెను. అయినను మనమాయన వాగ్దానమును బట్టి క్రొత్త ఆకాశముల కొరకును, క్రొత్త భూమి కొరకును కనిపెట్టుచున్నాము; వాటియందు నీతి నివసించును" (2 పేతురు 3:10-13).


"అంతట నేను క్రొత్త ఆకాశమును, క్రొత్త భూమిని చూచితిని. మొదటి ఆకాశమును, మొదటి భూమియు గతించిపోయెను. సముద్రమును ఇక లేదు" (ప్రకటన 21:1).

ప్రభువును కలసికొనుటకు సిద్ధపడుటకు ఈ రోజే మనకున్నది. ఆ పరిపూర్ణ నూతన ప్రదేశములో జీవించుటకు మన ఆత్మలను సిద్ధపరచుకొనే దినము యిది. మనము సిద్ధపడియుండకపోతే "నిత్య నాశనమునకు పోవుడి" యని ఆయన చెప్పును.

**This book translated from**

**English to Telugu by Joshua Gootam**

**June 2023**



Copies can be had from:

**SATYAVANI CHURCH OF CHRIST**
**P.O. Box-80, Kakinada - 533 001.**
**Kakinada Dist., A.P.**

Sharon KKD